ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ
fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 31 పేజీలు: 10+4 వెల: 6.50

యుపిలో మరో ప్రశ్నపత్రం లీక్‌పై ప్రియాంక ఫైర్ 5లో

బంగ్లాలో ఘోర అగ్ని ప్రమాదం: 44మంది సజీవదహనం




## అందరికి ఆరోగ్యమే
# ప్రభుత్వ లక్ష్యం

నిరంతర ప్రక్రియగా ఆరోగ్య సర్వే

డెంగ్యూ, మలేరియా నిరోధానికి చర్యలు

దోమల నివారణకు 10,628 థర్మల్ ఫాగింగ్ మిషన్లు: సిఎం జగన్



**విజయవాడ,మార్చి1 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి నుంచి ప్రత్యేకంగా ఇంటింటి ఆరోగ్యసర్వేను నిరంతర ప్రక్రియగా నిర్వహిస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు. విలేజీ హెల్త్ క్లినిక్‌ల నుంచి ప్రాథమిక,సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలు,జీజీహెచ్‌ల్లో అన్ని మందులు అందుబాటులో ఉంచామన్నారు. ఆయా వ్యాధులను గుర్తించే పరీక్షల కిట్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజలకు వైద్యఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచుతామన్నారు.జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం మంచి ఫలితాలు సాధించిన నేపథ్యంలో మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యాంశాలపై సీఎం జగన్ ప్రత్యేకంగా ప్రజలకు నేరుగా సందేశాలు లేఖారూపంగా పంపిస్తున్నారు.ఈ క్రమంలో ఆయా ఆరోగ్య కార్యక్రమాలపై క్షేత్రస్థాయి నుంచి ఉన్నత వైద్యా ఆరోగ్య అధికారులకు మార్గ దర్శకాలు జారీచేస్తున్నారు. రాష్ట్రంలోని 65నాన్ అమృత్‌సిటీల్లో సెప్టిక్ టాంక్‌ల నుండి సేకరించిన వ్యర్థాలనుశుద్ధి చేసేందుకు పీకల్ స్లడ్ ట్రీట్ మెంట్ ప్లాంట్లు(ఎస్‌టీటీపీ) ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. క్లిన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రంలో భాగంగా గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ.లిటర్‌ఫ్రీ,గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పర్చాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించడం ఎంత ముఖ్యమో, వాటిని పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. విలేజీ క్లినిక్‌ల ద్వారా నీరు,గాలిలో కాలుష్యంపై పరీక్షలు చేయించాలన్నారు.గ్రామంలో పారిశుద్ధ్యంపైనా నివేదికలు తెప్పించుకుని ఎప్పటికప్పుడు చర్యలను తీసుకోవాలని తెలిపారు.మంచినీటి ట్యాంక్‌లనుపరిశుభ్రం చేయించాల న్నారు.తరుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చర్యలపై నిరంతరం దృష్టిపెట్టాలన్నారు.ఎక్కడా కుడా మురుగునీరు నిల్వ లేకుండా తగి చర్యలు తీసుకోవాలన్నారు.నివాస ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలనా న్నరు.మురుగునీటి శుద్ధి ప్లాంట్లలో అత్యాధునిక విధానాలను పాటించాలన్నారు. క్లాప్ కార్యక్రమాల అమలును పర్యవేక్షి >>2

## అక్రమ కేసులతో
# అధికార పార్టీ కుట్ర



టిడిపి నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా కేసులు

పత్తిపాటి కుమారుని అరెస్టులో ఎపిఎస్‌డిఆర్ఐ దుర్వినియోగం

గవర్నర్ నజీర్‌కు టిడిపి అధినేత చంద్రబాబు లేఖ

**అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలను అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ అక్రమకేసులు పెడుతోందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు శుక్రవారం సాయంత్రం లేఖరాశారు. రాజకీయ కక్షలకోసం ప్రభుత్వం వ్యవస్థలను వాడుకుంటూ టిడిపినేతలను వేధిస్తోందని బాబు పేర్కొన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు అరెస్టును ప్రస్తావిస్తూ ఎపిఎస్ డిఆర్ఐ దుర్వినియోగం జరిగిందని లేఖలో పేర్కొన్నారు.

**లేఖలో చంద్రబాబు పేర్కొన్న అంశాలిలా ఉన్నాయి.** ప్రభుత్వ విభాగాల ద్వారా టిడిపి నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఎపిఎస్‌డిఆర్ఐ ద్వారా టిడిపి నేతలను బెదిరించి ఆర్థికంగా, రాజకీయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఎపిఎస్ డిఆర్ఐను ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని తెలిపారు.. అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వర్‌రెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని, టిడిపి నేతలను టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కూడా ఈ విభాగం ద్వారా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మళ్లీ ఇపుడు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను కేసులో ఇరికించి అరెస్టు చేశారన్నారని లేఖలో తెలిపారు. శరత్ పనిచేసిన సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారని తెలిపారు. అయినా ఎపిఎస్‌డిఆర్ఐ డిప్యూటీ డైరెక్టర్ సీతారామ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో జరిమానా విధించి విచారణ జరుపుతోందని తెలిపారు. కేంద్ర సంస్థ అయిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్టీ ఇంటలిజెన్స్ విచారణ చేస్తుండగానే, మళ్లీ అదే అంశాన్ని ఎపిఎస్‌డిఆర్ఐ విచారణకు స్వీకరించటం ఆశ్చర్యంగా ఉందని పేర్కొన్నారు.టిడిపి నేతలు, కుటుంబసభ్యులే లక్ష్యంగా తప్పుడు కేసులును ప్రభుత్వం బనాయిస్తోందని తెలిపారు. అసలు రాష్ట్రంలో ఎపిఎస్‌డిఆర్ఐ ఎందుకు స్థాపించబడింది? దాని లక్ష్యాలు ఏంటి?అని పేర్కొంటూ, కేవలం టిడిపి నేతలను వేధించటమే ఎపి ఎస్‌డిఆర్ఐ పనా? ఎపిఎస్‌డిఆర్ఐ ఏర్పడ్డాక ఎన్నికేసులు నమోదు చేసింది? అని తెలిపారు. ప్రభుత్వం సిఐడిని జేబు సంస్థగా మార్చుకుని, ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ నేతలను కేసులుపెట్టి వేధిస్తోందని తెలిపారు.ఇపుడు మళ్లీ కొత్తగా ఎపిఎస్‌డిఆర్ఐ ద్వారా ప్రత్యర్థులను ఆర్థికంగా,రాజకీయంగా బలహీనపరిచే కుట్ర జరుగుతోందని చంద్రబాబు గవర్నర్‌కు రాసిన లేఖలోపేర్కొన్నారు. ఇప్పటికే >>2



## ఇంటర్ పరీక్షలు ఆరంభం

26 జిల్లాల్లో 1559 కేంద్రాలు ఏర్పాటు

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 26 జిల్లాల్లో 1559 కేంద్రాల్లో వీటిని నిర్వహిస్తున్నారు.ఈ రోజు నుంచి మార్చి 20వ తేది వరకు ఇంటర్ పరీక్షలు కొనసాగుతాయి.రోజు ఉదయం 9గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయి.ఈ ఏడాది 10లక్షలమందికి పైగావిద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.వీరిలో 5,29,457 >>2

## సీనియర్ ఐఎఎస్‌లకు అదనపు బాధ్యతలు

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొందరు సీనియర్ ఐఎఎస్ అధికారులకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్‌గా కె.కన్నబాబు నియమించారు.ఇప్పటి వరకు ఈ పోస్టులో ఉన్న బుడిత రాజశేఖర్‌ను జీఏడీ(సాధారణ పరిపాలన శాఖ)లో రిపోర్టుచేయాలని ఆదేశించారు. కన్నబాబుకు టూరిజం కార్పొరేషన్ ఎండీ టూరిజం సీఈవోగా అదనపు బాధ్యతలు కేటాయించారు. జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్‌కు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. మత్స్య శాఖ కమిషనర్‌గా ఏ.సూర్యకుమారిని నియమించారు.కె,హర్షవర్ధన్‌కు అదనంగా మైనార్టీ సంక్షేమశాఖ బాధ్యులు కేటా యించారు. మురళీధర్‌రెడ్డికి సెర్ప్ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వెంకటరమణారెడ్డికి సీసీఎల్ఏ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

సునీత ముసుగు తొలగింది: సజ్జల 2లో

## చేగొండి సూర్యప్రకాష్ వైఎస్సార్సీలోకి జంప్

జనసేనకు షాక్ ఇచ్చిన హరిరామజోగయ్య తనయుడు



సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన చేగొండి సూర్యప్రకాశ్

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు అనుహ్యంగా ఆ పార్టీ కీలక నేత చేగొండి సూర్యప్రకాశ్ షాకిచ్చారు,శుక్రవారం సీఎం జగన్ సమక్షంలో సూర్యప్రకాశ్ వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.కండువా కప్పి తమ పార్టీలోకి జగన్ ఆయనను స్వయంగా ఆహ్వానించారు. అనంతరం సూర్యప్రకాశ్ మీడి యాతో మాట్లాడుతూ మనస్సు చంపుకోలేకనే తాను జనసేన పార్టీనుంచి బయ టకు వచ్చానన్నారు. తాడేపల్లిగూడెం సబ లో సలహాలు ఇచ్చేవారిని వైకాంగ్రెస్ >>2

## ఆకాశమే హద్దుగా 'చదువు'



జగనన్న 'విద్యాదీవెన కింద

రూ.708.68కోట్లు జమ చేసిన సిఎం

9.44లక్షల మంది విద్యార్థులకు లబ్ధి!

పామర్రు బహిరంగ సభలో సిఎం జగన్

**గుడివాడ, మార్చి 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్థులకు ఆక్టోబర్-డిసెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించిన జగనన్న విద్యా దీవెన కింద రూ.708.68కోట్ల నిధులను విద్యార్థులకు జమ చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వెల్లడించారు. శుక్రవారం కృష్ణాజిల్లా పామర్రులోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ చదువు అనే సంపదతో ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదగాలని, ఇందు కోసమే జగన్నాధ రథం కదులుతోందని ముఖ్యమంత్రి జగన్మో >>2

## రాహుల్ తొలిసంతకం
# ప్రత్యేక హోదాపైనే..



శుక్రవారం తిరుపతిలో జరిగిన కాంగ్రెస్ న్యాయసాధన సభలో పాల్గొన్న షర్మిల, సచిన్‌పైలెట్ తదితరులు

హోదాపై రాజకీయం చేసి గద్దెనెక్కిన బాబు, జగన్,

తిరుపతి 'న్యాయసాధన' సభలో వైఎస్ షర్మిల

**తిరుపతిరూరల్, మార్చి 1ప్రభాతవార్త:** దేశంలో,రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదే శ్‌కు ప్రత్యేక హోదాపై రాహుల్‌గాంధీ తొలిసంతకం చేస్తారని రాష్ట్రకాంగ్రెస్‌పార్టీ చీఫ్ వైఎస్ షర్మిలహామీ భరోసానిచ్చారు. పదేళ్ళు ప్రత్యేక హోదా అమలుచేస్తా మని, అందుకు తగ్గట్టు రాష్ట్రానికి సమకూర్చాల్సిన సదుపాయాలు అన్నీ ఇస్తామన్నారు. గత పదేళ్ళుగా రాష్ట్రంలో పాలన సాగించిన చంద్రబాబు,వైఎస్ జగన్ ఇద్దరూకూడా హోదాపైరాజకీయం చేసి గద్దెనెక్కారని ఘాటుగా విమర్శించారు. ఇంతకాలం అధికారం అనుభవిస్తూ హోదాను మరిచారన్నారు. ప్రత్యేక హోదా వస్తేఎంతోఅభివృద్ధిజరిగేదని షర్మిల భరోసానిచ్చారు. ఇదే ప్రాంగణంలో..వేదికపై 2014లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇస్తామని, రాష్ట్ర అభివృద్ధి తానే చూసు కుంటానని హామీఇచ్చిన ప్రధాని మోదీ వెంకన్నపాదాల చెంత అబద్ధం చెప్పి తెలుగువారిని మోసం చేశారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజలు కూడా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించిమద్దతుతెలపాలని ఆమెవిజ్ఞప్తి చేశారు. తిరుపతి ఎస్వీయూ మైదానంలో శుక్రవారం రాత్రి "న్యాయసాధన సభ"ప్రత్యేక హోదా కోసం నినాదంతో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు చిత్తూరు,తిరుపతి,నెల్లూరు జిల్లాలనుండి భారీగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సి నహక్కులు, నిధులుతీసుకురావడంలో చంద్రబాబు, జగన్‌విఫల మయ్యారని షర్మిల విరుచుకుపడ్డారు. ప్రత్యేక హోదాకోసం పోరాడే పార్టీ కావాలా? తాకట్టుపెట్టే వాళ్ళుకావాలా?అంటూ జనం నుండి సమాదానం రాబట్టారు. రాష్ట్రప్రజలు తేల్చుకోవాల్సి న సమయం ఇది అని, ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పార్టీ ఒక్కటే చిత్తశుద్ధితో ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కోమాలో ఉన్నా ప్రత్యేక హోదా కోసం చేరానని,అది రాష్ట్రప్రజల హక్కుఅని అన్నారు. తిరుపతిలో ఇదే మైదానంలోమోదీ అనేక హామీ లిచ్చారని, అద్భుతమైన రాజధాని కడతానని, రాష్ట్రాన్ని హార్డ్‌వేర్ హబ్‌గా తీర్చిదిద్దు >>2

## సిఎం కార్యాలయం ముట్టడి యత్నం

వివిఎల్, చలసానిని అరెస్టు చేసిన పోలీసులు

**విజయవాడ,మార్చి1, ప్రభాతవార్తప్రతినిధి:** సీబీఐ మాజీ జెడి,బిఎస్‌పి నాయకుడు వివి లక్ష్మీనారాయణ, ప్రత్యేకహోదా సాధన ఉద్యమనాయకుడు చలసాని శ్రీనివాస్‌లను సీఎం జగన్ కార్యాలయాన్ని ముట్టడి చేసేందుకు వెళ్తుండగా పోలీసులు అరెస్ట్ చేసారు. ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు డిమాండ్ చేస్తూ శుక్రవారం విద్యార్థి,యువజన సంఘాలు పిలుపును ఇచ్చాయి.ఈ ఆందోళనకు మద్దతుగా బిఎస్‌పి నాయకుడు వివి లక్ష్మీనారాయణ, ప్రత్యేకహోదా సాధన ఉద్యమనాయకుడు చలసాని శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.వారు విద్యార్థులతో కలిసి ముందుకు దూసుకుని పోతుండగా పోలీసులు అడ్డుకున్నారు.తీవ్ర ప్రతిఘటన నడుమ వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రత్యేకహోదా సాధననేత చలసాని శ్రీనివాస్, వివి >>2



బీఎస్‌పీ నాయకుడు లక్ష్మీనారాయణ,చలసానిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## 6న మంత్రి మండలి భేటీ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తపతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి ఈ నెల 6వ తేదిన బేటీ కానుంది. సాధారణ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండడంతో ఇది మంత్రి మండలి చివరి సమావేశంగా భావిస్తున్నారు. ప్రధానంగా మార్చి నెలలో వివిధ పథకాలకు సంబంధించిన నిధుల విడుదలకు ఆమోదం తెలిపేందుకు ఈ బేటీని ఏర్పాటు చేసారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోగా పథకాలకు మంత్రి మండలి ఆమోదం లభిస్తే వాటిని కొనసాగించేందుకు వీలు ఉంటుందనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. ఏ కారణం చేతనైనా >>2



శుక్రవారం ఒడిశాలోని బరంపురం వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# ఆకాశమే హద్దుగా 'చదువు'

>>హనరెడ్డి అన్నారు. కృష్ణాజిల్లా పామర్రులో రూ.708.68కోట్ల జగనన్న విద్యా దీవెన నిధులను బటన్ నొక్కి పిల్లలు, తల్లుల జాయింట్ ఖాతాల్లోకి ముఖ్యమంత్రి జగన్ విడుదల చేశారు. రాష్ట్రంలో పెద్ద చదువులు చదువుతున్న 93శాతం మంది పిల్లలు జగనన్న ప్రభుత్వమే ఫీజులు కడుతోందని చెప్పారు. ఏ పేదవాడు చదువు కోసం అప్పులపాలు కాకూడదని మేం అధికారంలోకి కచ్చిన వెంటనే ఎస్సీలతో పాటు మిగిలిన కులాల వారికి స్కీమ్‌కు అర్హులుగా చేసేందుకు ఆదాయ పరిమితిని 2లక్షల వరకు పెంచాంమని జగన్ చెప్పారు. దీంతో లబ్ధిదారుల సంఖ్య 93శాతంకు చేరిందని వెల్లడించారు. ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే మూడు నెలలకు సంబంధించి ఫీజులు తల్లుల ఖాతాలో జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కేవలం ఫీజులే కాకుండా వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకువచ్చి పిల్లలకు బోర్డింగ్ ఉచింతగా అందిస్తున్నామన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 57 నెలలుగా విద్యాదీవెన, వసతి దీవెన అందిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ క్వార్టర్‌కు సంబంధించి రూ.708కోట్ల రూపాయలను తల్లుల ఖాతాలోకి నేరుగా పంపిస్తున్నామని జగన్ చెప్పారు. గత 57 నెలలలో 29లక్షల 60వేల మందికి రూ.12,609కోట్ల రూపాయలను విద్యా దీవెన కింద జమ చేయడం జరిగిందని జగన్ వివరించారు. జగనన్న వసతి దీవెన ద్వారా రూ.4275కోట్లు చెల్లించామని జగన్ చెప్పారు. ఈ ఏప్రిల్‌లో విడుదల చేయనున్న నిధులతో కలిపి రెండు పథకాల మీద సుమారూ రూ.18వేల కోట్లను ఖర్చు పెట్టామని జగన్ ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థులు రేపు భవిష్యత్తులో పోటీ ప్రపంచంలో నిలబడి గెలవగలిగే చదువులు పిల్లలకు అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. విద్యార్థుల అవసరాలను తెలుసుకున్నాను కాబట్టే విద్యార్థులు భవిషత్తుల్లో ప్రపంచంలోని పెద్దపెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించుకునేలా అడుగులు వేస్తూన్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రాథమిక విద్యలో ప్రతి దశలోను మార్పులు తీసుకువచ్చాము. ప్రభుత్వ బడులల్లో ఇంగ్లీషు మీడియంతో పాటు సిబీఎస్ఈ నుంచి ఐబీ దాకా మార్పులు తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. సంస్కరణలు ఎడ్యుకేషన్ లేకపోతే ఈ విప్లవాత్మకమైన ప్రపంచంలో మీ పిల్లలు అడుగులు ముందుకు పడకపోతే సామాజిక వర్గాల పిల్లలు అదే పేదరికంలో మిగిలిపోయే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. నేను చెబుతున్న ప్రతి విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచన చేయాలన్నారు. గతంలో లక్ష రూపాయలకు పరిమితమైన ఇన్‌కమ్ లిమిట్‌ను ఎస్సీలకు 2లక్షల దాకా పరిమితమై ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనీల్‌కమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఉప్పాల హారిక, జిల్లా కలెక్టర్ పి.రాజబాబు, వాసిరెడ్డి పద్మ తదితరులు పాల్గొనా న్నరు.

## 6న మంత్రి మండలి భేటీ

>>7న సమావేశం నిర్వహించవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి,ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ లోపలే రెండు కీలక పథకాలు అమలు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.వీటికి మంత్రి వర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు.

# అందరికి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

>> స్తున్న కమాండ్ కంట్రోల్ రూపంలో సమర్ధలైన అధికారులను పెట్టాలన్నారు. క్లిన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్నస్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాలు,నగరాలు పరిశుభ్రంగా మార్చుడం ద్వారా బిన్‌ఫ్రీ.లిటర్‌ఫ్రీ,గార్బేజ్ ఫ్రీగా అభివృద్ది పరా చలన్నారు.గ్రామాల్లో డస్ట్‌బిన్స లేని వాళ్ళకు డస్ట్‌బిన్స్ ఇవా వలన్నారు.ప్రతి ఇంటికి నీలం,ఆకుపచ్చ, ఎరుపురంగు చెత్త బుట్టలను పంపిణీ చేసి చెత్తను సేకరిస్తారు,దీనితో పాటుగా ఇంటి వద్దనే కంపోస్టు చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రజలను ప్రోత్స హిస్తోందన్నారు.ప్రతి ఇంటి నుండి సేకరించిన తడి చెత్త.పొడి చెత్త,ప్రమాదకర వ్యర్ధాలను గారే బ్జ్ టీప్పర్లు ద్వారా గారే బ్జ్ ట్రాన్స్ ఫర్ సెంటర్లు తరలిస్తారు. తిరిగి అక్కడ నుంచి తడి,పోడి చెత్తలను వేర్వేరు వాహనాలో ట్రీట్‌మెంట్ ప్రాజెక్టుల వద్దకు చేర్చుతారు.అనంతర చర్యల్లో భాగంగా తడి చెత్తనుంచి కంపోస్టు ఎరువు,బయోగ్యాస్‌లను తయారు చేస్తారు.పొడి చెత్తలో ఉన్న హానికర వ్యర్దాలను నిర్మూలించడంతో పాటుగా,వాటిలో ఉపయోగించిన వస్తువులను వినియోగంలోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తారు.తద్వారా రాష్ట్రంలోని గ్రామాలు,నగరాలు నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్దాలను సంపూర్ణంగా శుద్ది చేయాలనే సంకల్పంతోనే క్లాప్ పనిచేస్తుందని వివరించారు.గుంటూరులో వ్యర్దాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారం సిద్దమైన నేపథ్యంలో ఇతక ప్రతిపాదిత నగరాల్లోనుఈ ప్లాంట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. కొత్తగా వస్తున్న ఆధునీక సాంకేతిక పరిజ్ఞానాలను అందు బాటులోకి తీసుకుని రావాలన్నారు ప్రజలందరు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పరిశుభ్రమైన వాతావరణం అవసరమన్నారు.పారిశుద్ద్య పరిస్దితులు మెరుగ్గా ఉండాలన్నారు.వాతావరణానికి, ప్రజలకు హానికరమైనవ్యర్దాల తొలిగింపులో అత్యుత్తమ విధానాలు పాటించాలన్నారు.ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్దతో చేయాలన్నారు.పల్లెలు,పట్టణాలు పరిశ్రుభంగా ఉంచేందుకు ఆధునీక టెక్నాలాజీని వినియోగించాలన్నారు. గ్రేడ్-2,,గ్రేడ్-3 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు క్లాప్ కింద నిర్దేశించినవాహనాలన్ని పూర్తి స్దాయిలో పనిచేయాలన్నారు.ఆ వాహనాలన్నింటిని ఆయా నగరాలకు,పట్టణాలకు,నగర పంచాయతీలకు, పంచాయతీలకు చేరవేయాలన్నారు.ఎలక్ట్రిక్ వెహికల్స్ ను వీలైనంత త్వరగా తెప్పించుకోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత కంపెనీలతో మాట్లాడుకుని ఆయా వాహనాలను సత్వరమే తెప్పించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పట్టణాలు,నగరాల్లో గార్బేజ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్లును చి సమీస ఇళ్ళకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు గారే బ్జ్‌ను తొలగించడమే కాకుండా దుర్వాసన ఆ ప్రాంతంలో రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త రవాణా కోసం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 14వేల త్రిచక్ర వాహనాలు పనితీరు సరిగ్గా ఉండాలన్నారు.చెత్త సేకరణను మరింత వేగవంతంగా చేసేందుకు 10వేలకుపైగా ఉన్న గ్రామాలు,పట్టణాలకు సమీపంలో ఉన్న గామాలకు 1000 ఆటోలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాస్కులు,శానిటరీ పాడ్‌లు వంటి వ్యర్దాల ద్వారా వ్యాధులు వ్యాపించకుండా,వాటిని అధిక ఉష్ణోగ్రతల వద్ద కాల్చి భస్మం చేసి పర్యావరణ హితంగా మార్చేందుకు 6,417 ఇన్సిరేటర్ పరికరాలను కుడా ప్రభుత్వం చేయనున్నదన్నారు. కమ్యూనిటీ టాయిలెట్ల పరిశుభ్రత కోసం 10,731 హై ప్రెజర్ టాయిలెట్ క్లీనర్లు కేటాయించామన్నారు,గ్రామీణ,పట్టణ,నగర ప్రాంతాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది.ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో పారిశుద్ద మెరుగుదల కార్యక్రమాల అమలు,సేకరించిన వ్యర్దాల తొలిగింపు సంబంధించి సాంకేతిక విధానాల అమలుపై దృష్టిపెట్టింది.వ్యర్దాల,నుంచి విద్యుత్తుతో పాటు,ఇతర ఉత్పత్తులను సాధించే దిశలో చర్యలుండాలన్నారు.అందరికి ఆరోగ్యం ఉండాలనే కీలక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు.వర్షాకాలంలో సాధారణంగా డెంగ్యూ,మలేరియా వంటి తరుణ వ్యాధులు ప్రబలే అవకాశముందన్నారు, అందువలనదోమల నివారణకు 10,628 థర్మల్ ఫాగింగ్ మిషన్లు పంపిణీ చేస్తామన్నారు,135 మేజర్ పంచాయతీలలో సమగ్ర ద్రవ వ్యర్దాల నిర్వహణ చేపట్టనున్నారన్నారు.,మరో వైపు 10,645 గ్రామ పంచాయతీల్లో వర్మి కంపోస్టు నిర్వహణ, రీసైక్లింగ్ కాని వ్యర్దాలను దగ్గరలో వున్న సిమెంట్ ఫ్యాక్టరీలకు,వెస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లుకు తరలింపు కార్యక్రమం కుడా తమ ప్రభుత్వం చేపడుతుందన్నారు.

# అక్రమ కేసులతో అధికార పార్టీ కుట్ర

>> రాష్ట్రంలో ఎపిఎస్‌డిఆర్ఐ వేధింపులు భరించలేక పలువురు వ్యాపారవేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓడి పోతుందనే భయంతో టిడిపి నేతలను టార్గెట్ చేసి వేధిస్తోందని తెలిపారు. ఇలాంటి చట్టవ్యతిరేక పనులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ఎపిఎస్‌డిఆర్ఐని దుర్వినియోగం చేసే ప్రభుత్వ చర్యలను నిలువరించాలని కోరుతున్నానని చంద్రబాబు తన లేఖలో ప్రస్తావించారు.



సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరుతున్న సతీష్‌రెడ్డి

# వైఎస్సార్సీలో చేరిన సతీష్ రెడ్డి

**విజయవాడ,మార్చి 1.ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో సీఎం జగన్ చేతిలో పరాజితుడైన ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి,తన చిరకాల ఎన్నికల ప్రత్యర్ధి సీఎం జగన్ సమక్షంలోనే ఆయన వైకాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో సతీష్‌కుమార్‌కి వైఎస్సా ఆర్‌పీ కండువా కప్పి,ఎంతో ఆపాయ్యంగా పార్టీలోకి ఆహ్వానించారు జగన్, పార్టీ కోసం ఆయన సహకారం అందించాలని, పార్టీకి అన్ని విధాలుగా అండగా ఉండాలని సతీష కుమార్‌ను జగన్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్‌రెడ్డి కుడా పాల్గొన్నారు.2014,2019 ఎన్నికల్లో సతీష్‌కుమార్‌రెడ్డి పులివెందుల్లో టీడీపీ అభ్యర్ధిగా సీఎం జగన్‌పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అంతకు ముందు 2004,2009 సతీష్‌కుమార్‌రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చేతిలో ఓడిపోయారు.2011లో టీడీపీ తరపున కడప స్దానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గాను వ్యవహరించారు.ఆయన 2020లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసారు. వైకాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత సతీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను 27ఏళ్ళుగా తాను టీడీపీ కోసం పనిచేసానన్నారు. తాను వైఎస్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టినా నన్ను సీఎం జగన్ ఆపాయ్యంగా పార్టీలోకి ఆహ్వానించారన్నారు.

# సిఎంకార్యాలయం ముట్టడి యత్నం

>> లక్ష్మీనారాయణ ఆరోపించారు. ప్రజాస్వామిక హక్కులను కాలరా యడం సరికాదన్నారు.తాము తమ ప్రజల కోసం,యువతరం కోసం ఆందోళన చేస్తున్నా మన్నారు.ఈ అంశంపై సీఎం జగన్ అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు.అరెస్ట్ సమయంలో వివి లక్ష్మీనారాయణ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.ఎట్టకేలకు ఆయన పోలీసులు అరెస్ట్ చేసి తీసుకుని వెళ్లారు.

# సునీత ముసుగు తొలగింది

## తండ్రిని చంపిన వారితో కలిసి జగన్‌పై తప్పడు ఆరోపణలు: సజ్జల

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు జరిగితే ఆయనను సునీతారెడ్డి ఎందుకు ప్రస్తావించలేకపోయారని వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.వివేకా కుమార్తె సునీ తారెడ్డి తన తండ్రి హత్య కేసులో సీఎం జగన్ పాత్రపై విచారించాలని వ్యాఖ్యలపై శుక్ర వారం మీడియా ఎదుట తీవ్రస్దాయిలో స్పందించారు. వైఎస్సార్సీకి మంచి జనస్పందన ఉన్న రోజుల్లో కాంగ్రెస్ వివేకానందరెడ్డిని దగ్గరకు తీసుకున్నారన్నారు.అసలు వివేకా ఎమ్మెల్సీగా ఓడిపోవడానికి కారణం ఎవరు?, చంద్రబాబు,బీటెక్ రవీ కాదా? అలాంటి వ్యక్తులతో సునీత ఇప్పుడు ఎలా జట్టు కట్టారు? సునీత ఈ రోజు ముసుగు తీసేసింది.ఆమె ఎవరి ప్రతినిధో ఇవాళ తెలిసిపోయిందన్నారు.ఆమె ఎవరికి కృతజ్ఞతలు తెలిపారో చూస్తే విషయం అందరికి అర్దమవుతుందన్నారు.సునీత వ్యాఖ్యల్లో వాస్తవం లేదన్నారు. చంద్రబాబు చేతిలో సునీత ఓ పావు మాదిరిగా మారారన్నారు.వివేకా హత్య జరిగింద న్నారు. చంద్రబాబు హయంలోనే నాలుగైదు రోజుల్లో తెలిపోవాల్సిన కేసు అని సునీతే అంటున్నారు.మరి అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబును సునీత అడగాలి కదా ?,. తండ్రిని నరికిన వాడిని సునీత అక్కున చేర్చుకోలేదా ? అన్నారు.ఇదంతా రాజకీయ కుట్రలో భాగమేనన్నారు.వివేకా హత్య కేసులో సునీత కుటుంబ సభ్యులపై కుడా అనుమానాలు న్నాయి. విచారణ అన్నింటిపైనా జరుగుతుంది. వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్దులు, గుండాలు,స్మగర్లు అయితే,ఇక్కడ నుంచి వెళ్ళిన వాళ్ళని చంద్ర బాబు తన పార్టీలోకి ఎందు తీసుకుంటు న్నారు? 24 సీట్లును పవన్ 240 సీట్లు అను కుంటున్నట్లున్నాడన్నారు. తాడేపల్లిగూడెం సభ అట్టర్ ప్లాప్ అయిందన్నారు. తొలిసమావేశంతోనే టీడీపీ,జనసేన పొత్తు ఫెయిల్ అని తెలిపోయిం దన్నారు.కాపు నాయకులకే అర్దమై పోయిందన్నారు.పవన్ అందరిని మోసం చేసాడన్నారు. పోటీకి అభ్యర్దులు లేని పవన్ కల్యాణ్: ఎవరిని అదఃపాతాళానికి తొక్కుతాడు? పదేళ్ళ కిందట పార్టీ పెట్టిన పవన్ అసలేం సాధించారని సజ్జల ప్రశ్నించారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:01/03/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 547336
2nd Prize Rs.7000/- 34193
3rd Prize Rs.3500/-
03616 12166 12881 57378 59236
66473 74166 75953 81250 99532
4th Prize Rs.200/-
0950 2230 2547 3294 5592 6217 6856
6888 7913 8402
5th Prize Rs.100/-
0954 3010 4170 4751 5872 6769 7160
7675 8574 8939
6th Prize Rs.50/-
0025 1413 3041 4318 6054 7311 9155
0186 1427 3130 4481 6162 7349 9172
0294 1494 3149 4570 6165 7546 9205
0531 1508 3309 4706 6247 7564 9280
0610 1516 3581 4780 6253 7575 9553
0628 1738 3782 4820 6258 7924 9584
0741 1798 3827 4966 6320 7976 9704
0860 1942 4007 5231 6385 8238 9708
0949 1998 4064 5704 6390 8347 9894
1036 2082 4070 5718 6583 8504 9962
1056 2158 4073 5791 6640 8622
1260 2203 4142 5894 6986 8778
1285 2264 4178 5935 7093 8834
1353 2720 4225 5948 7219 8847
1360 2928 4290 6027 7250 8951

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 954262
2nd Prize Rs.7000/- 16838
3rd Prize Rs.3500/-
23322 44972 58555 62424 73378
77007 79092 83671 84796 92544
4th Prize Rs.200/-
1233 1954 2457 4337 4370 4720 5243
5778 8127 9778
5th Prize Rs.100/-
0258 0676 1022 1477 2553 3425 3810
6026 9225 9726
6th Prize Rs.50/-
0003 1377 3060 4342 5840 7839 8927
0026 1446 3140 4418 5947 8010 8962
0079 1471 3208 4618 6046 8016 9134
0178 1545 3217 4918 6278 8062 9177
0237 1784 3221 5167 6333 8076 9205
0289 2082 3254 5211 6503 8106 9450
0306 2287 3434 5240 6783 8287 9477
0316 2435 3449 5307 6855 8309 9610
0323 2471 3650 5330 6872 8468 9641
0658 2519 3790 5339 6902 8546 9997
0745 2587 3963 5387 7080 8716
0755 2713 3982 5416 7429 8793
0912 2898 4096 5563 7556 8822
1042 2958 4221 5595 7644 8851
1189 2964 4334 5635 7697 8897

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:01/03/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 782973
2nd Prize Rs.7000/- 29249
3rd Prize Rs.3500/-
08147 46026 49767 69222 69802
74714 75916 80376 82400 87387
4th Prize Rs.200/-
0522 1694 1757 2795 4096 4220 4944
6327 6635 8862
5th Prize Rs.100/-
1116 1403 1982 2632 3040 3952 6510
8562 8990 9918
6th Prize Rs.50/-
0042 2222 3622 4523 5851 7342 9465
0590 2233 3786 4697 5948 7475 9513
0626 2271 3857 4752 5959 7499 9567
0764 2314 4020 4796 5973 7639 9629
0864 2374 4026 4817 5987 7695 9662
0919 2441 4038 4910 6013 7735 9687
1087 2444 4067 5078 6106 7780 9700
1115 2727 4107 5105 6108 7847 9847
1205 2928 4109 5269 6378 7893 9892
1522 2994 4291 5289 6705 8337 9910
1840 3430 4344 5381 6913 8494
1866 3447 4356 5453 6930 8539
2009 3470 4359 5567 7038 8589
2097 3502 4391 5571 7103 9042
2157 3558 4428 5830 7117 9424

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 123700
2nd Prize Rs.7000/- 99590
3rd Prize Rs.3500/-
06517 12267 28120 32077 68238
71392 72854 80603 81715 92865
4th Prize Rs.200/-
0853 1358 4020 4787 5334 5826 6294
7247 9411 9810
5th Prize Rs.100/-
0107 0643 0733 3563 3608 6809 8126
8434 8811 9127
6th Prize Rs.50/-
0010 1272 2704 4501 5970 7416 8750
0048 1324 2729 4536 6053 7450 8936
0094 1384 2798 4719 6095 7471 8946
0239 1427 2943 4757 6179 7575 9094
0317 1542 3216 4810 6252 7650 9124
0512 1904 3314 4840 6262 8077 9137
0686 1972 3489 5229 6345 8100 9234
0797 2000 3611 5253 6418 8191 9305
0820 2214 3656 5343 6442 8253 9393
0834 2263 3734 5485 6447 8260 9450
0994 2390 3843 5509 6795 8468
1000 2392 4099 5532 7271 8485
1058 2509 4218 5573 7386 8498
1102 2576 4380 5620 7398 8587
1124 2613 4418 5927 7399 8708

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:01/03/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 237301
2nd Prize Rs.7000/- 28617
3rd Prize Rs.3500/-
01770 15337 18243 25392 37193
43828 78851 81028 93502 97666
4th Prize Rs.200/-
1287 1620 1687 3083 3646 4658 4683
5374 8505 9750
5th Prize Rs.100/-
0077 0083 0365 0605 2821 4435 4566
7658 8360 9597
6th Prize Rs.50/-
0106 1233 3556 4811 6938 8025 9115
0163 1340 3686 5058 6980 8046 9418
0306 1644 3698 5061 7200 8070 9421
0469 1661 4054 5144 7252 8135 9484
0510 1851 4060 5310 7262 8212 9614
0623 2064 4255 5689 7446 8357 9693
0656 2180 4308 5755 7531 8424 9773
0699 2202 4380 5764 7535 8441 9789
0808 2445 4393 5850 7558 8462 9886
0872 2662 4407 6196 7609 8463 9909
0874 2822 4444 6249 7621 8738
1020 2861 4460 6378 7634 8797
1054 2930 4549 6495 7692 8907
1088 3102 4697 6501 7742 8984
1136 3418 4753 6790 7839 9054

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 357357
2nd Prize Rs.7000/- 56020
3rd Prize Rs.3500/-
14522 17419 18045 19075 44635
73746 74224 86061 90503 97514
4th Prize Rs.200/-
0174 1088 1639 2440 2844 2891 4809
5183 7191 7316
5th Prize Rs.100/-
0186 1393 1502 1810 2412 4359 5065
6201 9697 9825
6th Prize Rs.50/-
0006 1222 2388 4239 6168 7576 9333
0025 1512 2509 4262 6258 7654 9385
0083 1546 2954 4647 6298 7739 9669
0140 1582 3111 4746 6358 7743 9710
0448 1633 3135 4832 6582 7784 9886
0540 1665 3234 4929 6636 7822 9897
0585 1762 3393 4977 6718 7877 9928
0730 1902 3469 5033 6849 8053 9961
0811 1971 3591 5158 6879 8286 9978
0835 2079 3600 5161 6908 8352 9995
0913 2113 3748 5207 7105 8483
0972 2144 3766 5320 7110 8651
1046 2178 3837 5658 7134 8660
1176 2225 3961 5711 7362 8841
1177 2230 4236 5789 7445 9142

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:01/03/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 412165
2nd Prize Rs.7000/- 81520
3rd Prize Rs.3500/-
21229 36546 37368 42310 44015
61297 82772 88508 93099 95997
4th Prize Rs.200/-
0828 2472 2793 3609 4428 4803 6641
6833 7326 8373
5th Prize Rs.100/-
0875 1739 1787 2327 2619 6698 6971
7262 7652 9383
6th Prize Rs.50/-
0074 2066 3151 4586 6213 7113 8791
0575 2160 3229 4650 6228 7152 8896
0588 2175 3235 4797 6249 7193 9023
0949 2186 3253 5135 6320 7696 9167
1020 2302 3555 5230 6333 7742 9463
1126 2326 3850 5259 6527 7922 9552
1175 2342 3884 5368 6541 7924 9565
1266 2456 4080 5418 6606 7951 9763
1381 2464 4100 5424 6626 8064 9822
1439 2466 4106 5457 6650 8407 9869
1493 2671 4187 5500 6829 8436
1909 2796 4286 5518 6830 8439
1919 2901 4333 5561 6873 8535
2007 3094 4335 5739 7005 8652
2041 3146 4553 6150 7103 8745

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 843824
2nd Prize Rs.7000/- 23341
3rd Prize Rs.3500/-
03274 31404 34773 36168 37705
47848 53299 86885 92102 93812
4th Prize Rs.200/-
0189 0498 1468 1909 2840 3521 3961
4160 7456 9442
5th Prize Rs.100/-
0553 1415 3335 4459 4662 5592 5724
8287 9461 9960
6th Prize Rs.50/-
0271 1329 2462 4104 6307 7477 8994
0352 1380 2477 4182 6312 7488 9080
0646 1482 2546 4277 6388 7547 9242
0649 1644 2557 4349 6393 7561 9532
0666 1704 2808 4646 6493 7568 9569
0816 1735 2831 4847 6570 7695 9593
0822 1814 2832 4850 6594 7742 9620
0854 1933 2838 4977 6686 7832 9681
1064 2075 2944 4985 6689 8103 9688
1124 2077 3256 5049 6740 8711 9987
1130 2158 3632 5129 6808 8736
1168 2197 3646 5176 6895 8799
1262 2239 3802 5536 7024 8865
1287 2268 3979 5910 7079 8875
1308 2365 4074 5997 7105 8926

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:01/03/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 678619
2nd Prize Rs.7000/- 62929
3rd Prize Rs.3500/-
04832 07919 39916 43883 54412
54546 62430 83531 84464 97143
4th Prize Rs.200/-
0188 0284 2949 3149 3849 4664 4928
5876 8825 9798
5th Prize Rs.100/-
1337 1389 3746 3900 5634 8167 8325
8600 8844 8845
6th Prize Rs.50/-
0079 1559 3130 5543 6566 7921 9076
0091 1800 3227 5548 6604 7931 9100
0098 2075 3236 5587 6689 8189 9257
0596 2125 3277 5720 6766 8202 9313
0677 2185 3347 5723 6771 8209 9490
0709 2370 3582 5739 6783 8221 9681
0889 2494 3732 5749 6810 8372 9683
1004 2607 3737 5900 6846 8439 9751
1047 2641 3819 5966 6872 8537 9755
1119 2645 3921 5981 6978 8546 9877
1239 2657 3936 5984 7216 8590
1243 2699 4174 6198 7291 8773
1262 2753 4265 6223 7512 8786
1340 3023 5103 6317 7514 8925
1429 3061 5329 6400 7618 8951

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 737117
2nd Prize Rs.7000/- 82203
3rd Prize Rs.3500/-
00448 14477 23285 34084 39123
39415 52968 57680 66287 72005
4th Prize Rs.200/-
1372 1963 3893 5285 6648 6854 7650
9756 9795 9932
5th Prize Rs.100/-
0323 1087 3464 3818 4579 5137 6631
7068 7701 9024
6th Prize Rs.50/-
0095 1541 3776 4927 6009 7500 9178
0351 1602 3834 5004 6017 7530 9192
0467 2002 3997 5006 6045 7828 9224
0547 2231 4076 5097 6065 7921 9248
0563 2275 4126 5104 6221 7922 9471
0648 2309 4149 5129 6309 8044 9682
0922 2325 4390 5195 6343 8086 9707
0933 2649 4506 5274 6480 8381 9719
1000 2887 4571 5298 6628 8513 9849
1170 2934 4666 5384 6655 8530 9910
1262 3074 4684 5460 6713 8606
1328 3179 4708 5661 6752 8636
1383 3428 4740 5680 6891 8692
1409 3659 4861 5746 7227 8928
1426 3667 4872 5906 7416 8932

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:01/03/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 258855
2nd Prize Rs.7000/- 82260
3rd Prize Rs.3500/-
14856 25735 36180 36835 47944
58146 69818 71257 82778 93246
4th Prize Rs.200/-
1359 1621 1801 2562 3478 3815 4793
5681 6138 9333
5th Prize Rs.100/-
1174 3031 4133 4695 7386 8174 8535
9285 9315 9834
6th Prize Rs.50/-
0129 1067 2740 4303 5772 6965 8677
0179 1410 2879 4306 5856 6970 8683
0259 1418 3047 4402 5860 7017 8843
0304 1754 3085 4580 5964 7192 8896
0309 1869 3275 4742 5966 7198 9178
0423 1871 3419 4773 5989 7303 9188
0461 1915 3625 4786 6076 7343 9272
0473 1939 3794 4814 6204 7644 9349
0587 2080 3801 5054 6278 7747 9463
0676 2106 3845 5075 6350 7762 9702
0758 2165 3953 5272 6580 7829
0801 2199 4065 5520 6656 8128
0901 2293 4102 5540 6841 8274
0916 2420 4186 5601 6852 8402
0971 2674 4263 5755 6949 8662

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 135932
2nd Prize Rs.7000/- 46222
3rd Prize Rs.3500/-
13509 24989 35250 46586 57437
68334 79284 79994 81397 92523
4th Prize Rs.200/-
1578 2643 2817 2997 3141 4628 5084
6346 8895 9725
5th Prize Rs.100/-
1671 2870 3373 4037 4848 6200 6680
6854 6961 7777
6th Prize Rs.50/-
0100 1319 2950 4346 5666 7244 9374
0240 1512 3052 4475 5802 7471 9394
0315 1538 3061 4497 5851 7607 9478
0422 1573 3120 4553 5993 8068 9540
0569 1663 3149 4576 6032 8246 9558
0745 1697 3427 4733 6171 8262 9711
0779 1811 3478 4799 6189 8735 9853
0784 1812 3492 4882 6391 8736 9886
0801 1851 3505 4890 6539 8744 9981
0805 2046 3711 4964 6565 8873 9999
0835 2213 4028 5087 6757 8990
0883 2605 4071 5280 6929 9057
1059 2619 4211 5407 6983 9185
1164 2807 4224 5523 7172 9244
1167 2862 4297 5560 7217 9320

# రాహుల్ తొలిసంతకం ప్రత్యేక హోదాపైనే..

>> తామని చెప్పిన మోసపు మాటలు ఏమాయ్యయని ఆమె ప్రశ్నించారు. ప్రత్యేక హోదా, పోలవరం,మెట్రోరైలు ఇవన్నీ ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్ర ప్రజల తరపున గట్టిగా పోరాటం చేయడంలో బాబు, జగన్ విఫలమాయ్యరని విమర్శించారు. 15ఏళ్ళు హోదా కావాలని చంద్రబాబు గట్టిగా నిలదీస్తే ఆ తరువాత ఆయనను జైల్లో పెట్టారన్నారు. గత ఎన్నికల్లో జగన్ 25మంది ఎంపిలు ఇస్తే హోదా తీసుకువస్తానని మాట ఇచ్చారని, ఎంపిలు రాజీనామా చేసి,హోదా కోసం దీక్షలు చేస్తే ఎందుకు ఇవ్వరనేది నిలదీద్దామని నమ్మించి, మోదీ పాదాలక్రింద తాకట్టుపెట్టారని అన్నారు. ఒక ముఖ్యమంత్రి మూడు రాజధానులన్నారని, ఉన్న రాజధానిని నాశనం చేశారని దుయ్యబట్టారు. పదేళ్ళలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా చేశారని ఆమె విమర్శించారు.రాష్ట్రంలో సంపూర్ణమద్యనిషేధం అని చెప్పినఓ నాయకుడు సర్కార్ మద్యం అమ్ముతు న్నాడని, అంతా కల్తీ మద్యం అన్నారు.కల్తీ మద్యంతో 25శాతం మరణాలు పెరిగాయని, ఆంధ్రరాష్ట్ర ప్రజలను జగన్ నిండాముంచేశారని షర్మిల దుయ్య బట్టారు. ఉద్యోగాల పేరుచెప్పి నిరుద్యోగులను మోసం చేసిన పాపం జగన్‌దేన న్నారు. పరిశ్రమలు రాలేదని, ఉన్నవాటిపై అప్పులు తెచ్చి 25ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కుతీసుకెళ్ళిన పాపంజగన్‌దేనని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా సభకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలను ,బస్సులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుని జనం రాకుండా నియంత్రించారని షర్మిల మండిపడ్డారు. పోలీసుల తీరుచూస్తుంటేకాంగ్రెస్‌పార్టీసభవిజయవంతంఏమేరకుఅయిందో తెలుస్తుంద న్నారు. ఈ సభలో ఏఐసిసి సీనియర్‌నేత సచిన్‌పైలెట్, డాక్టర్ కెవిపి రామ చంద్రరావు, రఘువీరారెడ్డి, కొప్పులరాజు, మునియప్పన్, సాకే శైలజానాథ్, తులసీరెడ్డి ,కాంగ్రెస్‌పార్టీ నాయకులు జంగా గౌతమ్, గిడుగురుద్రరాజు, తులసీరెడ్డి, డాక్టర్ చింతామోహన్, గౌడపేరచిట్టిబాబు, యార్లపల్లి గోపీ.చిత్తూరు శంకర్, దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నుల కోసమే మోడీ ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే...ఆంధ్రకు ప్రత్యేక హోదా గ్యారెంటీ

## సిడబ్లుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సచిన్ పైలెట్

దేశంలో మోదీ సర్కార్ సంపన్నుల కోసమే పని చేస్తుందని సిడబ్లుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సచిన్ పైలెట్ అన్నారు. శుక్రవారం తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన 'న్యాయ సాధన సభ'లో ఆయన ప్రసంగించారు. గత 10 సంవత్సరాల ముందు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వటానికి కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసిన విషయాన్ని తెలిపారు. ఇక్కడే జరిగిన సభలో ఏడుకొండల స్వామి సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన మోదీ, ఆంధ్రకు అన్యాయం చేసారన్నారు. దేశంలో మోదీ సర్కార్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను విస్మరించి, కేవలం సంపన్నుల కోసమే పని చేస్తుందని ఏద్దేవ చేసారు. బిజెపి ఎన్నికల మేనిపెస్టోలో పొందుపరిచిన ప్రత్యేక హోదాను ఎందుకు ఇవ్వలేదనిప్రశ్నించారు.ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీ నూతన నాయకత్వంలో ఉత్తేజంగా ఉందని, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావటానికి నాయకులు, ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఆంధ్రుల హక్కు ప్రత్యేక హోదా అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా ఇవ్వడానికి రాహుల్ గాంధి సిద్దంగా ఉన్నారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను పార్టీని గెలిపించాలని సచిన్ పైలెట్ కోరారు.

# ఇంటర్ పరీక్షలు ఆరంభం

>> మంది ప్రథమ ఇంటర్, 4,76,198 మంది ద్వితీయ సంవత్సరం ఎగ్జామ్స్‌కి హాజరు కానున్నాయి. రాష్ట్రంలో 57 సమస్యాత్మకంగా పరీక్షా కేంద్రాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పరీక్షల పర్యవేక్షణకు 147 ఫ్లయింగ్ స్క్వాడ్స్,60 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను బోర్డు నియమించింది.వీరితో పాటు బోర్డు నుంచి జిల్లాకు ఇద్దరు అధికారులను పంపించారు.పరీక్షలు జరిగే ప్రతిగదిలోనూ సీసీ టీవీ కెమారాలను కుడా ఏర్పాటు చేసారు.పరీక్షలు సరళిని పర్యవేక్షించేందుక ఏపీలోని ప్రతి జిల్లాలోను ఓ కంట్రోల్ రూమ్‌న ఏర్పాటు చేసారు. పరీక్షలపై ఇంటర్ బోర్డు "డిజిటల్ నిఘా"న ఏర్పాటు చేసింది. పరీక్ష పేపర్లుకు మూడు స్దాయిల్లో"క్యూఆర్' కోడ్‌ను ఉంచారు.పేపర్ ఎక్కడ ఫోటో తీసినా,స్కాన్ చేసినా, వెంటనే తెలిసిపోయేలా చర్యలు తీసుకున్నారు. దివ్యాంగ విద్యార్దులకు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే సెంటర్లును కేటాయించారు. వీరికి మరో గంట అదనపు సమయం, పరీక్ష రాసేందుకు సహాయకులను అందుబాటులో ఉంచారు.

# చేగొండి సూర్యప్రకాష్ వైఎస్సార్సీలోకి జంప్

>> పార్టీ కోవర్డులంటూ పవన్ బహిరంగంగా అన్నారన్నారు.ఇష్టం లేకపోతే పొమ్మన్నట్లు వ్యాఖ్యానించారన్నారు.పార్టీ కోసం కార్యకర్తల కోసం,జనం కోసం కాకుండా చంద్రబాబుకు ప్రయోజనం కలిగించేందుకు పవన్ తాపత్రాయపడుతున్నారన్నారు.అందుకే మాట్లాడే స్వేచ్ఛ ఉండదనే విసయం అర్దమైందన్నారు. ఆరేళ్ళలో అరగంట మాత్రమే తనతో పవన్ మాట్లాడాడన్నారు. పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం ఏమాత్రం చేయకపోగా, చంద్రబాబును సీఎంను చేయాలనే ఆరాటపడ్డారని అన్నారు. సామాజికన్యాయం గురించి పవన్‌కు ఏమాత్రం తెలియదన్నారు.స్వేచ్ఛలేనిచోట ఉండలేక పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,పదవికి రాజీనామా ఈ ఉదయమే పంపించామన్నారు.ఇక నుంచి తన ప్రయాణం వైఎస్ జగన్మోహనరెడ్డి వెంటే అన్నారు.సూర్యప్రకాశ్ మాజీఎంపీ,కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు హరిరామ జోగయ్య కుమారుడు. జనసేనలో గత కొన్నేళ్ళుగా సూర్యప్రకాశ్ కీలకనేతగా ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 02-03-2024, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
షష్టి ఉ 7. 55, విశాఖ మ 2:41
వ:సా 6:54-8:34, దు:ఉ 06:34 - 08:09,
శుభసమయం ఉ.7:45-8:00,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** కోర్టు తిరుపులు అనుకూలం. కొత్త అవకాశాలు లభిస్తాయి.

**వృషభ:** పారిశ్రామిక రాజకీయ అనుకూలం కొత్త వాహనం లాభం.

**మిథునం:** ఓర్పు సహనం నశిస్తాయి. ఖర్చులు పెరుగుతాయి. శుభవార్త వింటారు.

**కర్కాటకం :** వీసా పాసుపోర్టు అనుకూలం ప్రమోషన్ లభిస్తుంది

**సింహం:** రాజకీయలు అనుకూలం పదవి ప్రప్తి. ఆరోగ్యం జాగ్రత్త.

**కన్య:** విందు వినోదాలు శుభకార్యాలలో పాల్గొంటారు. ఖర్చులు అధికం

**తుల :** కల రంగంలోని వారికి కొత్త అవకాశాలు. కాంట్రాక్టు లభిస్తాయి

**వృశ్చికం:** మంచి సంబంధం కుదురుతుంది. కొత్త పరిచయాలు లాభం.

**ధనుస్సు:** మీ ప్రణాళికలో మార్పులు. ఆదాయం, వ్యయాలు సమానం.

**మకరం :** దీర్ఘకాలిక సమస్యలు కొలిక్కి వస్తాయి. సొంత ఇల్లు కొనుగోలు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆదాయం, వ్యయాలు సమానం.

**మీనం :** కొత్త సరుకు అమ్ముడు పోతుంది. కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రీగిరిలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



ప్రారంభ పూజలో పాల్గొన్న ఈఓ,చైర్మన్

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి01,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆలయ ప్రాంగణములోని ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి.ఈప్రారంభ పూజలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి దంపతులు,శ్రీశైలం దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు దంపతులు,ధర్మకర్తల మండలి సభ్యులు విజయలక్ష్మి, సూరిశెట్టి మాదవీలత, వీరూపాక్షయ్యస్వామి,ప్రత్యేక ఆహ్వానితులు రామమెహన్‌నాయుడు తదితరలు పాల్గొన్నారు.ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాదికారి, స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేదపండింతులు, అదికారులు సంప్రదాయబద్ధంగా ఆలయప్రాంగణములోని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు.ఆలయ ప్రవేశం చేసిన వెంటనే వేదపండింతులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యులు (ఆధ్యాపకులు)వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు.దినికే శివసంకల్పం అనిపేరు.ఈ సంకల్పంలో దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశ ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండింతులు సంకల్పం చేసారు. సంకల్పపఠనం తరువాత చండీశ్వరపూజ జరిపించబడింది. ఈ బ్రహ్మోత్సవాలు సృష్టికర్త అయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలతో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది. చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షబంధనాలకు)శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు, కార్య నిర్వహణాదికారి వారు కంకణాన్ని ధరించారు. తరువాత ఋత్విగ్వరణం నిర్వహించ బడింది.బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.

# రాష్టానికి కేంద్రపన్నుల వాటా కింద రూ.5,751కోట్లు

**విజయవాడ.మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రూ.5,751కోట్లు నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రాలకు పన్నుల వాటా కింద ఒకే సారి రెండు వాయిదాల మొత్తాన్న ప్రభుత్వం ఒకే సారి చెల్లించింది.ఇందులో ఒకటి ఫిబ్రవరి నెలకు సంబంధించింది.ఇంకోటి రాబోయే వాయిదాకు సంబంధించింది.దీని కింద 28 రాష్ట్రాలకు కలిపి రూ.1,42,122 కోట్లు నిధులు విడుదల చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు రూ.5,751 కోట్లు,తెలంగాణాకు రూ.2,997 కోట్లు దక్కాయి, ఉత్తర ప్రదేశ్‌కు అత్యధికంగా రూ.25,495 కోట్లు, బీహార్‌కు 14,294 కోట్లు,మధ్యప్రదేశ్‌కు రూ.11,156 కోట్లు వెళ్ళాయి.మొత్తం ఈ మూడు రాష్ట్రాలకే 35.84శాతం వాటా దక్కింది. ఏపీకి ఆర్థిక అవసరతల రీత్యాల ఎన్నికలకు ముందు రూ.5,751 కోట్లును కేంద్రం కేటాయించింది.

# రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోంది: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పోలీసు రాజ్యం నడుపుతూ ప్రతిపక్షపార్టీలపై అక్రమ కేసులు బనాయిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎంఎల్‌ఏ కె,రామకృష్ణ ఆరోపించారు.ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదని, మోసం చేసిన అధ్యాయమన్నారు.విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా,విభజన హామీల అంశాలపై విద్యార్ధి,యువజన సంఘాలు చేపట్టిన సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిని పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ తెలిపారు.అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్రమోడీ దగ్గర కనీస ప్రస్తావన కుడా రాలేదని విమర్శించారు.ఇప్పటికైనా దీనిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని రామకృష్ణ డిమాండ్ చేసారు.రాష్ట్రంలో ప్రధాని మోడీకి దాసోమన్న రీతిలో అధికార పార్టీ,టీడీపీ.జనసేన పార్టీ ప్రవర్తిస్తున్నాయన్నారు.వచ్చే ఎన్నికలో వామపక్షాలు రాష్ట్రంలో కాంగ్రెస్‌తో కలిసి ముందుకు అడుగులు వేస్తాయన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఉద్యోగులు,ఉపాధ్యాయులు,యువజన,విద్యార్ధి సంఘాల ఉద్యమాలను అణచివేసే దిశలో వ్యవహరిస్తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో కేంద్రం నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్షాలు ఐండియా కూటమితో కలిసి ప్రయత్నిస్తున్నాయన్నారు.

# వివేకా హత్య కేసులో జగన్ పాత్రపై విచారణ జరపాలి

## - వివేకానందరెడ్డి కుమార్తె సునీత



**ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేయవద్దని ప్రజల మధ్యకు వెళ్లి చెబుతా**

**విజయ వాడ, మార్చి1, ప్రభాత వార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని,ఆయన కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి అన్నారు. అయిదేళ్ళగా న్యాయం కోసం పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.తనకు ప్రజా కోర్టులో తీర్పు కావాలని కోరారు.తన అన్న పార్టీ వైకాంగ్రెస్‌కు ఓటు వేయవద్దు ,అదే ప్రభుత్వం అధికారంలోకి వస్తే మళ్ళీ కష్టాలేనన్నారు.ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన తండ్రిది ముమ్మాటికి అయినవాళ్ళు చేసిన హత్య అన్నారు.ఈ విషయంలో నిందితులను రక్షించే దిశలో తన అన్న సీఎం జగన్ వ్యవహరించాడన్నారు.షర్మిల మాత్రం తన నాన్న హత్యకు సంబంధించి తాను చేస్తున్న పోరాటానికి మొదటి నుంచి అండగా నిలిచారన్నారు. వివేకానందరెడ్డి కేసులో ఐదేళ్ళయినా ఎందుకు నిందితులను నిర్ధారింవడం లేదన్నారు.2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన పోటీ చేసారు.సొంత వాళ్ళే మోసం చేయడంతో వివేకా ఓడిపోయారు.అయినప్పటికి వెనుకంజ వేయకుండా మరింత క్రియాశీలకమయ్యారన్నారు.ఎంత ప్రయత్నించినా ఆయన్ను అణగదొక్కలేకపోతున్నామనే భయం ప్రత్యర్ధుల్లో ఎక్కువైం దన్నారు. అప్పట్లో మాకు ఇదంతా అర్ధం కాలేదన్నారు. తన తండ్రి హత్య తరువాత మార్చి 15,2019 మార్చురీ బయట అవినాష్ తన వద్దకు వచ్చారన్నారు.రాత్రి 11.30 గంటల వరకు పెదనాన్న తన కోసం ఎన్నికల ప్రచారం చేసారని చెప్పారు.సినిమాల్లో చూపించే విధంగా హంతకులు మన మధ్యే ఉంటారు.మనం మాత్రం నిజం తెలుసుకోలేమన్నారు.వివేకాను చంపిన వారిని వదిలిపెడితే ఎం సందేశం వెళ్తుందన్నారు.సీబీఐ దర్యాప్తు ఎందుకు త్వరగా పూర్తి కావట్లేదు?. నాన్నను గొడ్డలితో చంపారనే విషయం జగనన్నకు ఎలా తెలుసు?.అది బయటకు రావాలన్నారు.మా నాన్న హత్య కేసులో భాస్కరరెడ్డి,అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందన్నారు. వాళ్ళిద్దరిని జగన్ రక్షిస్తున్నారు.అవినాష్‌రెడ్డికి శిక్ష పడాలన్నారు.పడుతుంది కుడా అన్నారు.వంచన , మోసానికి అతను పాల్పడ్డారన్నారు. మా అన్న పార్టీ వైకాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని షర్మిలతో కలసి ప్రజల్లోకి వెళ్తానన్నారు.ఇచ్చిన మాట మీద నిలబడతా. విశ్వసనీయత అంటూ జగన్ పదే,పదే చెప్తున్నారు.ఈ చెల్లికిచ్చిన మాటను ఎందుకు విస్మరించారో సమాధానం చెప్పాలన్నారు.సొంత వాళ్ళను అంత సులువుగా అనుమానించలేమన్నారు.

అందుకే జగన్ కలసినప్పుడు నాకు ఆయనపై అనుమానం రాలేదన్నారు.ఒక్కో వాస్తవం బయటకు వస్తుంటే నమ్మాల్సి వస్తోందన్నారు.ఈ కేసులో జగన్ పాత్రపై విచారణ జరగాలన్నారు.వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానా ? లేదా అనే విషయాన్ని ఇప్పుడే చెప్పలేనన్నారు.

# వైఎస్సార్సీకి ఆఖరి రోజుల్లోనూ అధికారమదం తగ్గడం లేదు

**తాగటానికి నీళ్లడిగితే ప్రాణాలు తీశారంటే.. జగన్‌పాలన రాతియుగం పాలనగానే అన్పిస్తోంది**

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం**

**అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆఖరి రోజుల్లోనూ వైకాపా కార్యకర్తల అధికార మదం తగ్గటం లేదని, పల్నాడు జల్లా రెంటచింతల మండలం మల్లవరంలో బాణావత్ సామిని అనే గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్దిచంపటం దుర్మార్గం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చె న్నాయుడు పేర్కొన్నారు. టిడిపి వాళ్లకు నీళ్లెందుకివ్వరు? అని ప్రశ్నిస్తే చంపే స్తారా? అని అన్నారు.. తాగటానికి గుక్కెడు నీళ్ల దగ్గర కూడ పార్టీ పేరుతో



పక్షపాతం చూపించటం దౌర్భాగ్యం అని పేర్కొన్నారు.. పార్టీలు చూడం కులం చూడం అంటూ డబ్బాలు కొట్టిన జగన్‌రెడ్డి దనికి ఏంసమాధానం చెబుతారు? అంటూ నిలదీశారు.. నా ఎస్సీ, నా ఎస్టీలు అంటున్న జగన్‌రెడ్డికి వారిపై జరుగుతున్న మారణకాండ కన్పించటం లేదా? అని ప్రశ్నించారు.. జగన్ సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలోఎస్సీ,ఎస్టీ, బిసీలపై అరాచకాలు పెరిగిపోయానని, స్థానిక మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్భలంతోనే పల్నాడులో వైకాపా కార్యకర్తలు కిరాతంగా ప్రవర్తిస్తున్నారని అన్నార.

సామిని బాయిని చంపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో 50 రోజుల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం వస్తుందని, ఇపుడు అధికారమదంతో అరాచకం చేస్తున్న వారందరికీ బడితె పూజ ఖాయం అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# ప్రతిపక్షనేతల్ని తొక్కేయాలన్న ప్రభుత్వం దుర్గార్మపు ఆలోచనలు

## - నా కుమారుడు శరత్ చేసిన తప్పేంటో సిఎం సమాధానం చెప్పాలి: 'ప్రత్తిపాటి' ధ్వజం

అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి: తప్పుడు కేసులతో ప్రతిపక్ష నేతల్ని తొక్కేయాలన్న దుర్మార్గపు ఆలోచనల్లో భాగంగానే తన కుమారుడు శరత్‌ను అర్ధరాత్రి అదుపులోకి తీసు కున్నారని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. విధ్వంసం, విద్వేషాల కలయికగా మారిన వైకాపా పాలనలో అక్రమ కేసులతో గిట్టనివారిపై కక్షసాధింపులకు పాల్పడుతున్న జగన్‌రెడ్డి,,, ముందు శరత్ చేసిన తప్పేమిటో చెప్పాలని ప్రశ్నించారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. చిలకలూరిపేట నియోజక వర్గంలో 5 సార్లు పోటీచేస్తే, 3 సార్లు మంచి మెజార్టీతో గెలిచానని, చంద్ర బాబు అండతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని అనానానరు. ప్రజల్లో ఉండే నన్ను.. రాజకీయంగా ఎదుర్కొనలేకనే జగన్‌రెడ్డి ఇలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.



**జగన్‌రెడ్డి ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి డిఆర్ఐ వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం:** చంద్రబాబు తనకు టిక్కెట్ ప్రకటించిన 24 గంటల్లోనే నా కుమారుడు సహా కుటుంబసభ్యులప తప్పుడు కేసులు పెట్టారన్నారు.. ఎపిస్టేట్ డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ విభాగం (డిఆర్ఐ) ఎవరి అధీనంలో పనిచేస్తుందో సిఎం చెప్పాలన్నారు.. జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రేరేపిత ఉగ్రవాదానికి డిఆర్ఐ వ్యవ హరిస్తున్న తీరే అందుకు నిదర్శనమని అన్నారు.. చిలకలూరిపేటలో విజయం ఒకవైపు ఉండటాన్ని గమనించే డిఆర్ఐ వ్యవస్థ ద్వారా నా కుమారుడు, మా కుటుంబంపై తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులపై తప్పుడు కేసులు పెట్టించి, వారిని లొంగదీసు కోవాలన్న జగన్‌రెడ్డి ఆలోచనలకు అను గుణంగా డిఆర్ఐ పనిచేస్తోందని దుయ్య బట్టారు.. తనకు సీటు ప్రకటించిన 24 గంటల్లో కేసు పెట్టటం, నోటీసులు ఇవ్వకుండా అరెస్టుచేయటం చేశార న్నారు.. అర్ధరాత్రి ఎక్కడెక్కడోతిప్పి, ఎపుడో న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారన్నారు. తాడేపల్లిగూడెం సభ విజయవంతం కావటంతో దానిపై ప్రజలు చర్చించుకోకూడదని నా కుమారుడిని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. శనివారం గురజాల నియోజక వర్గంలో 'రా కదలిరా' సభకానుండటంతో మరోనాయకుడిని టార్గెట్ చేస్తారన్నారు.. ఇలాంటి పనులు జగన్‌రెడ్డికి బాగా అలవాటే అని, గురజాలలో 'రా కదలిరా' సభ జరగనుందని, అదికూడ విజయవంతం అవ్వటం ఖాయమని అన్నారు.

# ప్రజల్లో ఎదురుగాలి వీస్తోందనే జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాలు

**శరత్‌కు న్యాయస్థానాల్లో తప్పక న్యాయం జరుగుతుంది**

**టిడిపి సీనియర్ నేత కొల్లు రవీంద్ర**



**అమరావతి, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల్లో తనకు, తన పార్టీకి ఎదురు గాలి వీస్తొందనే,,, జగన్‌రెడ్డి కుట్రరాజకీయాలకు పాల్పడుతున్నారని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.. మాజీ మంత్రి ప్రత్తిపాటి కుమారుడు శరత్, ఆయన కుటుంబ సభ్యులపై డిఆర్ఐ విభాగంతో అక్రమ కేసులు పెట్టించి, రాత్రి ఎప్పటికో మాచవరం పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదు చేయించి, న్యాయమూర్తితో శరత్‌కు రిమాండ్ వేయించారని, ఇది చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కారా ్యలయంలో కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు.. తెలుగువారంతా ఈప్రభుత్వం తీరును , సిఎం కక్షసాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు..తాడేపల్లిగూడెం సభ విజయవంతంపై రాష్ట్ర మంతా చర్చ జరుగుతున్న తరుణంలో జగన్‌రెడ్డి ఇలాంటి కుట్రరాజకీయాలకు తెరతీశారన్నారు. జగన్‌రెడ్డి తప్పుడు కేసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనకడుగు వేయమని అన్నారు.

మొన్నటి దాకా సిఐడి ఇపుడు డిఆర్ఐ: తండ్రిఅధికారం అడ్డుపెట్టుకుని సూట్‌కేసు కంపెనీలు పెట్టి, లక్షల కోట్లు దోచేసిన జగన్‌రెడ్డి ..తనలాగే యువపారిశ్రామికవేత్తలు కూడ తప్పుడు మార్గంలో సంపాదిస్తారని జగన్ అనకుంటున్నారని అన్నారు.. మొన్నటి వరకు సిఐడిని జేబుసంస్థగా మార్చిన జగన్‌రెడ్డి ఇపుడు డిఆర్ఐతో తన కుట్రలు అమలు చేస్తున్నారని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. శరత్‌కు న్యాయస్థానాల్లో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. జగన్‌రెడ్డికి బుద్ధి వచ్చేలా ప్రజల్ని చైతన్యం చేసి, టిడిపి-జనసేన కూటమి విజయకేతనం ఎగురవేయటం ఖాయమని అన్నారు. చిలకలూరిపేటలో పుల్లారావు గెలుపును ఆపటం ముఖ్యమంత్రి తరం కాదని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.

# రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన పనులు

**- రైల్వే నిర్వహణకు అంతరాయం**

**గుంతకల్లు రైల్వే, మార్చి 1 ప్రభాతవార్త** ఉమ్మడి అనంతపురం జిల్లాలో మక్కాజిల్లా రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనుల క ఆరణంగా, గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు మధ్య తిరిగే నెంబం "07693/94 డెమో ప్రత్యేక రైలు సర్వీసులను మూడు మాసాల పాటు మక్కాజిపల్లి రైల్వే స్టేషన్‌లో హాల్టింగ (స్టాండింగ్) ఎత్తి వేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ స్టేషన్, యార్డులో చేపట్టిన పనులు పూర్తి కానందున గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు డెమో ప్రత్యేక రైలు సర్వీసులను మే 31 వరకు మూడు నెలలపాటు మక్కాజిపల్లి రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్ ఎత్తి వేశామన్నారు. అలాగే దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధజలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టనున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను ఈ నెలాఖరు వరకు పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నాందేడ్ నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 17664 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 03 నుంచి 31 వరకు, రాయచూరు నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 17663 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 04 ను ంచి ఏప్రిల్ 01 వరకు తాండూరు-రాయచూరు-తాండూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

కాచిగూడ- రాయచూరు-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07477/78 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 04 నుంచి 31 రకు కృష్ణ- రాయ చూరు-కృష్ణల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# ప్రజాసామ్యంపై నమ్మకం లేనే ప్రతిపక్షాలపై జగన్ తప్పుడు కేసులు

**- మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహానరావు ధ్వజం**

**అమరావతి, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి**: ప్రజలపై, ప్రజాస్వామ్యంపై నమ్మకం లేకే జగన్‌రెడ్డి తప్పుడు కేసులతో ప్రతిపక్షాల్ని లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి మాజీ ఎమ్మెల్సీ అంగర రామోహ్మహనరావు పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి ప్రతిపక్షాలను దెబ్బతీయటానికి తన మాట వినే సంస్థల్ని వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు.. టిడిపి-జనసేన పొత్తుని ప్రజలు ఆమోదించారని అన్నారు.

తాడేపల్లిగూడెం సభ విజయవంతం కావటంతో జగన్ సహా వైకాపా నేతలకు ప్యాంట్లు తడుస్తున్నాయని అనానానరు.. చెల్లి కొడుకు, సొంత మేనల్లుడినే దీవించలేని జగన్, విద్యార్థులకు మేనమామ అవుతాడా? అని ప్రశ్నించారు.

# రేపు 25 కేంద్రాల్లో పల్స్‌పోలియో చుక్కలు



**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్త పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఆదివారం 3వతేదీ(రేపు) నిర్వహిస్తున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై భక్తులు,యాత్రికుల 0-5ఏళ్ళలోపు చిన్నారుల కోసం 25కేంద్రాలలో ఈ పల్స్‌పోలియో చుక్కలు వేసేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. ప్రతి పోలియోచుక్కల కార్యక్రమంలో 3వేలమంది వరకు చిన్నారులకు ఈ పోలియో చుక్కలు వేసేలా టిటిడి ఆరోగ్యవిభాగం కృషి చేస్తోంది. పర్యటనలో ఉన్న ఐదేళ్ళలోపు చిన్నారులకు ఈ పోలియో చుక్కలు వేసేలా వైద్యఆరోగ్యఅధికారులు అన్ని చర్యలు తీసుకుంటారు. ఆలయం ముందుభాగం, అశ్వనీ ఆస్పత్రి, రాంభగీచా బస్టాండు ప్రాంతం, మేదరమిట్ట,కల్యాణకట్ట, పాపవినాశనం, సుపథం,తిరుమల ఆలయంలోపల కూడా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారు.

# తిరుమల సమాచారం

## నేడు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల,మార్చి 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అను భవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు నేటి ఉదయం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శనివారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.



## కపిలేశ్వరుని ధ్వజస్తంభానికి విశేష అభిషేకం



**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామికి వార్షిక బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు శుక్రవారం ఉదయం వేదోక్తంగా ధ్వజారోహణం చేపట్టారు. ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్చరణ, శంఖనాదాలు, శివనామస్మరణల మధ్య నందిచిత్రంతో కూడిన వస్త్రాన్ని ధ్వజపటానికి చుట్టి ధ్వజస్తంభంపైకి మీనలగ్నంలో అధిరోహింపజేశారు. కంకణభట్టర్ మణివాసన్ గురుకుల్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ ఘట్టం జరిపించారు. పంచమూర్తులైన సోమస్కందమూర్తి, కామాక్షిఅమ్మ, వినాయకస్వామి, చండికేశ్వరస్వామి, వల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి ఉత్సవమూర్తుల సమక్షంలో ఈ ధ్వజారోహణం నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగానే తొలిరోజు మాత్రమే ఆలయంలోని ధ్వజస్తంభానికి అభిషేకం, బలి, నివేదన, దీపారాధన, ఉపచారాలు నిర్వహించారు. దీపారాధనలో భాగంగా రథహారతి, నక్షత్రహారతి, సద్యజాతాది దీపారాధన, కుంభహారతి నిర్వహించారు. ఆ తరువాత ఛత్రం, చామరాలు,అద్దం, సూర్యచంద్రులు,విసనకర్ర, ధ్వజంతో ఉప చారాలు చేశారు. అనతంరం సోమస్కందమూర్తి,కామాక్షి అమ్మవారికి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. పల్లకీపై స్వామిఅమ్మవార్లు భక్తుల నుండి కర్పూర హారతులందుకున్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరస్వామి ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఏఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, అర్చకులు స్వామినాధగురుకుల్, ఉదయ్‌గురుకుల్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు శుభాలుకలగాలి : ఎమ్మెల్సీ రవీందర్‌రావు

**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని, స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు తెలిపారు. స్వామివారి దయతో అంతామంచిజరుగుతుందని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



## టిటిడి ఇండోర్‌స్టేడియంకు రూ.10కోట్లు

**-క్రీడలతో ఉద్యోగులకు శారీరక దారుఢ్యం**

-ఉద్యోగుల వార్షిక క్రీడల ప్రారంభంలో టిటిడి చైర్మన్ భూమన



**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు శారీరక దారుఢ్యంతో పునరుత్తేజం కలిగించుకునేందుకు క్రీడలు దోహదపడుతాయని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భగవంతుని సేవలో ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో పనిచేసి భక్తులకు మెరుగైన సేవలందించాలని ఆయన కోరారు. శుక్రవారం ఉదయం టిటిడి పరిపాలన భవనం ఫరేడ్‌మైదానంలో టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ,టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహలతతో కలసి పావురాలను ఎగురవేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ టిటిడి ఉద్యోగులకు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు,క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు ప్రతి ఏటా క్రీడాపోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోబాటు పునరుత్తేజం కలుగుతుందన్నారు. ఉద్యోగులకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఇండోర్‌స్టేడియం నిర్మాణానికి తమ పాలకమండలి 10కోట్ల రూపాయలు కేటాయించినట్లు భూమన తెలిపారు. ఈ క్రీడాపోటీల్లో ఉద్యోగులు మంచి ప్రతిభను కనబరచి ,క్రీడల్లో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగుల సంక్షేమం,వారి మానసిక వికాసం కోసం 1977వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి స్థానం గెలుచుకున్నవారికి 2వేలు రూపాయలు నగదు, రెండోస్థానంలో నిలిచినవారికి 1,800రూపాయలు, మూడోస్థానంలో నిలిచిన వారికి 1,600 రూపాయలు విలువైన గిఫ్ట్‌కార్డులు అందజేస్తామన్నారు. అంతకుముందు క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. తొలుత ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వాలీబాల్ ఆడి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎఫ్ఏసిఏఒ బాలాజీ ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,ఉద్యోగులు పాల్గొన్నారు.

# చట్టాలను నిర్వీర్యం చేస్తున్న జగన్

## టిడిపి ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్‌సూర్య

**అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిఎస్‌డిఆర్ఐని అడ్డుపెట్టుకుని 12 శాఖల్లో 13 చట్టాలను జగన్ నిర్వీర్యం చేయటానికి సిద్ధమయ్యారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య అన్నారు.. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు భరత్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆయనమీడియాతో మాట్లాడారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.55/VMC/CDR/2023-24, Dt:01-03-2024
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
Sd/-
For COMMISSIONER

నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
NFL
www.nationalfertilizers.com
31.03.2024

వార్త

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందు చూపు ఎంతో అవసరం.

-ఐ.జాన్సన్

# అంతులేని ప్రమాదాలకు అంతం లేదా?

**ఇష్టానుసారంగా వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందన్న భావన పోవాలి. కొన్ని విదేశాల్లో లాగా మొదటి తప్పుకు హెచ్చరిక, రెండో తప్పుకు మూడునెలల లైసెన్స్ సస్పెన్షన్, ఆతర్వాత కూడా అలాగే చేస్తే ఇక ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టకుండా చేయడం వంటి నిబంధనలు ఇక్కడా అమలు చేయాలి. అందుకు అవసరమైతే చట్టాన్ని సవరించాలి. తెలుగు రాష్ట్రాల్లో నిరుపయోగంగా ఉన్న రోడ్‌సేఫ్టీ అథారిటీకి తగినన్ని నిధులు, విధులు, సిబ్బందిని అప్పగించి పటిష్టం చేయాలి. అందుకు మనసొప్పకపోతే ఆ విభాగాలను మూసివేయాలి. ఇప్పటికయినా కేంద్రరాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడం మాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇలాగే నిర్లక్ష్యంచేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయకమానవు.**

దామెర్ల సాయిబాబ

మానవుడు సుఖానికి సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రహదారులు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికీ తెలిసిందే. మరి ఆ సోపానాలే మృత్యుమార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డుప్రమాదాలలో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన సన్నిహితులు, బంధువులు గుండెలు బాదుకుని ఏడ్చేవారిని చూసి కన్నీరుసైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నదేమోననిపిస్తున్నది. రహదారిభద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని ఇటు ఆయా రాష్ట్రప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్దపెద్దప్రమాదాలు జరిగినప్పుడో లేక ప్రముఖులెవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడో చర్చోపచర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత మరిచిపోవడమో లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కార్యదర్శి సీనియర్ ఐఎఎస్ అధికారి రాఘవేంద్రరావు విజయవాడలో స్కూటర్‌పై వెళుతుండగా సిటీబస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించారు. ఎన్టీఆర్ చలించిపోయారు. ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంది. ఆనాడు మొత్తం రాష్ట్రప్రభుత్వ యంత్రాంగమే విజయవాడకు తరలివెళ్లింది. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలగురించి సుదీర్ఘ చర్చలు జరిపారు. ఎన్నో కమిటీలు వేసారు. అధ్యయనాలు చేయించారు. అందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్‌సేఫ్టీ ఆథారిటీని ఏర్పాటుచేసారు. డిజిపి స్థాయి అధికారిని నియమించారు. ఏటా లక్షలాది రూపాయల జీతభత్యాల రూపేణా ప్రజాధనం చెల్లిస్తున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత విడివిడిగా రెండు రోడ్‌సేఫ్టీ విభాగాలు ఏర్పాడ్డాయి. తమ మాట వినని, తమకు ఇష్టంలేని అధికారులను పనిష్మెంట్ కింద అక్కడ పోస్టుచేసి ఏళ్లతరబడి పనిలేకుండా కూర్చోబెడుతున్నారు. గత నాలుగుదశాబ్దాలుగా ఇదే సాంప్రదాయం కొనసాగుతున్నది. ప్రమాదాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. మొన్న మహబూబ్‌నగర్‌జిల్లా జడ్చర్ల వద్ద జరిగిన ప్రమాదంలో తండ్రి, భర్తను కోల్పోయిన ఒక నవవధువు వివాహం జరిగి నాలుగైదు రోజులు కాకముందే ఇద్దరు ఆప్తులను కోల్పోయిన ఆ యువతి ప్రస్తుతం ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత ఒక ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. మూడునెలల క్రితమే ఆమె కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నికైంది. ఉజ్వల భవిష్యత్తు ఉన్న నందితను రోడ్డుప్రమాదం బలితీసుకుంది. అన్నమయ్య జిల్లాలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఏకంగా తొమ్మిది మంది మరణించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు హైవే వద్ద లారీ టైరుమార్చుకుంటున్న ముగ్గురుడ్రైవర్లపై బస్సు వేగంగా దూసుకుపోవడంతో క్లీనర్‌తో సహా నలుగురు అక్కడికక్కడే మరణించారు. తెలంగాణలో సిద్ధిపేట, సూర్యాపేట జిల్లాల్లో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతిచెందగా, మరో పది మందివరకు గాయపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా రోడ్డుప్రమాదాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ప్రతి గంటకూ 53 ప్రమాదాలు జరుగుతుంటే 19 మంది మృత్యువాత పడుతున్నారని 2022 నాటి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంతకు క్రితం ఏడాదితోపోలిస్తే 11.9శాతం ప్రమాదాల్లో పెరుగుదల కనిపిస్తుంటే మృతుల సంఖ్యలో 9.45శాతం క్షతగాత్రులు 15.3శాతం పెరిగినట్లు రికార్డులు స్పష్టంచేస్తున్నాయి. ఈరోడ్డుప్రమాదాల్లో మరణించేవారిలో 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్కులే దాదాపు 70శాతం దాకా ఉంటున్నారనే ప్రభుత్వ లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోకానీ, తెలుగు రాష్ట్రాల్లోకానీ రక్తసిక్తంకాని రోజులేదనే చెప్పవచ్చు. అధిక ప్రమాదాలు మద్యం మత్తులోనే జరుగుతున్నాయనేది పోలీసుల దర్యాప్తులోనే వెల్లడవుతున్నది. రహదారిభద్రతలో వేగంకన్నాప్రాణం మిన్న అనేప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం ఇటు రాష్ట్రప్రభుత్వాలు అనేకచర్యలు చేపడుతున్నాయి. కోట్లాదిరూపాయలు గుమ్మరిస్తున్నారు. మరొకపక్క గంటకు రెండువందల కిలోమీటర్ల వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారుచేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలు రూపొందిస్తున్నారు. మరోపక్క ప్రమాదాలకు సంబంధించి కొత్తకొత్త చట్టాలు తీసుకువస్తున్నారు. నిబంధనలపై నిబంధనలు పెడుతున్నారు. భారీగా జరిమానాలు విధిస్తున్నారు. అయినా ప్రమాదాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నా భారత్‌అగ్రస్థానంలోఉంది. ప్రపంచంలో ఏటా ప్రమాదాల్లో దాదాపు 14లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో ఏటాలక్షా 50వేలవరకూ ప్రాణాలుపోతున్నాయి. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లోఉన్నది కేవలం రెండుశాతంమాత్రమే. అయినా రహదారి ప్రమాదాలు 11శాతం భారత్‌లోనే జరు గుతున్నాయన్నది ఆందోళనేకాదు ఆవేదన కలిగిస్తున్నది. ఇక ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యే వారిసంఖ్య అంచనాలకు అందడం లేదు. ఆస్తినష్టంకూడా భారీగా జరుగుతున్నది. ఆస్ట్రేలియా బ్రిటన్ తదితర దేశాల్లో ఆయాప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలుతీసుకురావడంవల్ల కొంతవరకూ ప్రమాదాలు నియంత్రించగలిగాయి. భారత్‌లోప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. 2014లో అప్పటి కేంద్ర మంత్రి జోగినాథ్‌ముండే రహదారిప్రమాదంలో మరణించినప్పటి నుంచి రహదారిప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నాలు వేగవంతంచేసారు. 2020నాటికి రహదారి ప్రమాదాల మరణాలు సగానికి తగ్గించాలంటూ బ్రెసిలియా ఒప్పందంపై భారత్‌సంతకంచేసిన తర్వాత నూతన బిల్లుకు రూపకల్పన జరిగింది. మోటారు వాహనాల సవరణబిల్లు 2019కి పార్లమెంటు ఆమోద ముద్రవేసింది. నిబంధనలు అతిక్రమించే వాహన చోదకులపై భారీ జరిమానాలుప్రతిపాదించింది. ఈ చట్టంతోనైనా కొంతలోకొంత మార్పు వస్తుందని ఆశించారు. తగ్గడం అటుంచి పెరిగిపోతూనేఉంది. ఈప్రమాదాల్లో మరణించేవారి మృత దేహాలను కనీసం కడసారి చూపులకైనా ఇంటికి తీసుకు వెళ్లాలని మనసులోఉన్నా ఆర్థికపరిమితుల దృష్ట్యా ఎందరో ప్రమాదం జరిగినప్రదేశంలోనే ఖననంచేసి వెళ్లిపోతున్నారు. ఇక ఒంటరిగాప్రయాణంచేస్తూ ప్రమాదాలకు గురై, ఏఆధారాలు లేక, గుర్తింపునకు నోచుకోలేక మరణించినవారు అనాథ శవాలుగా మిగిలిపోతున్నారు. కొన్ని ప్రమాదాలు వెలుగుచూడకుండా పోలీసు రికార్డులకెక్కకుండా కనుమరుగై పోతున్నాయి. దళారులు రంగప్రవేశం చేసి రాజీపథకాన్ని ప్రవేశపెడుతున్నారు. మరణించినవారు ఎలాగూ తిరిగిరారు డ్రైవరును కానీ వాహనయజమానిని కానీ ఇబ్బంది పెడితే వచ్చేదేమీ లేదని డబ్బు ఎరచూపి కేసులు లేకుండా చూడ గలుగుతున్నారు. ప్రమాదాలకు కారణాలెన్నోఉన్నా మద్యమే కీలకపాత్ర పోషిస్తుందన్నది అందరికీ తెలిసిన రహస్యమే. అయినా ఆదాయం ఆశఆరాటంలో మద్యాన్ని వదిలిపెట్ట లేకపోతున్నారు. రహదారుల పక్కనో, లేక అందుబాటులో ఉండేవిధంగా మద్యంషాపులు పెట్టించిఅమ్మేందుకు ప్రభుత్వాలు ప్రోత్సహించడం దురదృష్టకరం. దానివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలు పట్టించుకోకపోవడం విచారకరం. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లల్ని కోల్పోయిన తల్లితండ్రులు ఇలా ఒక్కరేమిటి, గతపదేళ్లలో ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాల్లో పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. కుటుంబ సభ్యులను కోల్పోయిన అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరటకలిగించినావారి బాధ తీర్చలేం, పూడ్చలేం. చట్టాలు చేయడంలో కాదు వాటిని త్రికరణ శుద్ధితో అమలు చేసేందుకు కృషిజరగాలి. డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి. ఆర్టీయే విభాగంలో అవినీతిపైనా, మధ్యదళారీ వ్యవస్థ జోక్యంపైనా ఉక్కుపాదం మోపాలి. ఇష్టానుసారంగా వాహ నాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరి పోతుందన్న భావన పోవాలి. కొన్ని విదేశాల్లో లాగామొదటి తప్పుకు హెచ్చరిక, రెండోతప్పుకు మూడునెలల లైసెన్స్ సస్పెన్షన్, ఆ తర్వాతకూడా అలాగే చేస్తే ఇక ఆవ్యక్తి జీవితంలోస్టీరింగ్ పట్టకుండా చేయడం వంటి నిబంధనలు ఇక్కడా అమలు చేయాలి. అందుకు అవసరమైతే చట్టాన్నిసవరించాలి. తెలుగు రాష్ట్రాల్లో నిరుపయోగంగా ఉన్నరోడ్‌సేఫ్టీ ఆథారిటీకితగినన్ని నిధులు, విధులు, సిబ్బందిని అప్పగించి పటిష్టం చేయాలి. అందుకు మనసొప్పకపోతే ఆ విభాగాలను మూసి వేయాలి. ఇప్పటికైనా కేంద్రరాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడంమాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయకమానవు. •

## పెరుగుతున్న వైట్‌కాలర్ నేరాలు

కులు, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా మన పెద్దలు శాసనాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. ప్రధానంగా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారుచేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా, సకాలంలో ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులు కేసులు వీగిపోయేవిధంగా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఎంతోకాలంగా వినిపిస్తున్నాయి. అయితే గతంలోకంటే ఇప్పుడు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షలశాతం కొంత పెరిగినా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలు పడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు ప్రభుత్వమే ఏకంగా కేసును ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి ఇవ్వకపోవడం లేక ఉపసంహరించడంతో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహపెంచుతుంది. దీంతోపాటు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలు కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారులవాదన కూడా సమంజసమే. తాజాగా కేంద్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలు చేసి అమలుకు సిద్ధంచేసింది. ఆ విషయాన్ని అలాఉంచితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏ మేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేది ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా ఎంతమేరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండ లేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. దేశంలో బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి కోట్లాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యచేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో గత పదేళ్లలో దాదాపు ఇరవైవేలకోట్ల రూపాయలకుపైగా ఫైనాన్స్‌కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో కొన్ని మాత్రమే పోలీసుల దృష్టికి వస్తున్నాయి. రికవరీమాట ఎలాఉన్నా నిందితుల్లో పది శాతం మందిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇరవైఐదు లక్షలుమొదలు రూ.250 కోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్‌కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవు తున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఇక ఇళ్లస్థలాలు, అపార్ట్‌మెంట్ల అమ్మకాల్లో ఘరానా మోసంచేసిన పెద్దలెందరో నిర్భయంగా తిరుగుతున్నారు. అందుకే ఒకరినిచూసి ఒకరు పోటీపడిప్రజలను మోసంచేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. ఈ విషయాల్లో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కువెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా కేసు నమోదు చేసుకోవడానికి కూడా ఇష్టపడడంలేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభంవస్తే మావద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించేవారు. బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు కొన్ని సందర్భాల్లో ఇదిపూర్తిగా సివిల్ తగాదా అనిజోక్యం చేసుకోవడానికి వీలు లేదని, కోర్టుకు వెళ్లి కేసులు పెట్టి వసూలు చేసుకొని సలహాలు ఇస్తున్నారు. ఒకవేళ ఏదైనా కారణాలతో కేసు నమోదు చేయాల్సి వస్తే సాక్ష్యాధారాలున్నాయా? లేవా? రికార్డులు పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితేనే కేసు నమోదుచేసి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపిల బందోబస్తుల్లో ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతోపాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పు తప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలు విస్మరించి నేతల సేవవైపే మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులను నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. దీంతో వైట్‌కాలర్ నేరాలు పెరగడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. నేరగాళ్లలో పోలీసులన్నా భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. నిరుద్యోగులను మోసంచేసే దళారులు ఎక్కువైపోయారు. ఉద్యోగం ఇప్పిస్తామని లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటూ పరారుఅవుతున్న దగాకోర్లు పెరిగిపోతున్నారు. మానవజాతికి ముప్పుగా పరిణ మిస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం, వినియోగం కేసుల్లో కూడా అధికశాతం కేసులు వీగిపోయి నిందితులు బయట పడి మళ్లీమళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. ఇలా ఒకటనికాదు. ఎన్నోనేరాలకు సంబంధించిన కేసులు వీగిపోవడానికి కారణాలు ఏమిటో? కారుకులు ఎవరో? సమగ్రంగా పరిశీలించి ఆ కోణంలో నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలి.

సాహిత్యం అకస్మాత్తుగా లభించదు. తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే మనం సాహిత్యాన్ని పొందగలం.



అబిగైల్ అడమ్స్

మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢచిత్తము, సింహ బలము వాటంతట అవే సమకూరుతాయి.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



### రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమే

యువత అతివేగంతో విహరిస్తుంటే, మరికొందరు మద్యం సేవించివాహనాలు నడిపిస్తున్నారు. వాహనాలు నడిపించేటప్పుడు ఒక క్షణం అజాగ్రత్త వహించినా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. ఔటర్ రింగ్‌రోడ్ మీద జరిగే ప్రమాదాలు మరి దారుణంగా ఉంటున్నాయి. అనాలోచితమైన ఆలోచనలతో యువత విన్యాసాలు చేస్తూ వాహనాలను నడిపిస్తూ, ఏమరపాటులో జరుగుతున్న ప్రమాదాలలో విలువైన జీవితాలను కోల్పోతున్నారు. కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవాళ్లను కట్టుదిట్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల మీద ఉంది. వాళ్ల ఉదాసీనత వలన కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం వాహనదారులందరిని వివిధ కేటగిరిలలో విభజించి ప్రతి జిల్లాలో అవగాహనా కార్యక్రమాలనునిర్వహించి చర్యలు తీసుకోగలిగితే కొంతవరకైనా ప్రమాదాలను నియంత్రించే అవకాశం ఉంటుంది. నిబంధనలను అతిక్రమించినవారి లైసెన్సులు పూర్తిగా రద్దు చేయాలి.

-వై.సంజీవ కుమార్, హైదరాబాద్

### విద్యార్థి ఆత్మహత్యకు బాధ్యులెవరు?

తెలంగాణ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఇతర అధికారులు పరీక్షలు నిర్వహించుటలో సమయపాలన పాటించి ఒక్కనిమిషం ఆలస్యంగావచ్చినా అనుమతించకుండా వెనక్కి పంపించి వారి నీతి నిజాయితీ చిత్తశుద్ధిని చాటుకున్న ఫలితంగానే ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జైనత్ మండలంలోని మాంగుర్ల గ్రామానికి చెందిన శివకుమార్ ఆత్మహత్య చేసుకున్నాడు. అందరినీ కలచి వేసింది. గ్యారెంటీలు సంక్షేమ పథకాలున్నాయి. విద్యార్థుల చావుకు కూడాగ్యారంటీ ఇస్తుంది. సమయం సడలింపుచేసి విద్యార్థులకుఅవకాశం ఇవ్వాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలుగా గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పదవికీలకం. కాబట్టి గ్రామం అభివృద్ధిలో సర్పంచులది కీలకపాత్ర ఉంటుంది. అందుకే గ్రామ సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి. స్పెషల్ ఆఫీసర్లు అన్ని సమస్యల మీద దృష్టి పెట్టలేరు. గ్రామ సమస్యల మీద స్థానికులకేఎక్కువగా అవగాహన ఉంటుంది. ప్రభుత్వం వెంటనే గ్రామసర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి.

-ముచ్చుర్ సుమన్ గౌడ్, కరీంనగర్

### ఓటరు చైతన్యమే రాజకీయాలకు వెలుగు

ప్రజాస్వామ్యవ్యవస్థలో విలువైన ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికల ప్రలోభాలైన వాగ్దానాలు ధనం, మద్యంవీటికి లొంగకుండా స్వార్థసేవాభావం, సచ్ఛీలత కలిగిన నాయకులకు జనం మద్దతిచ్చి గెలిపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. అప్పుడే మంచివారు మన చట్టసభలకు ఎన్నికై ప్రజలకు సేవ చేయగలుగుతారు. ఓటు చైతన్యంతో వేయాలి. మన చైతన్యం సమాజంలో అందరికి స్ఫూర్తికావాలి. అప్పుడే మన ఓటుకు విలువ. మసకబారుతున్న రాజకీయాలకు ఆనాడే కొత్త వెలుగు వస్తుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

గతమూడేళ్లుగా నిత్యావసరాలు, విద్యుత్ ఆర్టీసీ, వైద్యఖర్చులు రెట్టింపు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగ విశ్రాంత ఉద్యోగులకు మూడేళ్లక్రితం భత్యాలే చెల్లింపుతో విపరీతమైనఅప్పుల బారినపడుతున్నారు. ఐదు కిస్తీల కరవు భత్యం, గత వేతనసవరణ బకాయిలు వంటివి చెల్లించకపోవడంతో పెరిగిన ధరలతో కొనుగోలు శక్తిలేక అవస్తలను ఎదుర్కొంటున్నారు. జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియక దుకాణాదారులు అరువు ఇవ్వడం లేదు. ముప్పై సంవత్సరాలపైబడి ప్రభుత్వ ఉద్యోగాలు చేసి దర్జాగా బతికినవారు పచారీ దుకాణాల వద్ద అవమానం పాలవుతున్నారు. చెల్లించాల్సిన బకాయిలపై ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూ ప్రభుత్వం దాటివేత ధోరణి అవలంభిస్తుంది. ఇటీవల నెలలోపు బకాయిలు చెల్లిస్తానని హామీ ఇచ్చినా వారికి నమ్మకం గలగడం లేదు.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### చిరుతల వృద్ధి శుభసూచకం

దేశంలో చిరుత పులుల జనాభా పెరగడం శుభసూచికం. నేషనల్ టైగర్స్ కన్జర్వేషన్ ఆథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్సిస్ట్యూట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా రూపొందించిన ఐదవ చిరుత పులుల జనాభా నివేదిక ప్రకారం దేశంలో 13,874 చిరుతపులులు ఉన్నట్లుగణాంకాలు చెబుతున్నాయి. చిరుతల జనాభా 2018లో 12,852 నాటికి 13,874కు పెరిగింది. మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 3907 చిరుతలు ఉన్నాయి. మహారాష్ట్రలో 1985 కర్ణాటకలో 1879, తమిళనాడులో 1070 చిరుతలు ఉన్నట్లు గణాంకాలుచెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 569, తెలంగా ణలో 297చిరుతలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

# జైలుశిక్ష నేరస్థులను సంస్కరించేలా ఉండాలి

జోస్యుల వేణుగోపాల్

చేసిన నేరానికి, ఆరోపణలు మోపబడ్డ దానికి కూడా ఎఫ్.ఐ.ఆర్‌లో పొందుపరచబడి రిమాండ్‌కు పంపబడిన ఖైదీలు సుదీర్ఘకాలపు జైలు శిక్షతో మానసికంగా కుంగిపోయి, అనారోగ్యంపాలై జీవితం మీద విరక్తి చెందుతున్నారు. అందులో అధికారులు, అగ్రనాయకులన్న తేడాలేదు. నలభై, యాభై సంవత్సరాల క్రితం సామాన్య ప్రజలలో నేచరితులు తక్కువ. ఆంగ్లేయుల పాలనలో స్వాతంత్ర్య పోరాటం చేసిన భారతీయ నాయకులెందరినో అకారణంగానే జైళ్లలో బంధించారు. వారందరూ పోరాటాలు తప్ప ఎటువంటి నేరాలు చేయలేదు. జైలుశిక్ష అనుభవిస్తున్న కాలంలో గాంధీ, నెహ్రూ లాంటి చాలా మంది నాయకులు మానవాళి సంస్కరణకు అనేక విశిష్ట రచనలు చేశారు. కాలక్రమేణా వచ్చిన మార్పులతో ఇప్పుడిప్పుడే విదేశాల్లోను, మనదేశంలో కూడా చాలా చోట్ల శిక్షాకాలంలో ఖైదీలతో పనిచేయిస్తూ ఉపాధి కూడా కల్పిస్తూ సరైన మార్గంలో నడిచే విధంగా కొత్త ఆలోచన చేస్తుండడం ఆహ్వానించదగ్గ పరిణామం. కొన్ని చోట్ల చిన్న చిన్న కుటుంబ తగాదాలు, ఆర్థిక నేరాలకు పాల్పడ్డవారిని కూడా కరుడుగట్టిన నేరస్తుల మధ్య ఉంచి అగౌరవంగా చూడడం, కొన్ని సందర్భాల్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, జైల్లో మరుగుదొడ్లు కడిగించడం లాంటి పనులు చేయిస్తూ వారు మానసికంగా కృంగిపోయేలా చేస్తున్నారు. క్షణికావేశంలో నేరంచేసి పశ్చాత్తాపానికి కూడా అవకాశం లేక జైలుశిక్ష అనుభవిస్తున్నవారి మానసిక వేదన ఆత్మహత్యా సదృశ్యం. నేరస్వభావంతోనే నేరంచేసినా వారి దుష్ప్రవర్తన జైలుశిక్షా కాలంలో మానసిక పరివర్తన చెంది మంచిగా మారాలనేది భారతీయశిక్షాస్మృతిలో అంతర్లీనంగా ఉన్న సందేశం. బయట తప్పించుకు తిరుగుతున్న వారంతా క్లీన్ ఇమేజ్‌తో మంచివారని, జైల్లో ఉండేవాళ్లంతా కరుడుగట్టిన నేరస్తులని భావించే వీలులేదు. ఇదంతా ఒకఎత్తయితే తమకు నచ్చని వ్యక్తులమీద కేసులు బనాయించి జైలుశిక్ష వేయించాలనే సంస్కృతితో అనేకమంతి జైలుపాలవుతున్నారు. అన్యాక్రాంతంగా కేసులు పెట్టడం కూడా ప్రత్యక్షంగా కనపడని నేర ప్రవృత్తే. కానీ దానికి శిక్షలేదు. సామాన్యులకైతే జైల్లో సౌకర్యాల లేమితో నరకం చూపిస్తారు. న్యాయవాదుల ఖర్చు భరించలేక, బెయిలురాక సుదీర్ఘకాలం జైల్లోనే మగ్గుతున్న వారు కొందరైతే జడ్జీల కొరతతో పనిఒత్తిడితో, విచారణలో రుజువులు దొరకక న్యాయస్థానాల్లో వాయిదాలుపడుతూ జైల్లోనేగడుపుతున్నవారు కొందరు. సత్వర న్యాయం లేదా సత్వర శిక్ష అమలు జరిగితే జైళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. నాసిరకపు తిండి, అపరిశుభ్ర పరిసరాలతో మూకుమ్మడిగా రోగాలబారినపడుతున్నారు. ఇటీవల లక్నో జైల్లో ఏకంగా60మందికి పైగా ఎయిడ్స్ బారినపడడం దేనికి సంకేతం. హత్యలు, మానభంగాలు, ఉగ్రవాద చర్యలకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులద్వారా సత్వరశిక్షలు అమలుజరగాలి. కేంద్రన్యాయ శాఖ, కోర్టులు, మేధావులు ఈ దిశగా ఆలోచించి కేసునుబట్టి విచారణకు గరిష్ట కాలపరిమితి నిర్ణయించాలి. సుదీర్ఘకాలపు శిక్షలు మనిషిజీవితకాలాన్ని హరించివేసినట్లే. కాలయాపన నేర తీవ్రత కూడా హెచ్చుతగ్గుతులకు కారణమవుతుంది. స్టేషన్‌లోనే పరిష్కరింపబడే కేసులు రిమాండు దాకా రాకుంటే జైళ్లకు కొంత వెసులుబాటు కలుగుతుంది. ప్రభుత్వ పర్యవేక్షణలో ఖైదీలకు ఊరికేవెట్టిచాకిరీకాకుండా ఉపాధికల్పన చూపించి, నేరచరితులను సంస్కరించే సంస్కరణాలయాలుగా జైళ్లు మారాలి. •

# వన్యప్రాణి సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణ

మోటె చిరంజీవి

మానవులు, ఇతర జీవరాశులతో కలసి ఏర్పడే సహజ ప్రపంచమే ప్రకృతి. మనం ప్రగతి సాధిస్తే మొదటగా నష్టం వాటిల్లేది వన్యప్రాణులకే. వన్యప్రాణులు ప్రకృతితో స్నేహంగా ఉంటాయి. వన్యప్రాణులు ప్రకృతిలో భాగమై జీవావరణ, జీవ వైవిధ్య సంరక్షణలో కీలకపాత్ర వహిస్తాయి. భూగోళంపై వన్యప్రాణులు మానవ జీవనానికి ఆర్థికంగా, వాణిజ్యపరంగా, విజ్ఞానపరంగా, వ్యవసాయ పరంగా, సాంస్కృతికపరంగా దోహదపడుతూ ప్రకృతికి సౌందర్యాన్నిస్తాయి. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని మార్చి 3వ తేదీన అంటే రేపు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటారు. వన్య ప్రాణులను రక్షించడం ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం వారి లక్ష్యం మన సహజ ప్రపంచం అందం, ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం, దానిని రక్షించడానికి, సంరక్షించడానికి మార్గాలను అన్వేషించే కార్యక్రమాలను చేస్తారు. డిసెంబరు 2013లో అంతరించిపోతున్న జంతుజాలం, వృక్షజాతులలో అంతర్జాతీయ వాణిజ్యంపై ఒప్పందంపై సంతకాలు చేసిన 40 సంవత్సరాల తరువాత, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచంలోని వన్యప్రాణులు, మొక్కలు, వాటిని రక్షించడం ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి ఒక రోజును రూపొందించాలని నిర్ణయించింది. వారు దానిని ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా పిలవాలని నిర్ణయించుకున్నారు. దానినే మనం మార్చి 3వ తేదీని ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా జరుపుకుంటున్నాం. భూమి, ఆకాశం, నీటిలో ఉన్న ఎన్నోరకాల వన్యప్రాణులు మన చుట్టూ జీవిస్తున్నాయి. అనేక కారణాల రీత్యా వైవిధ్యమైన వన్యప్రాణులు రోజురోజుకు అంతరించిపోతూ వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం జరుగుతుంది. మాంసం కోసం వేట, పర్యావరణ మార్పులు అడవులు అంతరించిపోవడం, మానవజాతి ఆహారం, ఆక్రమణకు గురికావడం, సెల్‌ఫోన్ టవర్స్ రేడియేషన్ వలన అంతరించిపోవడం జరుగుతున్నాయి. అదే విధంగా అభివృద్ధిపేరుతో జరుగుతున్న పట్టణీకరణ, పారిశ్రామీకరణ వలన అడవులు అంతరించిపోవడంతో వన్యప్రాణుల ఆవాసాలకు, వాటి ఆహారానికి తీవ్రముప్పు ఏర్పడుతుంది. ప్రపంచ భూభాగం పరిమాణంలో 2.4 శాతం ఆక్రమించిన భారతదేశం జీవవైవిధ్యంలో 8శాతం ఆవాసంగా ఉంది. అడగకుండానే అన్నీ ఇచ్చే పర్యావరణానికి మనం విఘాతం కలిగిస్తున్నాం. అడవుల నరికి వేత, కాలుష్యం వన్యప్రాణుల జీవనానికి అడ్డంకిగా మారాయి. వన్యప్రాణులు సుభిక్షంగా ఉండాలంటే వనాలు కళకళలాడాలి. కానీ, నేడు వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూకాలుష్యం, సముద్ర, ఉష్ణ, వ్యర్థ, రేడియో ధార్మికత కాలుష్యం, పట్టణీకరణ కారణంగా జీవరాశులకు ఆవాస యోగ్యం లేక



నశించిపోతున్నాయి. దురదృష్టవశాత్తు, మైనింగ్, వ్యవసాయం, నిర్మాణం వంటి అనేక మానవ కార్యకలాపాలు నిరంతరం వన్యప్రాణులను ప్రమాదంలో పడేస్తున్నాయి. మనం చాలా చెట్లను నరికివేస్తున్నాము. చాలా భూమిని క్లియర్ చేస్తున్నాము, అనేక రహదారులను నిర్మిస్తున్నాము. తద్వారా లక్షలాది జాతుల సహజ ఆవాసాలను నాశనం చేస్తున్నాం. ప్రపంచంలోని జీవవైవిధ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాం. రాబోయే 50 సంవత్సరాలలో అన్ని జాతులలో దాదాపు నాలుగింట ఒక వంతు అంతరించేపోయే ప్రమాదం ఉంది. వాటి అదృశ్యం మనలను, మానవులను కూడా ప్రమాదంలో పడేస్తోంది. 2024లో తీసుకున్న థీమ్ ప్రజలు, గ్రహాలను కనెక్ట్ చేయడం, వన్యప్రాణి సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణను అన్వేషించడం అనే అంశాన్ని తీసుకోవడం జరిగింది. డిజిటల్ పరిరక్షణ సాంకేతిక సేవలు, వన్యప్రాణుల సంరక్షణ, స్థిరమైన, చట్టబద్ధమైన వ్యప్రాణుల వాణిజ్యం, మానవ వన్యప్రాణుల సహజీవనాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఇందులో వివరిస్తారు. ప్రపంచంలో డిజిటల్ విప్లవం అనేక కొత్త పుంతలు తొక్కుతుంది. మెరుగైన కనెక్టివిటీ, ఇంటర్నెట్ సదుపాయం మన ప్రపంచ జనాభాలో 66 శాతం జనాభాకు చేరువైనప్పటికీ, మన ప్రపంచ జనాభాలో దాదాపు 2.7 బిలియన్ల మంది ప్రజలు ఇప్పటికీ ఆన్‌లైన్‌లో లేరు. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు, ల్యాండ్ లాక్డ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో సగటున 36 శాతం జనాభా మాత్రమే ఆన్‌లైన్‌లో ఉన్నారు. మహిళలు, యువకులు ఇంటర్నెట్ యాక్సెస్ ఉద్యోగానికి సిద్ధంగా వున్నారు. సాంకేతిక ఆవిష్కరణ పరిశోధన, కమ్యూనికేషన్, ట్రాకింగ్, డిఎన్ఏ విశ్లేషణ, వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన అనేక ఇతర అంశాలను సులభతరం చేసి అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. 2030 నాటికి పూర్తి చేయాలని ఉద్దేశంతో దీనిని ప్రవేశ పెడుతున్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం 2024 అనేది డిజిటల్ వన్యప్రాణుల సంరక్షణలో మన భాగస్వామ్య స్థిరమైన భవిష్యత్తు కోసం రాబోయే అవకాశాలపై కళ, ప్రెజెంటేషన్లు, సంభాషణల ద్వారా తరతరాల మార్పిడి, యువత సాధికారత కోసం ఒక వేదికనిలుపనుంది. 2024 ఇప్పుడు ఏ డిజిటల్ ఆవిష్కరణలు అందుబాటులో ఉన్నాయి, మనం ఏ ఖండన వ్యత్యాసాలను ఎదుర్కొంటున్నాము, ప్రజలందరు డిజిటల్ కనెక్టివిటీ ఎలా అభివృద్ధి పర్చుకోవాలో అవగాహన కార్యక్రమాల ద్వారా తెలపడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం, ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం వన్యప్రాణుల సంరక్షణ నిర్దిష్ట అంశంపై దృష్టిసారించే విభిన్న థీమ్‌ను కలిగి ఉంటుంది. 2024 థీమ్‌ను చూస్తే 'ప్రజలు, గ్రహాలను కనెక్ట్ చేయడం, వన్యప్రాణి సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణలను అన్వేషించడం' వన్యప్రాణుల సంరక్షణ ప్రయత్నాలలో డిజిటల్ ఇన్నోవేషన్‌పోషించే కీలకపాత్రను థీమ్ హైలెట్ చేస్తుంది. వన్యప్రాణులపై మన అవగాహనను పెంపొందించడానికి, వాటి జనాభాను పర్యవేక్షించడానికి, అంతరించిపోతున్న జాతులు, వాటి ఆవాసాలను రక్షించడానికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి సాంకేతికను ఉపయోగించుకోవడం ప్రాముఖ్యతను ఇది హైలెట్ చేస్తుంది. •

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## సందేశ్‌ఖాలీ ఘటనలపై
# ఇండియా కూటమి మాట్లాడదేం?

### ఇక్కడ నిందితుడికి మద్దతిస్తున్న తృణమూల్ కాంగ్రెస్
### వికసిత్‌భారత్‌లో జార్ఖండ్ అభివృద్ధికి కట్టుబడిన ఎన్డీయే
### రెండు రాష్ట్రాల ప్రచారంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 1:** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌కు సమయం దగ్గరపడుతున్నకొద్దీ అధికార బిజెపి తన ప్రచారాన్ని ముమ్మరంచేసింది. మూడోసారి కూడా ఎన్డీయే ప్రభుత్వం పాలన పగ్గాలుచేపట్టే ధీమాతో ఉన్న ఎన్డీయే కూటమి నాయకులకు ప్రధాని మోడీ మరింతభరోసా ఇస్తున్నారు. అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతోపాటు విపక్షాలపై విరుచుకుపడుతున్నారు. రోజురోజుకూ కొత్తకొత్త విమర్శలతో ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే ప్రసంగాలతో ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. శుక్రవారం పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని సందేశ్ కాలీ ఘటనను ప్రస్తావిస్తూ మమతా బెనర్జీపై ధ్వజమెత్తారు. సందేశ్‌ఖాలీ మహిళల ఆందోళనను నిర్లక్ష్యంచేసిన తృణమూల్ కాంగ్రెస్‌పై యావత్‌దేశం ఆగ్రహంగా ఉందనిప్రధానిమోడీ అన్నారు. ఈ కేసునుంచి నిందితుడిని కాపాడేందుకు ఆపార్టీ విశ్వప్రయత్నాలు చేసిందని దుయ్యబట్టారు. ఈప్రాంత సోదరీమణులపై టిఎంసినేత పాల్పడిన అఘాయిత్యాలను చూసి యావత్‌దేశం ఆగ్రహించింది. ఈ ఘటన సిగ్గుచేటు. ఇలాంటి దారుణాలను చూసి సంఘసంస్కర్త రాజారామ్మోహన్‌రాయ్ ఆత్మఘోషించి ఉంటుందని ఈకేసులోప్రధాన నిందితుడిగా ఉన్న ఆ నేత షేక్‌షాజహాన్ అన్ని హద్దులు దాటాడని అయినా రెండునెలలపాటు అరెస్టుచేయలేదని అన్నాడు. ఆతడిని కేసునుంచి కాపాడేందుకు తృణమూల్ తీవ్రంగా ప్రయత్నించిందని మోడీ దుయ్యబట్టారు. విపక్షాల ఇండియా కూటమిపైనా ప్రధాని విమర్శలు గుప్పించారు. సందేశ్‌ఖాలీ దారుణాలపై ప్రతిపక్షాల కూటమి మౌనంగా ఉండటం సిగ్గుచేటని అవినీతిపరులకు అండగా ఉండటం బుజ్జగింపు రాజకీయాలే వారికి ప్రథమ ప్రాధాన్యం అని ధ్వజమెత్తారు. బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థలు పనిచేయకుండా టిఎంసి ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ప్రధాని మండిపడ్డారు. వారి రాజకీయాలకారణంగా పేదప్రజల అవస్థలు పడుతున్నారని అన్నారు. అవినీతినేతలకు వ్యతిరేకంగా తాను పోరాడుతున్నందు వల్లనే టిఎంసి తనపై ఆగ్రహంగా ఉందన్నారు. అధికారం నుంచి వారికి వీడ్కోలు పలికేందుకు కౌంట్‌డౌన్ మొదలయిందని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తృణమూల్ ఓటమి ఖాయమని ప్రధాని అన్నారు. సందేశ్‌కాలీ ఘటనలపై ఇండియా కూటమి ఎందుకు స్పందించడంలేదని ఆయన ప్రశ్నించారు. ఇండియా కూటమి మహిళలపై దాడులపరంగా మౌనం ఎందుకు వహించిందని ఆయన మండిపడ్డారు. బెంగాల్‌లో టిఎంసి మాత, భూమి, ప్రజలు నినాదాన్నే జపిస్తోందని, అలాంటి సందేశ్‌ఖాలీ మహిళల విషయంలో ఏంచేసిందని మోడీ పేర్కొన్నారు.

అదేవిధంగా జార్ఖండ్‌పర్యటనలో మోడీ సుమారు 37 వేలకోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందని ప్రధాని నరేంద్రమోడీ చెపుతూ భారత ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థికవ్యవస్థల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. గత క్వార్టర్‌లో భారత్ ఏకంగా 8.4 శాతం వృద్ధిసాధించిందని తాజా గణాంకాలను ప్రధాని ప్రస్తావించారు. జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో ప్రధాని మాట్లాడుతూ వికసిత్‌భారత్ లక్ష్యాల దిశగా వేగవంతమైన వృద్ధిని సాధిస్తూ భారత్ దూసుకువెళుతోందన్నారు. గత పదేళ్లుగా జార్ఖండ్ అభివృద్ధికి కృషిచేస్తున్నామని, గిరిజనులు, పేదలు యువత మహిళల సాధికారత కోసం పనిచేస్తున్నామని వివరించారు. 2047 నాటికి భారత్‌ను వికసిత్‌భారత్‌గా మలిచేందుకు కృషిచేస్తున్నామన్నారు. వికసిత్‌భారత్‌లో జార్ఖండ్‌ను అభివృద్ధిచెందిన రాష్ట్రంగా తయారు చేయడం కూడా కీలకభాగమేనన్నారు. జార్ఖండ్ పురోభివృద్ధికి తాము అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు.

# శరద్‌పవార్ విందురాజకీయం!
### షిండే, ఫడ్నవిస్, అజిత్‌ను లంచ్‌కు ఆహ్వానం



**ముంబయి, మార్చి 1:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజకీయ కురువృద్ధుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు, కేంద్ర మాజీ మంత్రి శరద్‌పవార్ వేసే రాజకీయ అడుగులు ముందస్తుగా అంచనావేయడం చాలా కష్టం. ఈ క్రమంలోనే తన రాజకీయ ప్రత్యర్థులకు శరద్ పవార్ లంచ్‌కు ఆహ్వానించడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, బిజెపి నేత, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, తన సోదరుడి కుమారుడు మరో డిప్యూటీ సిఎం, ఇటీవల ఎన్సీపిని చీల్చిన అజిత్‌పవార్‌లను భోజనానికి పిలవడం మహారాష్ట్రరాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది. ఇటీవల ఎన్సీపి పార్టీ చీలిపోవడం, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ శరద్‌పవార్ వేసిన ఈ పాచిక దేనికి సంకేతం అనేది తలలు పండిన రాజకీయ విశ్లేషకులకు సైతం అంతు చిక్కడం లేదు. ఇండియా కూటమిలో ఉన్న శరద్ పవార్, ఎన్డీఏ కూటమికి చెందిన షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్‌పవార్‌లను లంచ్‌కు పిలవడం ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకుంది. మార్చి 2నపుణె జిల్లాలోని బారామతిలోని తన నివాసంలో జరిగే భోజన కార్యక్రమానికి రావాలని శరద్‌పవార్ ముగ్గురికి ఆహ్వానం పంపారు.

## బంగ్లాదేశ్‌లో ఘోర అగ్నిప్రమాదం..
# 44 మంది సజీవదహనం, 40మందికిపైగా గాయాలు



**ఢాకా, మార్చి 1:** బంగ్లాదేశ్‌లో గురువారం అర్ధరాత్రి ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. రాజధాని ఢాకాలోని ఓ మాల్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదంలో కనీసం 44 మంది మృతి చెందారు. మరో 40 మందికి పైగా గాయపడ్డారు. ప్రమాదం నుంచి మరో 75 మందిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. గ్యాస్ సిలిండర్ పేలడం వల్లనే మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ ఆరోగ్య మంత్రి సమంతా లాల్ సేన్ మాట్లాడుతూ, గురువారం అర్ధరాత్రి ఢాకా నగరంలోని ఏడు అంతస్తుల భవనంలో మంటలు చెలరేగినట్లు తెలిపారు. మాల్ నుంచి శుక్రవారం తెల్లవారుజామున మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. కనీసం 43 మంది ప్రాణాలు కోల్పోగా, చికిత్స పొందుతున్న మరో 22 మంది పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువగా ఉన్నట్లు సేన్ వివరించారు. ఘటనా స్థలిలోనే 33 మంది చనిపోయారని, షేక్ హసినా ప్లాస్టిక్ సర్జరీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందుతూ మరో పది మంది చనిపోయారన్నారు. ఢాకా నడిబొడ్డున రద్దీగా ఉండే ప్రముఖ మాల్‌లోని మొదటి అంతస్తు రెస్టారెంట్‌లో తొలుత మంటలు చెలరేగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఇవి పై అంతస్తులకు వ్యాపించడంతో డజన్ల కొద్దీ జనాలు చిక్కుకున్నారని చెప్పారు. ప్రమాదానికి సంబంధించిన విడియో బంగ్లాదేశ్ ఫైర్ సర్వీస్ అండ్ సివిల్ డిఫెన్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎగసిపడుతోన్న మంటల నుంచి తప్పించుకోవడానికి జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు పెడుతుండడం కనిపిస్తోంది. అయితే ఘటనకు కారణం ఏంటో తక్షణమే తెలియరాలేదు. గ్యాస్ సిలిండర్ పేలుడు వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. మాల్‌లో పనిచేసే మహమ్మద్ అల్తాఫ్ అనే ఉద్యోగి, వంటగదిలోని కిటికీ నుంచి దూకి ప్రాణాలు కోల్పోయాడు. కానీ తన సహచరులు ఇద్దరు మంటల్లో కాలిబూడిదయ్యారని ఆవేదన వ్యక్తం చేశాడు. డజన్ల కొద్దీ అగ్నిమాపక యాంత్రాలతో మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. అగ్నిమాపక సిబ్బంది రక్షించిన 75 మందిలో 42 మంది ప్రస్తుతం స్పృహలో లేరని అధికారులు పేర్కొన్నారు.

# ఇకపై ఎయిర్‌పోర్టుల్లో కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత విమానాశ్రయాల్లో పనిచేస్తున్న వారికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) కొత్త నిబంధనలు విధించింది. జూన్ 1 నుంచి ఎయిర్‌పోర్టు సిబ్బందిలో కనీసం 25శాతం మంది ర్యాండమ్‌గా రోజూ ఆల్కహాల్ పరీక్షలు చేయించు కోవాల్సి ఉంటుందని డిజిసిఎ పేర్కొంది. ప్రస్తుతం ప్రతిరోజూ 10 శాతం మంది సిబ్బందికి పరీక్షలు చేస్తున్నారు. డిజిసిఎ ప్రకారం, ఏవియేషన్ సిబ్బందిలోని ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్లు, ఇతర సాంకేతికంగా శిక్షణ పొందిన ఉద్యో గులు, ఇంధనం, క్యాటరింగ్ వాహనాలను నడిపే డ్రైవర్లు, పరికరాల ఆపరేటర్లు, ఏరోబ్రిడ్జ్ ఆపరేటర్లు, మార్షలర్లు, ఆప్రాన్ నియంత్రణ,



గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవల సిబ్బంది అలాగే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది ఈ ఆల్కహాల్ పరీక్ష చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ పరీక్షల్లో మొదటిసారి ఆల్కహాలు తీసుకున్నట్లు నిర్ధారణ అయితే వారిని విధుల కు దూరంగా ఉంచడంతో పాటు వారి లైసెన్స్‌ను మూడు నెలల పాటు సస్పెండ్ చేస్తారు. ఆల్కహాలు పరీక్ష లో పాల్గొనడానికి నిరాకరించినా లేదా విమానాశ్రయం ప్రాంగణం నుంచి బయటకు వెళ్లడం ద్వారా తప్పించుకోవడానికి ప్రయ త్నించినా ఇదే శిక్షను అమలు చేస్తారు. నిబంధనలను రెండవసారి ఉల్లంఘిస్తే, సంబంధిత సిబ్బందికి డిజిసిఎ జారీ చేసిన లైసెన్స్ ఒక సంవత్సరం పాటు సస్పెండ్ అవుతుందని నిబంధనలు పేర్కొన్నాయి. ఇక పైలట్‌లు, క్యాబిన్ సిబ్బందికి ప్రీ-ఫ్లైట్ ఆల్కహాల్ పరీక్షలు డిజిసిఎ నియమాల మరొక సెట్ ప్రకారం సంబంధిత విమాన యాన సంస్థలు నిర్వహిస్తాయి.

## యుపిలో మరో ప్రశ్నపత్రం లీక్..ప్రియాంక గాంధీ ఫైర్

**న్యూఢిల్లీ, మార్చి 1:** ఉత్తరప్రదేశ్‌లో పరీక్షల పేపర్ లీకేజీ ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై తీవ్ర దుమారం రేగగా ఆ పరీక్షల్ని యుపి సర్కార్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఉత్తరప్రదేశ్ 12వ తరగతి బోర్డుకు సంబంధించిన గణితం, బయాలజీ ప్రశ్నపత్రాలు పరీక్ష మొదలైన గంట తర్వాత వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేసినట్లు వచ్చిన వార్తలు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన రేపుతున్నాయి. ఈ ఘటన వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. మరోసారి పేపర్ లీకైంది ఎందుకని? బిజెపి పాలనలో ఉద్యోగ పరీక్షల నుంచి బోర్డు పరీక్షల వరకు దాదాపు ప్రతి పేపరు లీక్ అవుతోంది అని ఎక్స్ వేదికగా ప్రియాంక దుయ్యబట్టారు. పిల్లలు తమ భవిష్యత్తును నిర్మించుకొనే క్రమంలో ఎదుర్కొనే మొదటి ఛాలెంజ్ ఈ బోర్డు పరీక్షలేనన్న ప్రియాంక ఇక్కడే వారికి ఇంత ద్రోహం జరిగితే ఇక వాళ్లేం చేస్తారు? అని ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న పరీక్షల మాఫియా ప్రభుత్వంలో ఉన్న కొందరు అవినీతిపరుల్ని బిజెపి కాపాడుతోందని దుయ్యమట్టారు. పిల్లలు మంచి చదువులు చదవడం ద్వారా వారి భవిష్యత్తు బాగుపడటం బిజెపి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా పేపర్ లీకేజీ



ఘటనపై సంబంధిత అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫతేపూర్ సిక్రీలో కేసు నమోదైంది. ఈ ఘటనపై ఫతేపూర్ సిక్రీ రాజహౌలీలోని అతర్‌సింగ్ ఇంటర్ కాలేజీ ప్రిన్సిపాల్, అదే సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఆయన కుమారుడితో పాటు పలువురి పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆల్ ప్రిన్సిపల్స్ ఆగ్రా అనే వాట్సప్ గ్రూప్‌లో ఈ ప్రశ్న పత్రాలను ప్రిన్సిపాల్ కుమారుడే పోస్ట్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## లోక్‌సభ ఎన్నికల్లో శివరాజ్‌సింగ్‌చౌహాన్ విదిశ నుంచి బరిలోకి

**భోపాల్, మార్చి 1:** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను విదిశ నుంచి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దించేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. ఇక మధ్యప్రదేశ్ నుంచి పార్టీ ప్రముఖ నేతలు జ్యోతిరాదిత్య సింధియా, విడి శర్మలను వరుసగా గుణ, ఖజరహో నుంచి పోటీలో నిలిపేందుకు పార్టీ సన్నాహాలు చేపట్టింది. శివరాజ్‌సింగ్ చౌహాన్ 2023 వరకూ 15 యేళ్లపాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి పార్టీని అధికారంలోకి తీసుకవచ్చినా సిఎంగా నాలుగోసారి శివరాజ్‌కు బిజెపి అగ్రనాయకత్వం అవకాశం ఇవ్వలేదు. సిఎం స్థానంలో చౌహాన్ స్థానంలో మోహన్‌యాదవ్ వైపు మొగ్గు చూపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన గురువారం రాత్రి జరిగిన బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో 100 మంది లోక్‌సభ అభ్యర్థులతో కూడిన తొలి జాబితాకు ఆమోద ముద్ర వేశారు. ఇక ఈ జాబితా ప్రకారం.. ప్రధాని మోడీ వారణాసి నుంచి కేంద్ర హోంమంత్రి గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లక్నో నుంచి పోటీ చేయనున్నారు. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో స్వల్ప తేడాతో పార్టీ ఓడిపోయిన స్థానాలకూ ఈ జాబితాలో అభ్యర్థుల పేర్లను వెల్లడించనున్నారు.

## కాంగ్రెస్ దిగ్గజ నేత అజీజ్ ఖురేషి కన్నుమూత



**భోపాల్,మార్చి 1:** కాంగ్రెస్ సీనియర్ నేత అజీజ్ ఖురేషి శుక్రవారం సుదీర్ఘ అస్వస్థతతో భోపాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. ఉత్తరప్రదేశ్, మిజోరాం గవర్నర్‌గా కూడా గతంలో ఆయన పనిచేశారు. ఖురేష్ కన్నుమూసిన వార్త తెలియగానే మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఖరేషి మృతికి కాంగ్రెస్ పార్టీనేతలతో పాటు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. అజీజ్ ఖురేషి 1941 ఏప్రిల్ 24న భోపాల్‌లో జన్మించారు. 1973లో మధ్యప్రదేశ్ క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. 1984లో మధ్యప్రదేశ్‌లోని సాత్నా లోక్‌సభ నియోజకవర్గం, నుంచి ఎంపీగా గెలుపొందారు. ఉత్తరాఖండ్, మిజోరం, ఉత్తరప్రదేశ్ (అడిషనల్ చార్జ్) గవర్నర్‌గా కూడా ఆయన సేవలందించారు. 2020 జనవరి 24న అప్పటి కమలానాథ్ ప్రభుత్వం ఖరేషిని మధ్యప్రదేశ్ ఉర్దూ అకాడమీకి అధ్యక్షునిగా నియమించింది.

## చట్టసభ సభ్యుల శరీరాల్లో 'చిప్' పెట్టలేం
### పిటిషనర్‌కు సుప్రీం మందలింపు



**న్యూఢిల్లీ, మార్చి 1:** సుపరిపాలనలో భాగంగా ఎంపీలు, ఎమ్మెల్యేలను ఎల్లవేళలా పర్యవేక్షించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చట్టసభ సభ్యులకు గోప్యతా హక్కు కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తు చేసిన సుప్రీం ధర్మాసనం, 24 గంటలూ కదలికలను పర్యవేక్షించేందుకు వారి శరీరంలో 'చిప్'ను పెట్టాలా? అని ప్రశ్నించింది. ఇటువంటి అంశాలతో కోర్ట సమయం వృథా చేసినందుకు రూ.5 లక్షల జరిమానాతో సిద్ధంగా ఉండాలని పిటిషనర్‌ను హెచ్చరించింది. 'మీరు వాదించి, మేం మీతో ఏకీభవించకపోతే మీ నుంచి రూ.5 లక్షలు రికవరీ చేయాల్సి వస్తుంది. ఇది మా అధికారం గురించి కాదు. ఇది ప్రజా సమయం. ముఖ్యమైనవి అనేక అంశాలున్నాయి. మీరు ఏం వాదిస్తున్నారో అర్థమైందా? ఎంపీలు, ఎమ్మెల్యేలను 24 గంటలూ పర్యవేక్షించాలని కోరుతున్నారు. తప్పించుకొనే దోషులకు మాత్రమే ఇలా చేస్తారు. ఇది గోప్యతా హక్కు కిందకు వస్తుంది. ఎన్నికైన పార్లమెంటు సభ్యులందర్నీ డిజిటల్‌గా పర్యవేక్షించేందుకు వారి శరీరాల్లో చిప్ పెట్టలేం' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఎంపీలు, ఎమ్మెల్యేలను గమనించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ ఢిల్లీకి చెందిన సురేందర్‌నాథ్ కుంద్రా సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం పరిశీలించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా సేవకులని, కానీ వాళ్లు పాలకుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని ధర్మాసనం దృష్టికి పిటిషనర్ తీసుకెళ్లారు. జోక్యం చేసుకున్న ధర్మాసనం, అందరు ఎంపీలపై ఉమ్మడి అభియోగం మోపలేరని పేర్కొంది. ఇలాంటి అంశాలతో రావడం కోర్టు సమయాన్ని వృథా చేయడమేనంటూ పిటిషనర్‌ను తీవ్రంగా మందలించింది. పిటిషనర్ అంగీకరించడంతో ఎటువంటి జరిమానా విధించని న్యాయస్థానం సున్నితంగా హెచ్చరిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది.

# శిక్ష నిలుపుదల కుదరదు..
### ఆశారాం పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, మార్చి 1:** అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామీజీ ఆశారాం పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. తన ఆరోగ్యం క్షీణిస్తున్న కారణంగా శిక్షను నిలిపివేయాలని కోరుతూ అతడు చేసిన అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఆశారాం పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, మహారాష్ట్రలో పోలీసు కస్టడీలో చికిత్స తీసుకునేందుకు అనుమతించాలని అతడి తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ, ఈ విషయంపైనా రాజస్థాన్ హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. దీనిపై విచారణ జరపాలని ఉన్నత న్యాయస్థానాన్ని ఆదేశించింది. జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో 16యేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ఆశారాంను 2013ను పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి పోలీసు కస్టడీలో ఉండగా, 2018లో పోక్సో కోర్టు అతడికి జీవితఖైదు విధించింది. సూరత్‌లోని ఆశ్రమంలో మరో మహిళపై అత్యాచారానికి పాల్పడిన కేసులోనూ అతడికి యావజ్జీవ శిక్షపడింది. గతంలో ఆశారాం బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

## లక్షద్వీప్‌లో భారత్ నౌకాదళ స్థావరం



**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్ సరికొత్త నౌకాదళ స్థావరాన్ని వచ్చే వారం ప్రారంభించనుంది. దీనికి 'ఐఎన్ఎస్ జటాయు'గా పేరు పెట్టారు. దీంతో హిందూ మహా సముద్రంపై నిఘా మరింత పెంచే అవకాశం లభించనుంది. లక్షద్వీప్‌లోని మినికాయ్ ద్వీపంపై ఏర్పాటు చేసిన ఈ స్థావరంలో తొలుత తక్కువ మంది అధికారులు, సిబ్బంది ఉంటారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో దీనిని అతిపెద్ద నౌకాదళ స్థావరాల్లో ఒకటిగా అభివృద్ధిచేస్తామని పేర్కొన్నాయి. విమాన వాహక నౌకలైన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై కమాండర్స్ కాన్ఫరెన్స్ ప్లాన్ జరగనుంది. ఈ రెండు భారీ నౌకలు కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొననుండడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగానే జటాయును కూడా ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇప్పటికే తూర్పున అండమాన్-నికోబార్ ద్వీపాల్లో ఉన్న ఐఎన్ఎస్ బాజ్ స్థావరం మాదిరిగా పశ్చిమాన జటాయు సేవలు అందించనుంది. ఐఎన్ఎస్ జటాయు మాల్దీవుల్లోని ద్వీపాలకు దాదాపు 50 మైళ్ల దూరంలో ఉంటుంది. హిందూ మహా సముద్రంలో సైనిక, వాణిజ్య నౌకల కదలికలను పరిశీలించడానికి భారత్‌కు అవకాశం లభిస్తుంది. మరోవైపు ఎంహెచ్-60 హెలికాప్టర్లను కూడా వచ్చేవారం దళంలోకి చేర్చుకోనున్నారు. గోవాలో నిర్మించిన నౌకాదళ కళాశాలను కూడా ఈ సందర్భంగా ప్రారంభించే అవకాశం ఉంది. జటాయు స్థావరానికి సమీపంలోనే నౌకాదళం ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యను మోహరించి ఉంచే అవకాశాలున్నాయి. కమాండర్స్ కాన్ఫరెన్స్ సందర్భంగా నేవీకి చెందిన యుద్ధ విమానాలు ఒక ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌పై నుంచి టేకాఫ్ అయి మరో దానిపై ల్యాండింగ్ కావడం వంటి హైటెంపో ఆపరేషన్లను నిర్వహించనుంది. జలాంతర్గాములు, మరికొన్ని యుద్ధ నౌకలు కూడా ఈ సందర్భంగా క్యారియర్ గ్రూప్ కార్యకలాపాల్లో పాలుపంచుకోనున్నాయి.

## టుబాకో కంపెనీపై ఆదాయపు పన్ను దాడులు
# ఆ పోష్ కార్ల విలువే రూ. 60 కోట్లు!



**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇన్‌కమ్ టాక్స్ దాడులనగానే.. నగదు లేదంటే నగలు లేకంటే కీలక పత్రాలు బయటపడుతుండటం చూస్తుంటాం. కానీ, ఖరీదైన కార్లు.. అందునా కోట్లు విలువ చేసే పోష్ కార్లు బయటపడడం ఎప్పుడైనా చూశామా?.. తాజాగా ఓ టొబాకో కంపెనీపై జరిగిన ఐటి దాడుల్లో ఇదే వెలుగుచూసింది. అధికారుల దాడుల్లో అత్యంత ఖరీదైన కార్లు పట్టుబడ్డాయి. తమ దాడుల్లో కనిపించిన ఖరీదైన కార్లను చూసిన ఐటి అధికారులు ఆశ్చర్యపోయారు. శుక్రవారం ఐటి అధికారుల బృందం.. కాన్పూర్‌కు చెందిన ఓ టొబాకో కంపెనీపై దాడులు చేసింది. ఢిల్లీలోని ఆ కంపెనీ యజమాని నివాసంలో కూడా సోదాలు జరి పారు. ఈ సోదాల్లో వారికి ఆశ్చర్యపరిచే రీతిలో అత్యంత ఖరీదైన.. రోల్స్ రాయస్ ఫాంటమ్, మెక్‌లారెన్, లంబోర్ఘిని, ఫెరారీ కార్లు పట్టు బడ్డాయి. వాటి విలువ సుమారు రూ. 60 కోట్లు ఉండనుందని ఐటి అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదాయపు పన్ను బృం దం అనేక ముఖ్యమైన డాక్యు మెంట్లు, ల్యాప్‌టాప్‌లతోపాటు కంపెనీ యజమాని ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకుంది. నోట్ల కట్టలతో ఉన్న పలు బ్యాగులతో సుమారు రూ. 4.5 కోట్ల నగదును ఐటి అధికారులు జప్తు చేశారు.

కాన్పూర్‌కు చెందిన బన్సిధర్ టొబాకో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఐటి అధికారులు గురువారం సాయంత్రం నుంచే సోదాలు చేస్తున్నారు. ఈ కంపెనీతో సంబంధాలు ఉన్న ఐదు రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ఏకకాలంలో 15 నుంచి 20 మంది ఐటి అధికారుల బృందాలు సోదాలు నిర్వహించాయి. పలు పరిశ్రమలకు పొగాకు సంబంధిత సరుకు ఎగుమతి చేసే ఈ కంపెనీ.. భారీ ఎత్తున టాక్స్‌లు, జీఎస్టీ ఎగవేతకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కంపెనీ యజమాని అయిన పారిశ్రామికవేత్త కెకె మిశ్రా (అలియాస్ మున్నా మిశ్రా)కు సంబంధించిన ప్రాపర్టీ వివరాలు.. పలువురితో చేసిన ఆర్థిక లావాదేవీలపై ఐటి అధికారులు విచారణ చేస్తున్నారు.

బన్సిధర్ టుబాకో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.. తమకు యేడాదికి రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్ల టర్నోవర్ మాత్రమే వస్తుందని చెబుతోంది. కానీ, ఆ కంపెనీ అసలు టర్నోవర్ రూ. 100 కోట్ల నుంచి 150 కోట్ల వరకు ఉంటుందని ఐటి భావిస్తోంది. ఐటి అధికారుల దాడుల్లో లభ్యమైన పలు ఖరీదైన కార్లతో పోజులు ఇచ్చిన కెకె మిశ్రా కుమారుడు శివంమిశ్రా ఫొటోలు వెలుగులోకి వచ్చాయి. శివంమిశ్రా బాలీవుడ్ హీరో హృతిక్‌రోషన్ సినిమాలోని 'కహో నా ప్యార్ హై' అనే పాటలోని ఉన్న వేషధారణతో ఉండటం గమనార్హం. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. శుక్రవారం కూడా ఐటి దాడులు కొనసాగుతున్నాయి.

# గాజా ఘటనపై ప్రపంచ దేశాల ఆగ్రహం!

**జెరూసలేం, మార్చి 1:** గాజా నగరంలో మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న వారిపై ఇజ్రాయెల్ దాడిచేయడాన్ని ప్రపంచ దేశాలు తప్పుబట్టాయి. ఈ దాడి కారణంగా ఒక్కసారిగా ప్రజలు ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీయడంతో జరిగిన తొక్కిసలాటలోనూ కొందరు చనిపోయారు. చాలా అంశాల్లో ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఉన్న దేశాలు కూడా ఈ ఘటనపై ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేశాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దీనిపై స్పందించారు. ఇలాంటి ఘటనలు కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలను మరింత జఠిలం చేస్తాయన్నారు. అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ దీనిపై అదనపు సమాచారం పంపించాలని తాము కోరినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు బాధ్యులు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ 'ఆహారం కోసం వచ్చిన ప్రజలపై కాల్పులు జరపడాన్ని ఏ మాత్రం సమర్థించుకోలేరు' అని అన్నారు. పెద్ద ఎత్తున పాలస్తీనా వాసులు ఆహార కొరత, అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. అంతర్జాతీయ చట్టాలకు ఇజ్రాయెల్ కట్టుబడి ఉండడంతో పాటు సాయం ట్రక్కులను వెళ్లనీయాలన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానియేల్ మేక్రాన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, పౌరులను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకుందని మండిపడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. టెల్‌అవీవ్ చర్య ఏ మాత్రం ఆమో దయోగ్యం కాదని ఐక్య రాజ్య సమితి సమాఖ్య పేర్కొంది. ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెర్రస్ ఇజ్రాయెల్ చర్యను ఖండించారు. గాజా వాసులకు తక్షణమే సాయం అందించాలని ఆయన ప్రతినిధి తెలిపారు. అక్కడ దాదాపు వారం రోజుల నుంచి తమ సిబ్బంది పనిచేయలేకపోతున్నారన్నారు. తుర్కియే ప్రభుత్వం స్పందిస్తూ, మానవత్వంపై పాల్పడ్డ నేరంగా దీనిని అభివర్ణించింది. 'ఇజ్రాయెల్ ఉద్దేశపూ ర్వకంగానే అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొంది' అని ఆ దేశ విదేశాంగశాఖ పేర్కొంది. టెల్‌అవీవ్‌తో ఉన్న ఆయుధ కొనుగోలు ఒప్పందాలను సస్పెండ్ చేస్తున్నట్లు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ప్రకటించారు. గాజాలో చర్యలను నరమేధంగా అభివర్ణించారు. 'ఆహారం అడిగిన 100 మందిని మీరు చంపారు నెతన్యాహు'అని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

# 'అనంత' తెలుగుదేశంలో ఆగని అలకలు, అసంతృప్తులు

## టిడిపి టికెట్ల ప్రకటనపై భగ్గుమంటున్న తెలుగు తమ్ముళ్లు

## పెనుకొండ, మడకశిర అభ్యర్థిత్వాలు మార్చాలని ఒత్తిడి

## శింగనమలలో సహకరించమంటున్న నేతలు

**అనంతపురం, మార్చి 1 ప్రభాతవార్త బ్యూరో** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున బరిలో దిగనున్న అభ్యర్థులను ప్రకటించిన తర్వాత ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో తెలుగుతమ్ముళ్ల అసంతృప్తులు వీడటం లేదు. నేతలు అలకపాన్పులు కొనసాగుతుంటే వారి మద్దతు దారులు అనుచరులు వివిధ రూపాల్లో అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇతర ముఖ్య నేతలు స్వయంగా బుజ్జగించినా టిడిపి నేతల్లో అసంతృప్తులు వీడక పోవడం ఒక ఎత్తైతే. వారి మద్దతు దారులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ప్రధానంగా ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో పెనుకొండ, మడకశిర, శింగనమల నియోజకవర్గాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. పెనుకొండ, మడకశిర శాసనసభ స్థానాల్లో ఇప్పుడు ప్రకటించిన అభ్యర్థులను మార్చాలని కూడా పార్టీ అధిష్టానంపై ఒత్తిడి కొనసాగుతోంద. వీళ్లని కొనసాగిస్తే ఎన్నికల్లో చేసేదేమీ లేదని తెలుగు తమ్ముళ్ల హెచ్చరికలు కూడా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి పెనుకొండ శాసనసభ స్థానాని న్న ఆశించారు. అదే స్థానాన్ని టిడిపి నాయకురాలు సవిత ఆదేశించారు. చాలా కాలం ను ంచి పెనుకొండ టిడిపి టికెట్ కోసం ఇటు బికె.పార్తసారధి, అటు సవిత నువ్వానేనా అన్న రీతిలో తెలుగుదేశం పార్టీ తరుపున పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేశారు. ఇద్దరికి భూ తగాదాలు కొనసాగుతూ వచ్చాయి. ఈ నేపథ్యంలో పెనుకొండ టికెట్టు సవితకు ఇస్తున్నట్లు పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ నేపథ్యంలో పెనుకొండలో పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. టిడిపి ప్లెక్సీలను, జెండాలను బికె మద్దతు దారులు కాల్చి వేశారు. ప్రస్తుం బికె.పార్థసారధి విజయవాడలోనే ఉండిపోయారు. బికె.పార్థసారధికి ఎంపిటికెట్ ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం యోచిస్తున్నప్పటికీ ఎ మ్మెల్యే టికెట్‌కావాలని బికె.ఆశీస్తున్నారు. ఆ మేరకు పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నాడు. ఇదే సమయంలో పెనుకొండలోని బికె.పార్థసారధి నివాసం వద్ద, గత నాలుగైదు రోజుల నుంచి బికె మద్దతు దారులు, అనుచారుల సమావే అవుతూ ఎమ్మెల్యే టికెట్ బికె.పార్థసారధికి ఇవ్వాల్సిందేనంటు నినాదాలు చేస్తున్నారు. బికెకి టికెట్ ఇవ్వాల్సిందేనంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో మడకశిర నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గాల మ ధ్య గ్రూపులు కొనసాగుతూ వచ్చాయి. పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న రీతిలో గ్రూపు తాగాదాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో టిడిపి టికెట్‌ను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి పార్టీ అధిష్టానానికి ప్రతిపాదించారు. ఆ మేరకు ఒతిళ్లు కూడా దిగి వచ్చాయి. అయితే పార్టీ అధిష్టాన వర్గం మ డకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్‌కు టికెట్ కేటాయించింది. మొదటి నుంచి మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఎంతో కష్ట పడటంతోపాటు ఆర్థికంగా నష్టపోయానని, తాము ప్రతిపాదించిన వారికి టికెట్టు ఇవ్వకపోతే ఎలా అంటే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తీవ్ర అసంతృప్తితో ఉత న్నట్లు తెలుస్తోంది. గత రెండు మూడు రోజులుగా మడకశిర టిడిపి అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కు కేటాయించడాన్ని ఎమ్మెల్సీ గుండుడమల తిప్పేస్వామి మద్దతుదారులైన పలువురు నాయకులు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. రోజు ఎవరో ఒకరు రాజీనామా చేయడం అక్కడ చర్చనీయాంశంగామారింది. ఇదే విధంగా శింగనమలలో కూడా తయారైంది. శింగనమల నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణి, టిడిపి శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడుల మధ్య గ్రూఇపు తగాదాలు కొనసాగుతతూ వచ్చాయి. వారు వేర్వేరు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో బండారు శ్రావణిశ్రీ టిడిపి తరువాత ఓడిపోయింది. ఆ తర్వాత శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతూ వచ్చాంది. పార్టీలోకి కాలుపుకోకపో శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలను తప్పించి ద్విసభ్య కమిటీ పేరుతో ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలను పార్టీ అధిష్టాన వర్గం నియమించింది. ఈ నియామకం తర్వాత బండారు శ్రావణి వర్గం, ద్విసభ్య కమిటీ సభ్యులు రైల్వేరుగా మొదటి రోజు వరకు పాలక పన్నీరు కార్యక్రమం . రాబోయే ఎన్నిల్లో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్య క్షులు ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ ప్రయత్నం చేశారన్నారు.



శ్రీకాళహస్తి ఆలయ దృశ్యం

# ముగిసిన ధర్మకర్తల మండలి పదవీ కాలం

**శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి పదవి కాలం రెండేళ్ళు శుక్రవారంతో ముగిసింది.పార్టీలో ఎంతో కాలంగా ఉన్న అంజూరు తారక శ్రీనివాసులుకు పార్టీ అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత అవకాశం కల్పించారు. 2022మార్చి 1 మహాశివరాత్రి పర్వదినాన గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేసారు. తరువాత చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసు లును ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి సభ్యులచేత ఎన్నుకోబడింపజేసారు.

**అభివృద్ధి పనుల్లో పరుగులు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిని మొదట ప్రభుత్వం జిల్లాకు చెందిన సత్యవేడు నియోజకవర్గంలోని ఓ సామాజిక వర్గానికి అవకాశం కల్పించారు.అయితే స్థానికంగా ఉన్న ఒకే ఒక పదవుల అవకాశాన్ని ఇతర ప్రాంతాల వారికి ఇవ్వటంను స్థానిక శాసనసభ్యుడుబియ్యపు మదుసూధనరెడ్డి అంగీకరించలేదు.దాంతో ప్రభుత్వంలో పోరాడి కొత్త జివోను తీసుకొచ్చారు. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు నడచుకున్నారు. ఎంఎల్‌ఏ కనుసన్నల్లోనే పరిపాలన సాగించారు. ఆయన ఆదేశాలను శిరోధార్యంగా ఆచరించారు. ముఖ్యంగా రెండే ళ్ళలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. ముఖ్యం గా గిరిప్రద క్షిణలో సుమారు 23కోట్లతో 18కిలో మీటర్ల వరకు సిమెంటు రోడ్డును నిర్మించి పరిసరాలకు ప్రత్యేకతను కల్పించారు. అలాగే భరద్వాజసదన్‌లో రూ. 125కోట్లలో నిర్మించిన సత్రాలను ప్రారంభిం చుటకు అవసరమైన రోడ్లను నిర్మించారు. ఇక శ్రీకాళహస్తి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుటకు సంబంధించి స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణ పనులను మొదటి విడతలో రూ.,7కోట్లతో రెండవ విడతలో ప్రస్తుతం రూ.4.5కోట్లతో శ్రీకారం చుట్టారు. ఇక చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో శివాలయాలను ఆధునీకరించటంలో ఆయన చూపిన చొరవ ఎంత చెప్పినా తక్కువే.పట్టణ నడిబొడ్డులోని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణాన్ని అలాగే ఆలయాన్ని పునరుద్దరించుటకు రూ.7కోట్లతో చేపట్టారు. గంగమ్మ ఆలయ పునర్నిర్మాణంతో పాటు ముత్యాలమ్మ గుడి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంను నిరుపేదలకు ఉపయోగ పడేలా చేసారు.ఇక పట్టణంలో కొత్త వెలుగుల కోసం రూ.1.45కోట్లతో విద్యుద్దీకరణ చేపట్టడంలో కృషి చేసారు.

**అడుగడుగునా అవస్థలే:** అయితేఎన్నో అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టుటకు కృషి చేసిన ధర్మకర్తల మండలి చైర్మెన్ గతంలో ఇక్కడ పని చేసిన ఇఓల హయాంలో ప్రతి నెలా సమావేశాలు జరుపుకొనుటక తిప్పలు పడ్డారు.కానీ జరుపుకోలేకపోయారు. అభివృద్ధి ఆధ్యాత్మికతపై ఎంతో పట్టు ఉన్నా ఆచరణలో అధికారులు సిబ్బంది సహకరించలేదని చెప్పవచ్చు.ఆయన ఆలోచనల్ని స్వతంత్రంగా అమలుచేసే పరిస్తితి లేకుండా పోయింది. చివరకు సమావేశాలను ఏర్పాటు చేయమని రాతమూలకంగా కోరినా అధికారులు పట్టించుకోలేదంటే అధికారంలో ఉన్నా కూడా అధికారులను వెనుక అతీతమైన శక్తి నడిపించిందని చెప్పవచ్చు.

# భోళాశంకరుని బ్రహ్మోత్సవాలు: ఊరంతా సంబరాలు

**శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా ధార్మిక క్షేత్రంగా విరాలజిల్లుతుంది. ఇందులో దక్షిణ కైలాసంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నాడు. 'భోళాశంకరునికి ఏటా మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ ఉత్సవాలకు ఊరంతా సంబరాలు' జరుపుకొనుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.పట్టణంలోనూ చుట్టుపక్కల గ్రామాల్లో ముస్తాబులే ముస్తాబులన్నట్లు మారింది.ప్రతి ఏడాది దేవాదాయశాఖ నుంచి బడ్జెట్ ఆమోదం పొంది శివరాత్రి పనులు నిర్వహించే వారు.ఈ సారి అలాంటి బడ్జెట్ ఆమోదం లేకుండా పనులు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించటం గమనించదగ్గ విషయం.పట్టణంలోని మూల మూలల్లోనూ, అనుబంధ ఆలయాల్లో విద్యుత్ దీపాల సంబరాలు కల్పిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటికే నాలుగుమాడావీధుల్లో శివయ్య సంబరాలకు సిద్దమయ్యాయి.



**ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాలు:** శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబౌతుంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు.ఇప్పటికే నెల రోజుల నుంచి ఆలయం లోపల విద్యుత్ దీపాలంకరణలకు ప్రాధాన్యతతో ముస్తాబులు చేసారు. ఆలయం అంతా రంగు రంగుల ముగ్గులు వేసారు. ఇక విద్యుత్ దీపాలంకరణలో చూడటానికి వేయి కళ్ళు చాలవన్నట్లు మారింది. ఆలయంలో ఎటు చూసినా ముస్తాబులే ముస్తాబులు అన్నట్లు మారింది. ఇక బిక్షాల గాలిగోపురానికి అమర్చిన 'ఓం నమ:శివాయ'అనే నూయాన్ లైటింగ్ ఇటు తేరువీధి, అటు బజారువీధులను పాల వెలుగుల్లా మార్చేసింది. కృష్ణారెడ్డి మండపం వద్ద బస్సులు దిగే భక్తులకు ఆలయం ఎక్కడో మార్గదర్శక సూచకంగా ఉంది.ఇక ప్రతి విద్యుత్ వెలుగు పై కాషాయం అకర్షణీయంగా మారింది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి విద్యుత్ అలంకరణలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఊరంతా పండగ అన్నట్లుమారింది.ఆలయం నుంచి ఇటు కుమారస్వామి కొండ వరకు స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెనలపై నాలుగుమాడావీదుల్లో విద్యుత్ తోరణాలు పట్టణానికి ప్రత్యేకంగా ఉన్నాయి.

**ప్రత్యేకలైటింగ్‌కు రూ.1.45కోట్లు మంజూరు:** శ్రీకాళహస్తీశ్వరాలయం నాలుగుమాడావీధుల్లో ప్రత్యేకంగా ఆలయం ప్రాధాన్యత కల్పిస్తూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. గత ఏడాది రూ.విద్యుత్‌శాఖ అధికారులు 14కోట్లతో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయగా వాటికి రూ.1.45కోట్లతో కొత్త విద్యుత్ దీపాలను అమర్చారు. స్థంభాలపై క్షేత్ర ప్రాధాన్యతను కల్పిస్తూ త్రిశూలం,నంది,పాము, సాలెపురుగు, ఏనుగులను రూపకల్పన చేసారు.వీటి అమలుకు దేవాదాయశాఖ నుంచి అనుమతి కోసం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ విభాగం ఎఇ

## - గుంటూరులో ఎసిబి దాడి



**గుంటూరు, మార్చి1, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్ వద్ద లంచం తీసుకుంటూ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ శివరామకృష్ణ ఎసిబి వలలో చిక్కుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. రవికిశోర్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ వద్ద నుంచి రూ,1,68,000 లంచం తీసుకుంటూ శివరామకృష్ణ ఎసిబికి చిక్కారు.. రూ.42 లక్షల పనుల బిల్లులకు ఎంబుక్స్ ప్రిపేర్ చేయటానికి భారీ మొత్తంతో నగదు డిమాండ్ చేశాడు.. దీంతో ఎసిబి అదికారులను బాధితుడు ఆశ్రయించారు జిల్లా పరిషత్‌కార్యాలయ ప్రాంగణంలో రూ,1,68,000 లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు.

# దేశాభివృద్ధిలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర కీలకం

## ఎఎన్‌యు ఉపకులపతి ఆచార్య రాజశేఖర్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 1,ప్రభాతవార్త :** వర్సిటీలోని సోషియాలజీ మరియు సోషల్‌వర్క్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు వర్సిటీ డైక్‌మెన్ ఆడిటోరియంలో శుక్రవారం ప్రారంభమైంది.ప్రారంభ సదస్సుకు వర్సిటీ సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి, సదస్సు డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ ్వర్లు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా హాజరైన వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ సోషియాలజీ,సోషల్ వర్క్ విద్యార్థులు,పరిశోధకులు,ప్రజలకు సేవ చేయడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు ఏరా ్పటుచేసి దానినే కెరీర్‌గా ఎంచుకోవాలన్నారు.ఏపి విభిన్న ప్రతిభావంతులు,సీనియర్ సిటిజన్ అసిస్టెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఏ.కుమార రాజా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా స ్వచ్ఛంద సంస్థలు నిలిచాయన్నారు.విభిన్న ప్రతిభావంతులు మానసిక స్థైర్యం కోల్పోయిన వారికి సేవలు అందించడం కేవలం ఎన్జీవోలకు మాత్రమే సాధ్యమని తెలిపారు.నేటి సమాజంలో యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రక్షించడంలో ప్రముఖపాత్ర స్వచ్ఛంద సంస్థలదే అన్నారు.తమిళనాడు కోయంబత్తూర్ భారతీయార్ వర్సిటీకి చెందిన ఆచార్య సి.వేంకటాచలం కీలక ఉపన్యాసం అందించారు.సమాజాన్ని పట్టి పీడిస్తున ్న బాల కార్మిక వ్యవస్థ,పేదరికం,నిరక్షరాస్యత రూపుమాపడానికి ఎన్జీవోలు సేవలు అందించడం అభినందనీయమని చెప్పారు.దేశంలో బాల కార్మిక వ్యవస్థ పేదరికానికి సూచి కాదన్నారు.వృద్ధులు,స్త్రీ శిశు సంక్షేమం,మహిళా సాధికారత,భద్రతలో ఎన్జీవోలు అందిస్తున్న కృషి ఘనమైందని అభివర్ణించారు.కార్యక్రమంలో వర్సిటీ అధ్యాపకులు ఆచార్య మధుబాబు,ఆచార్య అశోక్‌కుమార్,డాక్టర్ సోమశేఖర్,డాక్టర్ దివ్యతేజోమూర్తి డాక్టర్ రాజకుమార్,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్

# అవధాన ప్రక్రియకు స్వర్ణయుగం

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు

**ఇంద్రకీలాద్రి, మార్చి 1, ప్రభాత'వార్త' :** అవధానం, పద్యాలు తెలుగు జాతికి అత్యంత ఖ్యాతిని ఆర్జించిపెట్టగా, దేవాలయాలు ఈ అధునాతన కాలంలో సౌందర్యలహరి మహాశతావధానం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవధాన ప్రక్రియకు స్వర్ణయుగ ప్రాముఖ్యతను కొనసాగించడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి యు దుర్గాప్రసాదరావు అన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, విజయవాడ వారి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గత 4 రోజులుగా అలరిస్తున్న శ్రీ దుర్గా సౌందర్యలహరి మహాశతావధానం శుక్రవారం 5వ రోజు విజయోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ యు దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ పవిత్ర కృష్ణమ్మ ప్రవాహం, కనకదుర్గమ్మ పాదస్పర్శతో పునీతమైన విజయవాడలో అవధాన ప్రాముఖ్యతను కొనసాగించే రీతిలో అవధాన శిక్షణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక అవధాన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంకల్పించాలని అభిలషించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి వారి శివతాండవ గానం చేయాలని జస్టిస్ దుర్గాప్రసాదరావు కోరగా అవధాని జనరంజకంగా గానం చేసి శ్రోతల హర్షధ్వానాలందుకున్నారు.




ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మకు ఘనసత్కారం చేసి దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**- విజయవంతంగా ముగింపు:** గత 4 రోజులుగా అవధాన సహస్రఫణి, బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ సమక్షంలో 126 మంది పృశ్చకులతో ఏకకాలంలో వారడిగిన ప్రశ్నల పరంపరకు ఆశువుగా ఒకరి తర్వాత ఒకరికి సమాధానాలిస్తూ సాగుతున్న మహాశతావధానం కార్యక్రమంలోశుక్రవారం నాడు పృశ్చకులను ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు సత్కరించారు. ఈ సందర్భంగా ఈఓ చైర్మన్‌లు ప్రసంగిస్తూ ఇంతమంది పండితుల ఆశీర్వాదాలతో విజయవాడ నగరప్రజలు సుఖసంతోషాలతో కొనసాగాలన్నారు. శ్రీ కనకదుర్గమ్మవారి వైభవం, కీర్తిమహిమలు ఈ కార్యక్రమంతో ద్విగుణీకృతమైనాయన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ ప్రసంగిస్తూ అమ్మవారి ఆలయం నుండి నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముప్పైకి పైగా ఆశువులు, 10 దత్తపదులు, 10 వర్ణనలు, 10 సమస్యలతో సాగిన ఈ మహాశతావధానంతో విజయవాడ సాంస్కృతిక రాజధాని అనే నానుడిని మరోసారి తేటతెల్లమయిందని, ఇంతటి విశిష్ట కార్యక్రమం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వమునకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. దుర్గమ్మ వారి ఆలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జన్మధన్యం అయిందని అన్నారు. ఈ సందర ్భంగా అవధాని వారికి ఘనంగా సత్కారం జరిగిం. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు, దేవస్థానం ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణపై బహిరంగ చర్చకు సిద్ధం అంటూ మాజీ ఎమ్మెల్యేల సవాల్

## - రామవరంలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు

## - ప్రస్తుతం సద్దుమణిగిన రాజకీయ వివాదం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 1, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో హై టెన్షన్ నెలకొంది. గత వారం రోజులుగా అనపర్తిలో అధికార ప్రతిపక్ష పార్టీల తాజా మాజీ ఎమ్మెల్యేల మధ్య రాజకీయ సవాళ్ల ప్రతి సవాళ్లతో మారుమ్రోగుతోంది. శుక్రవారం ఉదయం అనపర్తిలో టెన్షన్ వాతావరణం ఏర్పడింది. సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, టీడీపీ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిల మధ్య సవాళ్ల నేపథ్యంలో రామవరంలో రామకృష్ణారెడ్డి ఇంటి వద్ద, అనపర్తిలో వైసిపి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇళ్ళ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇద్దరిని ఇళ్ల నుంచి బయటకు రానీయకుండా పోలీస్ ఫికెట్ ఏర్పాటు చేశారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, వైసిపి ఎమ్మెల్యే సత్తి హాస్పిటల్ వద్ద కెల్లి పాంప్లెట్స్ పంచుతూ అవినీతి ఆరోపణలపై చర్చికి సిద్ధమంటూ సవాల్ విసిరారు. హాస్పిటల్ వద్ద సత్తి అవినీతిపై నినాదాలు కూడా చేశారు. దీనిపై ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తాను ఇంటి దగ్గర లేనప్పుడు కాదు టైం చెప్పి వస్తే నీ సంగతి తేలుస్తాను అంటూ సూర్యనారాయణ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. దీనిపై రామకృష్ణారెడ్డి ప్రతి స్పందిస్తూ మార్చి ఒకటో తారీకు 11గంటలకు ఇంటికి వస్తాను అని ప్రతి సవాల్ విసిరారు. దీనితో వైసిపి టిడిపి మధ్య రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అనపర్తిలో టెన్షన్‌గా మారింది. ఇటు పోలీసులు అటు రాజకీయ వర్గాల్లో ఆందోళన కొనసాగింది. రామకృష్ణారెడ్డి నివాసం రామవరంలో ఇంటి వద్ద పోలీసులు వలయం సిద్ధంగా ఉంటే ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తన ఇంటి వద్ద జన సమీకరణకు సిద్ధమయ్యారు. ఇరువర్గాలను బయటకు రాకుండా డీఎస్పీ అంబికా ప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ అధికారుల హెచ్చరికలను లెక్క చేయకుండా రామవరంలో తన ఇంటి నుంచి అనపర్తికి బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని పోలీసులు చుట్టుముట్టి నిలిపివేశారు. వారు పోలీసులు తీరుకు నిరసనగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తన ఇంటి ఎదుట రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. తనను అనపర్తి వెళ్లేందుకు అనుమతించాలని పోలీసులను కోరినప్పటికీ అనుమతించకపోవడంతో ముందుకు వెళ్లడానికి రామకృష్ణారెడ్డి ప్రయత్నించారు. దీంతో పోలీసులు రామకృష్ణారెడ్డి చుట్టుముట్టి అరెస్టు చేశారు. పోలీస్ జీప్‌లో ఎక్కించుకుని తీసుకెళ్తుంటే టిడిపి నాయకులు అడ్డుకున్నారు. రామకృష్ణారెడ్డి కొవ్వూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి జవహర్ రామకృష్ణారెడ్డిని అడ్డుకోవడానికి తీవ్రంగా ఖండిస్తూ ఎక్కడికి తీసుకెళ్తున్నారు అంటూ పోలీసులను నిలదీశారు.మరోవైపు అనపర్తిలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి నేను సిద్ధంగా ఉన్నాను మీ ఆరోపణకు సరైన సమాధానం చెప్తాను. హెలికాప్టర్లో వస్తావో కార్లు వస్తావు రా అంటూ సవాలు విసిరారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్ని మభ్య పెట్టాలని రామకృష్ణారెడ్డి చూస్తున్నారని అన్నారు. తనపై చేసిన ఆరోపణలు అన్నింటికి సమాధానం చెప్తానని ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. అనపర్తి నియోజకవర్గంలో అన్నింటిలోనూ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని అవన్నీ నిరూపిస్తానని, అందుకే బహిరంగ చర్చకు వెళ్తుంటే పోలీసులు చేత నిర్బంధించారని రామకృష్ణారెడ్డి ఆరోపిస్తున్నారు. మూడేళ్ల క్రితం కూడా ఇదే తరహాలో వీరిద్దరి మధ్య హోరాహోరిగా సవాళ్ల ప్రతి సవాళ్ల చేసుకుని బిక్కవోలులోని గణపతి ఆలయంలో ప్రమాణాలకు సిద్ధమయ్యారు. తిరిగి ఈ రోజు మళ్లీ అటువంటి పరిస్థితి అనపర్తిలో ఉత్కంఠ భరితంగా సాగింది.

# ఇళ్ల పేరుతో పేదలను అప్పులపాలుచేసిన సిఎం జగన్

## - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, మార్చి 1, ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం, పేదలే దేవుళ్ళు అంటూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు రాజకీయాల్లో పెను మార్పులు, సంస్కరణలు తీసుకువచ్చారని, నేడు వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో కొత్త రికార్డు సృష్టిస్తూ పేదల్ని అప్పులపాల్జేశారని, పేదలు మరింత నిరుపేదలుగా మార్చివేసిన ఈప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పితీరాల్సిందేనని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ్మ, రాష్ట్ర టిడిపి గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, అంగన్‌వాడీ ద్వాక్రా సాధికార ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె రాజ్యలక్ష్మి ్మ, జిల్లా అధికార ప్రతినిధులు [illegible] వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ఎస్‌టి సెల్ అధ్యక్షులు మొగిలి శ్రీనివాసరావు, అనుమంచిపల్లి మాజీ సర్పంచ్ యానాల గోపీచంద్, నూజివీడు పార్టీ పరిశీలకులు గింజుపల్లి రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి డేవిడ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు సంకా వెంకట్రావు, సంకా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఏడాదికి 5 లక్షల వంతున మొత్తం 25 లక్షల ఇండ్లు నిర్మించి ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి మాటతప్పి, మడెం తిప్పి తన వైఖరిని తానే నిరూపించుకున్నారని విమర్శించారు. గృహాలు నిర్మించుకోపోతే పట్టాలు రద్దుచేస్తామని బెదిరించి బ్యాంకుల ద్వారా పేదల చేత బలవంతంగా అప్పులు చేయించారని ఆరోపించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు మాజీమంత్రి నెట్టెం రఘురామ్, పక్కన బిసి మహిళానేత, కౌన్సిలర్ రామలక్ష్మి, రాష్ట్ర నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, పార్టీ నేతలు

# ఎఫ్25ప్రో ఆవిష్కరించిన ఒప్పో

**విజయవాడ, మార్చి 1, ప్రభాత'వార్త' :** ఎఫ్ 25 ప్రో 5జి స్మార్ట్ ఫోన్‌ను భారతమార్కెట్లో అందుబాటులోకి తెచ్చినట్లు ఒప్పో ఇండియా సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త లావా రెడ్ కలర్‌లో 128 జిబి, 256 జిబి సదుపాయంతోపాటు 4కె వీడియో రికార్డింగ్‌తో 64 ఎంపి వెనుక ట్రిపుల్ కెమేరా సెటప్, 6.7 అంగుళాల సరిహద్దులేని అమోఎల్ఇడి డిస్‌ప్లే, వేగంగా చార్జింగ్ బ్యాటరీతో ఐపి 6.5 రేటింగ్‌ను కలిగి వుదన్నారు.

# వివేకా హత్యకేసులో సునీత ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పగలరా?

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** వివేకానందరెడ్డి హత్యకేసులో జగన్‌రెడ్డి చెల్లెలు సునీతారెడ్డి అడిగిన ప్రశ్నలకు జగన్‌రెడ్డి సమాధానాలు చెప్పగలరా? అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.. 2019 మార్చి 14 అర్ధరాత్రి బాబాయిని హత్యచేసిందెవరో జగన్‌కు తెలుసు అని సునీత మీడియా సమావేశం పెట్టి చెప్పారన్నారు.. చెల్లెలు సునీత ప్రశ్నలకు సమాధానం చెపే ్ప ధైర్యం జగన్‌కు ఉందా? అని ప్రశ్నించారు.. జగన్‌కు ఓటెయ్యద్దు, ఘోరంగా ఓడించండి అని సునీత ప్రెస్‌మీట్ పెట్టి చెప్పటం ఇంతకంటే సిగ్గుమాలిన చర్య మరొకటి ఉంటుందా? అని అన్నారు.

గతంలో మేం వివేకా హత్య గురించి అనేక ప్రశ్నలడిగామని, సమాధానాలు చెప్పలేదన్నారు.. ఇపుడు మీ చెల్లెలు సునీతకైనా సమాధానాలు చెప్పండి అని అన్నారు. బాబాయి హంతకులు మీకు ముందే తెలుసని కుండబద్ధలు కొట్టినట్టు సునీత చెప్పిందన్నారు.. గతంలో వివేకా హత్య కేసు సిబిఐ ఎంక్వయిరీ కావాలని గవర్నర్‌ను అడిగింది మీరు కాదా? అని అన్నారు.

### కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో..

# ఏ అసెంబ్లీ స్థానం నుంచైనా పోటీకి సిద్ధమా?

## కెటిఆర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్



హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : బీఆర్ఎస్ హయాంలో అవినీతిపై జరిగిన చర్చ సందర్భంగా భవిష్యత్తులో శిక్ష తప్పదేమో అన్న భయంతో కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరే స్థాయి కేటీఆర్‌కు లేదని వ్యాఖ్యానించారు. శుక్రవారం మంత్రి పొన్నం తెలంగాణ సచివాలయం మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ కేటీఆర్ సిరిసిల్ల శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఏ ఎమ్మెల్యేపై అయినా పోటీకి సిద్ధమా ? అని సవాల్ విసిరారు. పూర్తి అవినీతిమయంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు 40, 50 పిల్లర్లు ఉన్న దగ్గర రెండు పిల్లర్లు కుంగి పోతే నష్టమేంటని కేటీఆర్ అంటున్నాడనీ, మన ఇల్లులో రెండు పిల్లర్లు కుంగిపోతే నష్టం లేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ రూపకర్త ఏ ఇంజినీర్ అనేది బీఆర్ఎస్ నేతలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. నీళ్ల వదిలి ప్రాజెక్టు కొట్టుకుపోకుండా కాపాడుకున్నామనీ, ఏ ఇంటి యజమాని కూడా ఇల్లు కూలిపోవాలని అనుకోడనీ, నీళ్ల వదిలి ప్రాజెక్టు కొట్టుకుపోకుండా కాపాడుకున్నామని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై డ్యాం సేఫ్టీ అధికారుల సలహా మేరకు ముందుకు వెళతామనీ, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించినప్పుడు బీఆర్ఎస్, బీజేపీలను

**గౌరవెల్లి ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలి : మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డికి విజ్ఞప్తి**

హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని గౌరవెల్లి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అలాగే, రాజీవ్ రహదారి పరిధిలో ఉన్న కొత్తపల్లి హుస్నాబాద్ వరకు రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం సచివాలయంలో ఇద్దరు మంత్రులకు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు.

# 4 నుంచి ఇంటర్ మూల్యాంకనం

## మార్చి 16 నుంచి సబ్జెక్టులతో కలిపి 4 విడతల్లో పూర్తి

### ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై కొనసాగుతున్నాయి. మూడవ రోజైన శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష జరిగింది. నేడు(శనివారం) ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్-2 పరీక్ష కొనసాగనుంది. ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 4 నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 4 నుంచి సంస్కృతంకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం ఈ నెల 16 నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు.

మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. సంస్కృతం జవాబు పత్రాలు సుమారు 7 లక్షలకుపైగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో.. వాటి మూల్యాంకనానికి సమయం పడుతుంది కాబట్టి ప్రతి ఏడాది సంస్కృతం మూల్యాంకనాన్ని మొదట ప్రారంభిస్తారు. ఈ ఏడాది కూడా ఇప్పటికే సంస్కృతంకు సంబంధించిన జవాబు పత్రాలను పోస్టల్ శాఖ ద్వారా సంబంధిత జిల్లాల మూల్యాంకన కేంద్రాలకు చేరవేసినట్టు సమాచారం. నేటి(శనివారం) నుంచి 3 రోజులపాటు డీకోడింగ్ పనులను పూర్తి చేసి ఈ నెల 4 నుంచి మూల్యాకంనాన్ని ప్రారంభించనున్నారు. అయితే సంస్కృతం కాకుండా మిగిలిన సబ్జెక్టులకు సంబంధించిన మూల్యాంకనాన్ని ఈ నెల 16 నుంచి ప్రారంభించనున్నారు. 16 నుంచి ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. మార్చి 20 నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాలు, మార్చి 22 నుంచి కెమిస్ట్రీ, కామర్స్ జవాబు పత్రాలు అలాగే మార్చి 24 నుంచి హిస్టరీ, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనంను నిర్వహించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఏప్రిల్ రెండు వారంలోగా మూల్యాంకన పనులు ముగించుకొని ఆ తరువాత జరిగే ప్రక్రియను పూర్తి చేసి ఏప్రిల్ చివరి వారంలోనే ఇంటర్ ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# బిసి హాస్టళ్లకు మెస్, అద్దె బిల్లులను చెల్లించండి

### మంత్రి పొన్నంకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** బిసి కాలేజీ హాస్టళ్ల మెస్‌బిల్లులు, అద్దె, కరెంట్ బిల్లులు చెల్లించాలని అలాగే విదేశీ విద్యా స్టైఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న అర్హులం దరికీ అందజేలా చూడాలని ఎంపి.ఆర్.కృష్ణయ్య రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈమేరకు శుక్రవారం సెక్రటేరియట్ లోని మంత్రి కార్యాలయంలో తమ ప్రతినిధి బృందంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 10నెలలుగా బిసి హాస్టళ్లలో మెస్‌బిల్లు చెల్లించడం లేదన్నారు, అలాగే ఏడాది నుంచి అద్దెభవనాల్లో ఉన్న హాస్టళ్లకు అద్దెలు, కరెంట్ బిల్లులు ఇవ్వడం లేదని దీంతో అక్కడ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అంతేకాకుండా కూరగాయలు, మాసం, పప్పులు ఇలా నిత్యావసర సరుకుల సప్లై చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు సరఫరా నిలిపివేస్తామని అంటున్నారని దీని మూలంగా హాస్టళ్లు మూసివేసే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో బిసికాలేజీ హాస్టళ్లన్ని అద్దెభవనాల్లోనే నడుస్తున్నాయని భవన యజమానులకు అద్దె చెల్లించకపోవడంతో ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. కావున మంత్రి పొన్నం ప్రభాకర్‌కు దృష్టి సారించి బిల్లులు మంజూరు చేసే విధగా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# భారత్ వాయుసేన శిక్షణ విమానంలో సాంకేతిక లోపం

### తెరుచుకోని హైడ్రాలిక్ వింగ్స్

### బేగంపేట విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్

### పైలట్లుసహా 14 మంది సురక్షితం



బేగంపేట విమానాశ్రయంలో సేఫ్‌గా ల్యాండింగ్ అయిన భారత వాయుసేన విమానం

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 1, ప్రభాతవార్త :** భారత వాయుసేన కు చెందిన విమానం గాల్లో చక్కర్లు కొట్టడం తీవ్ర ఆందోళన కలిగించింది. శుక్రవారం మధ్యాహ్నం సుమారు గం 1.46నిలకు ఇద్దరు పైలట్లు, 12మంది ట్రైనీలు మొత్తం 14మందితో టేకాఫ్ అయిన భారత వాయుసేన శిక్షణ విమానం, టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సాంకేతిక లోపం కారణంగా హైడ్రాలిక్ వీల్స్ క్లోజ్ కావాల్సి ఉంది. బేగంపేట విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన తర్వాత కొద్ది సేపటికి హైడ్రాలిక్ వీల్స్ క్లోజ్ కాకపోవడంతో పైలట్లు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. గగన తల ప్రయాణంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తవచ్చన్న ఆందోళనతో విషయాన్ని ఎయిర్‌పోర్ట్‌లోని ఏటీసీ సెంటరు కు సమాచారం ఇచ్చారు. అయితే ఆ సమయంలో విమానంలో ఫ్యూయల్ నిండుగా ఉంది. విమానం ఒక సారి టేకాఫ్ అయిన తరువాత నిండుగా ఉన్న ఫ్యూయల్‌తో ఆ ఆవెంటనే విమానాన్ని ల్యాండింగ్ చేయడం సురక్షితం కాదు. దీంతో ఫ్యూయల్ ఖర్చు అయ్యే వరకు గాలిలో చక్కర్లు కొట్టాల్సిందిగా ఏటీసీ నుంచి పైలట్లకు ఆదేశాలు అందాయి. దీంతో మూడు గంటల పాటు గాల్లోనే విమానం చక్కర్లు కొట్టింది. ఈ విమానం బేగంపేట నుంచి కొచ్చికి బయలు దేరింది. సాంకేతిక లోపం కారణంగా గాల్లో చక్కర్లు కొట్టారు. ఆ తరువాత ల్యాండింగ్ కు అనుమతి ఇవ్వడంతో గం 4.28నిలకు సురక్షితంగా ల్యాండింగ్ అయింది. దీంతో విమానంలో ఉన్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే విమానం 90శాతం వరకు గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఈ లోపు ఎయిర్ పోర్ట్ అధికారులు బేగంపేట విమానాశ్రయంలో అత్యవసర ఏర్పాట్లు చేసారు. ఏం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధం అయ్యారు. ఫైర్ సర్వీసెస్, అంబులెన్స్, డిజాస్టర్ టీం లను బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు రప్పించారు. దీంతో హైటెన్షన్ నెలకొంది. సీనియర్ పైలట్లు కావడంతో ఎలాంటి క్రాష్ ల్యాండింగ్ లేకుండా సురక్షితంగా విమానాన్ని రన్‌వేపై ల్యాండ్ చేసారు. ఎలాంటి ప్రమాదం లేకుండా విమానం దిగడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పైలట్ శిక్షణ కోసం విమానంలో ఉన్న 14మంది స్టూడెంట్స్ సేఫ్ గా బయట పడ్డారు. ఎయిర్ పోర్ట్‌కు వచ్చిన అంబులెన్స్‌లు, ఫైర్‌సేఫ్టీ వాహనాలు, డిజాస్టర్ టీం తిరిగి వెనక్కి వెళ్లిపోయారు. విమానంలో లోపాలను టెక్నికల్ టీం పరిశీలిస్తుంది. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని మొట్టమొదటి సారి ఇలా జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

**రాంచరణ్, జూనియర్ ఎన్టీఆర్‌లకు అనుమతి నిరాకరణ..**

వాయుసేన విమానం గాలిలో చకర్లు కొడుతుండగా అదే సమయంలో తమ వ్యక్తి గత విమానాలలో సినీ నటులు రాంచరణ్, జూనియర్ ఎన్టీఆర్ వివిధ చోట్లకి వెళ్లాల్సి ఉంది. తన సతీమణి ఉపాసనతో కల్సి రామ్ చరణ్ బెంగుళూరుకు, జూనియర్ ఎన్టీఆర్ జైపూర్‌కు వెళ్లేందుకు అక్కడకు వచ్చారు. గాలిలో చక్కర్లు కొడుతున్న వాయుసేన విమానం సేఫ్‌గా ల్యాండ్ అయిన అనంతరం వారు వెళ్లేందుకు ఎయిర్ పోర్ట్ అధికారులు అనుమతించారు.

# సిఎం రేవంత్‌రెడ్డిపై కెటిఆర్ సవాల్ హాస్యాస్పదం

### ఇకనైనా ఆయనకు జ్ఞానోదయం కావాలి

### ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయమని కెటిఆర్ మాట్లాడే మాటల్లో నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉన్నదని, జ్ఞానోదయంతో మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. దమ్ముంటే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పదవికి రాజీనామా చేసి రావాలని కెటిఆర్ సవాలు విసరడంపై నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది అన్నారు. కెటిఆర్ తీరుతో మెదక్ కూడా గెలిచే అవకాశం ఉండదన్నారు. తుమ్మిడి హెట్టీ వద్ద 160 టిఎంసిల నీరు లభ్యం ఉందని నివేదిక ఉండగా తుమ్మడి హెట్టి నుండి కిందికి దించడానికి మరో నివేదికలో సైతం ఇచ్చారు. 148 మీటర్ల ఎత్తు బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకుంది. ఒక్క లిఫ్ట్‌తో ఎల్లంపల్లికి నీరు చేరేది అన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగడం టెక్నికల్ లోపం అని పేర్కొంటున్నారన్నారు. ఇకనైనా జ్ఞానోదయం చేసుకోవాలని అన్నారు. కెటిఆర్ నిజామాబాద్ లేదా కరీంనగర్ నుండి అయిన పోటీ చేయాలని సవాలు విసిరారు. ఒక్కస్థానం గెలిచే అవకాశం కూడా లేనప్పుడు మాట్లాడే తీరు ఇదేనా, కాంగ్రెస్‌కు ఓటేస్తే పెన్షన్ రాదు, ఇళ్లు రాదు అనే ప్రచారం చేశారు. ఆచరణ సాధ్యం కాని హామీ ఇచ్చారని ప్రచారం చేశారని, నేడు కాంగ్రెస్ హామీలు అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం పోచంపేటకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్‌పార్టీలో చేరగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

# పర్యాటక రంగంలో అగ్రగామిగా తెలంగాణ

### శిల్పారామానికి పూర్వవైభవం తీసుకువస్తాం

### పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. శుక్రవారం గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథం), మాదాపూర్‌లోని శిల్పారామంను మంత్రి జూపల్లి సందర్శించారు. ముందుగా నిథమ్‌లోని అకడమిక్ బ్లాక్‌లోని క్లాస్ రూంలు, హాస్పిటాలిటీ బ్లాక్‌లోని కిచెన్, బేకరీ, ట్రైనీ, రెస్టారెంట్ రూమ్స్, తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి బెంచ్‌పై కూర్చుని విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో పర్యాటక, అతిధ్య రంగానికి ప్రాధాన్యం పెరుగుతోందనీ, దీంతో ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థులు కూడా తమకు అందిస్తున్న ప్రపంచ స్థాయి సౌకర్యాలను, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకుని తెలంగాణ పర్యాటక రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. పర్యాటక రంగంలో టూరిస్ట్ గైడ్‌ల పాత్ర కీలకమనీ, వారు పర్యాటక ప్రాంతాలు, చరిత్ర గురించి పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని గైడ్స్‌కు ఫారెన్ లాంగ్వేజ్ కోర్సులను కూడా నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మంత్రి మాదాపూర్‌లోని శిల్పారామాన్ని సందర్శించి నిర్వహణ, అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో శిల్పారామం నిర్వహణ అస్తవ్యస్థంగా తయారైందనీ, లోతుగా అధ్యయనం చేసి శిల్పారామ ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో పర్యాటక శాఖ, నిథమ్ డైరెక్టర్ కె.నిఖిల, టీఎస్టీడీసీ ఎండి రమేశ్ నాయుడు, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్‌రావు పాల్గొన్నారు.


# నేడు శ్రీపాదరావు జయంతి వేడుకలు

**మంథని, మార్చి 1, ప్రభాతవార్త:** దివంగత స్పీకర్ శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ప్రభుత్వం నేడు అధికారికంగా నిర వ్హించ నున్నది. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సాయంత్రం 5 గంటల నుండి నిర్వహించే జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, ఎంఎన్ ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొంటారు. వీరిని సీనియర్ ఐఏఎస్ అధికారిని శైలజారామయ్యర్, మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానిస్తారు. సాయంత్రం 5 నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, 6 గంటలకు శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలాంకరణ, తరువాత శ్రీపాదరావు స్మారక పురస్కార విజేతలకు సన్మానం, ప్రసంగాలు ఉంటాయి.

# కాళేశ్వరం ప్రాజెక్టుతో ఆర్థిక సంక్షోభంలోకి తెలంగాణ

### మార్చి 10న బహిరంగ చర్చకు సిద్ధమా ?

### బిఆర్ఎస్ నేతలకు టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం సవాల్



**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** ప్రణాళిక లోపం, నాణ్యత పాటించకపోవడం, సరైన డిజైన్ లేని కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల పాలిట గుదిబండగా మారిందని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. కమీషన్ల కక్కుర్తితో మాజీ సీఎం కేసీఆర్ లోపభూయిష్టంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం లోనికి నెట్టి వేశారని విమర్శించారు. శుక్రవారం నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంప్ హౌస్‌ల లోకేషన్ మార్చండి లేకపోతే మునిగిపోతాయని సిడబ్ల్యుసి హెచ్చరించినా పట్టించుకోలేదని ఆరోపించారు. కేసీఆర్ దుర్మార్గమైన పాలనను ఎప్పుడూ చూడలేదనీ, భవిష్యత్తులో కూడా చూడలేమన్నారు. బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డ సందర్శనకు వెళ్లడం అంటే తమ తప్పులను తామే అద్దంలో చూసుకోవడమే అని ఎద్దేవా చేశారు. మూడు పిల్లర్లు కుంగినప్పటికీ మేడిగడ్డ పటిష్టంగా ఉందని చెప్పడం శుద్ధ తప్పన్నారు. మూడు పిల్లర్లే కదా కుంగిపోయింది అని బీఆర్ఎస్ నేతలు వితండవాదం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఫామ్ హౌస్ ప్రయోజనాల కోసమే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేశారని ఆరోపించారు. కాళేశ్వరం తప్పిదాలపై బీఆర్ఎస్ తమతో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో ఈనెల 10న చర్చకు రావాలనీ, స్థలం కూడా బీఆర్ఎస్ నేతలే చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోతే కామధేనువు ఎలా అవుతుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కామధేను కాదు, తెలంగాణ పాలిట గుదిబం అని ధ్వజమెత్తారు. కేసీఆర్ కమీషన్ల కోసం కంట్రాక్టర్ల జేబులు నింపారనీ, దాంతో సాగునీరు, ఇంజనీరింగ్ వ్యవస్థ, నిధుల సంక్షోభానికి గురైందని వ్యాఖ్యానించారు. తన స్వప్రయోజనాల కోసమే కేసీఆర్ ప్రాజెక్టును అక్రమ పద్ధతిలో నిర్మించారనీ, ఇంజనీర్లతో సంబంధం లేకుండా డిజైన్లు మార్చారనీ, వాటికి సైతం కేంద్ర జల సంఘం అనుమతులు తీసుకోలేదన్నారు.

# ఎసిబికి చిక్కిన విద్యుత్ శాఖ అకౌంట్స్ అధికారి



ఎసిబికి చిక్కిన విద్యుత్ శాఖ జూనియర్ అకౌంట్స్ అధికారి విజయసింహారెడ్డి

**హైదరాబాద్ (ఉప్పల్), మార్చి 1, ప్రభాతవార్త :** అర్టిజన్ జీతం చెల్లించేందుకు లంచం డిమాండ్ చేసిన హబ్సిగూడ విద్యుత్ శాఖ అకౌంట్స్ అధికారి ఎసిబి వలలో పడ్డారు. ఎసిబి సిటి రేంజ్ అధికారులు హబ్సిగూడలోని విద్యుత్ కార్యాలయంలో దాడులు నిర్వహించి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. హబ్సిగూడలోని టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ అకౌంట్స్ ఆఫీసర్ సామ విజయసింహారెడ్డి నాచారం ఎడిఇ కార్యాలయంలో పనిచేస్తున్న అర్టిజన్ భరత్ బిల్లు ప్రాసెస్ చేసేందుకు లంచం డిమాండ్ చేశారు. దీంతో అతను ఎసిబి అధికారులను ఆశ్రయించగా ఎసిబి అధికారులు శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో భరత్ నుంచి అకౌంట్స్ అపీసర్ విజయసింహారెడ్డి రూ.35వేలు నగదు తీసుకుంటుడగా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం అతని ఇంటిపై కూడా ఎసిబి అధికారులు దాడులు చేసి సోదాలు చేస్తున్నారు. అతనిని అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు.

# ఇంటర్ పరీక్షల్లో నాలుగు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష జరిగింది. రాష్ట్రంలో నాలుగుమాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు అధికారులు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ పేపర్-1 పరీక్షకు 95.93 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం మొదటి సంవత్సరం వారికి ప్రారంభం కాగా.. గురువారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదలయ్యాయి. శుక్రవారం జరిగిన పరీక్షలకు 5,00,936 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 4,80,542 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 95.93 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

# వరంగల్ బల్దియాలో ముసలం

### మేయర్‌పై తిరుగుబావుట.. స్వపక్ష కార్పొరేటర్ల వ్యతిరేక గళం

### చర్చనీయాంశమైన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, కౌన్సిలర్ల తీరు




**వరంగల్, ప్రభాతవార్త :** గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటీలో ముసలం పుట్టింది. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన మేయర్ గుండు సుధారాణిపై అదే పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే, కౌన్సిలర్లు తిరుగుబావుటకు సిద్ధమయ్యారు. మేయర్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య నెలకొన్న విభేదాలు తారస్థాయికి చేరడం.. వారంత కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి ఇటీవల రహస్య సమావేశమవడం చర్చనీయంశమైంది. వీరు మేయర్, డిప్యూటీ మేయర్‌ను దించేందుకు అంతర్గతంగా వ్యూహ రచన చేసినట్లు తెలిసింది. వీరిపై అవిశ్వాసం పెట్టాలంటే మే 6వ తేదీ వరకు ఆగాలి. కానీ, రెండు నెలల ముందే తిరుగుబావుటా మొదలైంది.

**35 మంది రహస్య సమావేశం..**

మేయర్ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని మొత్తం 66 మంది కార్పొరేటర్లలో సోమవారం 35 మంది కార్పొరేటర్లు వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలో అంతర్గత సమావేశం నిర్వహించారు. వీరిలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీకి చెందిన వారు కూడా ఉన్నారు. ఈ సమావేశం వాడీవెడిగా సాగింది. మేయర్ సొంత పనులు, సొంతం ఆదాయం చూసుకోవడం తప్ప కార్పొరేటర్లను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మేయర్, టౌన్‌ప్లానింగ్, పన్నుల విభాగం అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులపై ఆక్రోశం వెళ్లగక్కారని సమాచారం. ఆమె ఒంటెద్దు పోకడలతో తమకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**అవిశ్వాసం నిజమే..**

ఇటీవల పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డితో రహస్య సమావేశం జరిపారని స్వపక్ష నేతలే బయటపెట్టారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు తమ గోడు వెళ్లబోసుకున్నట్లు తెలిసింది. ఎన్నో కష్టాలకు ఓర్చి బీఆర్ఎస్ కార్యకర్తలు గుండు సుధారాణిని మేయర్‌గా చేశారని ఎమ్మెల్యే ధర్మారెడ్డి తెలిపారు. అలాగే ఇప్పటికే మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆమె పార్టీ మారినా..మారక పోయినా అవిశ్వాసం తీర్మానం పెడుతామని ఎమ్మెల్యే స్పష్టం చేసినట్లు తెలిసింది. మేయర్‌పై అవిశ్వాసం విషయంలో ధర్మారెడ్డి చేసిన వ్యాఖ్యాలు బీఆర్ఎస్‌లో ప్రకంపనాలు సృష్టించాయి.

**'హస్త'గతం కోసమే..**

వరంగల్ బల్దియాలో కాంగ్రెస్ పాగా వేసేందుకు సిద్ధమవుతుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్‌లో బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ క్రమంలో బల్దియాను కాంగ్రెస్ చేజిక్కించేందుకు వ్యూహాలు పన్నుతుంది. ఇటీవల బీఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ చేరగా, మిగతా చాలామంది బీఆర్ఎస్ కార్పొటర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

# బైక్‌ను ఢీ కొట్టిన లారీ

### ఇద్దరు యుపి యువకులు మృతి.. మరొకరికి తీవ్రగాయాలు

**తొగుట, మార్చి 1, ప్రభాతవార్త :** తొగుట మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం బైక్‌ను లారీ ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు తీవ్రగాయాలకు గురయ్యారు. తొగుట ఎస్ఐ బి.లింగం వివరాల మేరకు మల్లన్నసాగర్ కెఎన్ఆర్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన అజయ్‌కుమార్(22), విద్యాసాగర్(22), సచిన్‌కుమార్(19) కలిసి బైక్‌పై తొగుట వెళ్తుండగా మార్గమధ్యంలో తొగుట శివారులోకి రాగానే టిఎస్22టి2299 అనే నంబరు గల లారీ డ్రైవర్ అతివేగంగాబైక్‌ను ఢీ కొట్టినట్లు తెలిపారు. బైక్‌పై వెళ్తున్న యువకులు కింద పడడంతో అజయ్‌కుమార్, విద్యాసాగర్ ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తీ గాయాలకు గురైన సచిన్‌కుమార్‌ను సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదారాబాద్‌కు రెఫర్ చేసినట్లు వివరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 'ఓదెల2' లో తమన్నా జాయిన్

2022లో ఓటిటిలో విడుదలైన ఓదెల రైల్వేస్టేషన్ సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే.. క్రైమ్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈచిత్రానికి సంపత్‌నంది కథ అందించారు.. అశోక్ తేజ దర్శకత్వం వహించారు.. టీం దాని సీక్వెల్ ఓదెల2 టైటిల్‌తో రాబోతోంది.. ఇది కథ, స్పాన్, కాస్టింగ్, ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాల పరంగా మ్యాసివ్‌గా ఉండబోతుంది..యూనివర్సల్ అప్పీల్ ఉన్న ఓదెల2లో తమన్నా భాటియా లీడ్‌రోల్‌లో నటిస్తున్నారు.. తమన్నా తన ఇటీవల ఓటిటిలో వరుస సూపర్‌హిట్స్‌తో దేశవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. సంపత్‌నంది



క్రియేటర్‌గా ఉన్న ఈచిత్రాన్ని అశోక్‌తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్‌నది టీమ్‌వర్ బ్యానర్లపై డి.మధు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం కాశీలో జరిగింది.. రెగ్యులర్ షూటింగ్ కూడ ప్రారంభమైంది... ఓదెల 2 మరింత రూబెడ్‌గా థ్రిల్లింగ్‌గా ఉండబోతోంది.. సీక్వెల్ గ్రామం చుట్టూ కేంద్రీకృతమై , సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్టశక్తుల నుంచి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా ఉండబోతున్నాయి.. టైటిల్ పోస్టర్ చాలా క్రియేటివ్‌గా ఉంది. ఇది మల్లన్న స్వామిగా పూజింజబడే శివుఇన త్రిశూలాన్ని చూపిస్తుంది.. నెంబర్2 త్రిశూలం విభూతి, ఒక బిందీ శివలింగాన్ని చూడగలిగే విధంగా రూపొందించారు.. ఇది ఆధ్యాత్మికంగా కన్పిస్తుంది.. హెబ్బాపటేల్, వశిష్ట ఎన్‌సింహా ముఖ్యతారాగణం. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

# రామోజీ ఫిల్మ్‌సిటీలో '1920 భీమునిపట్నం' పారంభం

కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 1920 భీమునిపట్నం.. అవార్డు చిత్రాల దర్శకుడు నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వ పోలీసు అధికారి పాత్రలో హీరో కంచర్ల



ఉపేంద్ర నటిస్తు న్నారు.. స్వాతంత్ర్య సమరయోధుడి కుమార్తె పాత్రలో హీరోయిన్ అపర్ణాదేవి నటిస్తోంది.. వీరిద్దరిపై కాంగ్రెస్ వలంటీర్ల నేపథ్యంలో తీసిన తొలి సన్నివేశానికి చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు క్లాప్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈ చిత్రంలోని సీతారాం, సుజాత పాత్రల మధ్య నడిచే ప్రేమకకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించనున్నారని అన్నారు.. ఆస్కార్ స్థాయికి తగ్గట్టుగా ఉంటుందన్నారు.. 1920 నేపథ్యం కావటంతో నాటి అంశాలను తెలిపేలా ఉండాలని ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా అయితే బాగుంటుందని అనుకున్నామని తెలిపారు.. ఆయనకు కథ చెప్పటంతో ఆయనకు నచ్చి ఒప్పుకున్నారని అన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు నరసింహ నంది, హీరో కంచర్ల ఉపేంద్ర, హీరోయిన్ అపర్ణాదేవి తదితరులు మాట్లాడారు.

# భార్యకు సర్‌ప్రైజ్ అందించిన విష్ణు మంచు



మంచు విష్ణు తన బార్య విరోనికాకు అద్భుతమైన సర్‌ప్రైజ్ అందించారు. ఓ వైపు షూటింగ్ లో బిజీగా ఉన్నా,శుక్రవారం వారి15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా విష్ణు తన భార్యకు బిగ్‌సర్‌ప్రైజ్ అందించారు. హెలీకాప్టర్ విహారానికి ప్లాన్ చేసిన విష్ణు న్యూజిలాండ్‌లోని అద్భుతమైన ఎగ్జోటిక్ లొకేషన్లను చూపిస్తూ తన భార్యను ఉత్సాహపరిచారాయన.. చాపర్ నుంచి న్యూజిలాడ్ లోని అందమైన ల్యాండ స్కేప్ దృశ్యాలను వీక్షిస్తూ వెరోనికా ఎంతో మురిసిపోతున్న వీడియో ఇపుడు వైరల్ అయ్యింది..



న్యూ ఫొటో షూట్ రీతూ సింగ్

# 'శశివదనే' నుంచి లిరికల్ సాంగ్

రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న చిత్రం శశివదనే. కోమలి హీరోయిన్‌గా నటిస్తోంది.. హృదయాన్ని హత్తుకునే గ్రామీణ నేపథ్యంలో ప్రేమకథాంశంగా తెరకెక్కిన ఈచిత్రం ఏప్రిల్ 5న విడుదలకానుంది.. ఇప్పటికే విడుదలైన ఈ మూఈ పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. శుక్రవారం మేకర్ ఈసినిమా నుంచి ఏమిటో ఏమిటో.. అనే పాటను విడుదల చేశారు..



హీరోయిన్‌పై మనసుపడ్డ హీరో తన మనసులో చెలరేగే భావాలను పాట రూపంలో వ్యక్తం చేసే క్రమలో పాట వచ్చే సందర్భంగా అన్పిస్తోంది.. అదేంటో తెలియాలంటే రిలీజ్ అయ్యే దాకా వెయిట్ చేయాల్సిందే అని మేకర్స్ అన్నారు. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్‌కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ ప్రై.లి బ్యానర్పఐ అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోదాల ఈ చిత్రాన్ని నిర్మించారు.. రైటర్, దర్శకుడు సాయిమోమన్ ఉబ్బన సినిమాను తెరకెక్కించారు.. ఇప్పటి వరకు వచ్చిన మూవీ కంటెంట్‌తో ఈప్రేమకథా చిత్రంలో గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతున్నారు అనే దానిపైక్లారిటీ వచ్చింది.. రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్ యండమూరి, దీపక్ ప్రిన్స్ నటిస్తున్నారు.

# పాన్‌ఇండియా మూవీ 'రికార్డు బ్రేక్' సాంగ్ రిలీజ్

ప్రతి భారతీయుడు చూడాల్సిన చిత్రంగా చదలవాడ శ్రీనివాసరావు దర్శకత్వంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్‌పై చదలవాడ పద్మావతి నిర్మాతగా వ్యవహరిస్తున్న చిత్రం రికార్డు బ్రేక్.. రీసెంట్‌గా ఈసినిమాకు సంబంధించిన గ్లింప్స్, టీజర్, ట్రైలర్ ఘనంగా విడుదల చేశారు. ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఇపుడు ఈసినిమాకు సంబంధించిన సెకండ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మళ్లీ పుట్టి వచ్చినా.. అనే సాంగ్ ఆకట్టుకుంటోంది.. చదలవాడ శ్రీనివాస



రావు మాట్లాడుతూ, మా సినిమా కిరార్డు బ్రేక్ నుంచి సెకండ్ సాంగ్‌గా మళ్లీ పుట్టి వచ్చినవా.. సాంగ్‌ను విడుదల చేస్తున్నామన్నారు.. ఇప్పటి వరకు రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. మంచి లొకేషన్స్‌లో మా టీం ఎంతో శ్రమించిందన్నారు.. అతి త్వరలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తామని తెలిపారు. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

# 'గామి' చాలా అరుదైన చిత్రం: సందీప్‌రెడ్డి వంగా

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి .. షోరీల్ ట్రైలర్‌ను తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లోవిడుదల చేశారు. సినిమా గ్రాండ్‌స్కేల్, గ్రాండియర్‌ను ప్రజెంట్ చేయటానికి ఈ బిగ్‌స్క్రీన్‌ను ఎంచుకున్నారు. పిసిఎక్స్ ఫార్మాట్‌లో తొలిసారిగా విడుదల చేసిన ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా లాంచ్ చేశారు. అనంత ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా




బాగుందన్నారు. చాలా అరుదైన చిత్రం అని అన్నారు. ఆరేళ్లపాటు ఒక సినిమాను అంకితభావంతో చేయటం మామూలు విషయం కాదన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. ఈసినిమా తప్పకుండా గొప్పగా ఆడాలని కోరుకుంటున్నానని అన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఏడాది పూర్తికాకముందే మరోసినిమాతో రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. గామి మొదలుపెట్టినపుడు సరిగ్గా నా పేరు మీకు తెలీదు అని, దర్శకుడు విద్యాధర్ విజన్‌ను బలంగా నమ్మానని అన్నారు. అన్ని సినిమాలు వేరు ఈసినిమా ఇచ్చిన కిక్ వేరు అని అన్నారు. చిన్న టీంతో మొదలుపెట్టి ఇవాళ ఇంత పెద్ద స్క్రీన్‌లో ట్రైలర్ చూడటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్, చాందినీ చౌదరి, కార్తీక్ శబరీష్ తదితరులు మాట్లాడారు.

# మహిళా శక్తిని తెలియజేస్తూ 'నారీశక్తి' పోస్టర్ లాంచ్

శ్రీ శ్రీ క్రియేషన్స్ శ్రీపద్మావతి ఫిలిమ్స్‌పై సతీష్ చంద్ర నిర్మాతగా హర్షిత విప్పర్ల, మోహిత్ రాథోడ్ దర్శకత్వంలో సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ, లావణ్య, సౌజన్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న షార్ట్ ఫిలిం నారీశక్తి.. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఫిలిం ఛాంబర్‌లో రిలీజ్ చేశారు.. నేటి మహిళల్లో ఉండాల్సిన లక్షణాలను తెలియజేస్తూ కొత్త కాన్సెప్ట్‌తో నారీశక్తి షార్ట్‌ఫిలింను తీసుకొస్తున్నారు.. ఈ కార్యక్రమలో మూవీ టీం సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ, లావణ్య దర్శకుడు హర్షిత , మోహిత్ రాథోడ్ నిర్మాత సతీష్ చంద్ర పాల్గొన్నారు.. ముఖ్యఅతిథిగా కృష్ణ తేజహాజరయ్యారు.. సమ్మెట గాంధీ మాట్లాడుతూ ఇందులో తనకు అవకాశం ఇచ్చిన దర్శకులు హర్షిత్‌గారికి, నిర్మాతకు ధన్యవాదాలు అని తెలిపారు. ప్రేక్షకులు ఆశీర్వదించి సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.



# కొత్త పాయింట్‌తో 'కలియుగం పట్టణంలో'

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయుషి, పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం కలియుగం పట్టణంలో... కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈ మూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే , దర్శక త్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకుం టున్నా రని అన్నారు.. రమా కాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి , జి.మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారని తెలిపారు.. మార్చి 22న ఈచిత్రం రాబోతోందని తెలిపారు.. చిత్రా శుక్లా ప్రధాన పాత్రోలో నటిస్తున్నారని తెలిపారు. టీజర్ లాంచ్‌ను ఘనంగా నిర్వహించారు.. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఆ నలుగురు సినిమాలో విశ్వకార్తికేయ నటించాడని అన్నారు. కొత్త పాయింట్‌తో ఈచిత్రం రాబోతోందని అర్థమవు తోందని తెలిపారు.. కష్టపడి పనిచేస్తూ ఉంటే ఎపుడూ అవకాశాలు వస్తూనే ఉంటాయ న్నారు. మార్చి 22న ఈచిత్రం విడుదల కానుందని , అందరూ సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నానని




అన్నారు. కార్య క్రమంలో నిర్మాత కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, దర్శకుడు నీలకంఠరెడ్డి, దర్శకుడు త్రినాధరావు నక్కిన, దర్శకుడు రమాకాంత్‌రెడ్డి, విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్, నిర్మాత శ్రీనివాసరావు, నిర్మా కెల్ దామోదర ప్రసాద్ తదితరులు

# వైభవంగా ఎస్ 99 ప్రీరిలీజ్ వేడుక

టెంపుల్ మీడియా-ఫైర్‌బాల ప్రొ సంయుక్త నిర్మాణంలో సి.జగన్‌మోహన్ ప్రధాన పాత్రలో నటిస్తూ, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వహించిన చిత్రం ఎస్ 99. ఈచిత్రానికి యతీష్ నందిని నిర్మాతలు ఈచిత్రం టైటిల్‌ను ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్, ఫస్ట్ టీజర్‌ను కె.రాఘవేంద్రరావు, రెండో టీజర్‌ను ప్రముఖ నటుడు మురళీమోహన్, మూడో టీజర్‌ను డి.సురేష్‌బాబు లాంచ్ చేశారు .మార్చి1న ఈచిత్రం విడుదలైంది.. ఈసందర్భంగా దర్శకుడు జగన్



మోహన్ మాట్లాడారు.. రెగ్యులర్ సినిమాలు చూస్తున్నప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యతోనే ఈ కథను ఎంచుకున్నామని తెలిపారు. మా డైరెక్షన్ టీం సజెషన్‌తోనేనే చేయాల్సి వచినచందన్నారు. ఇదొక విజువల్ అండ్ సౌండ్ బేస్డ్ కాన్సెప్ట్ మూవీ అన్నారు. నిర్మాత యతీష్ మాట్లాడుతూ, వరుసగా సినిమాల నిర్మానం చేయాలనే ఉద్దేశనయంతో ఈ ఫీల్డ్‌లోకి వచ్చినట్టు తెలిపారు. టీం స్పిరిట్‌తో చేయాలని ఈ విషయంలో మాకు మంచి టీం దొరికిందన్నారు. కార్యక్రమంలో దయానంద్‌రెడ్డి, నటి శ్వేత వర్మ మాట్లాడారు.

# పనిని ప్రేమించి.. ప్రధాని ప్రశంసలు పొంది !



చేసే పని ఏదైనా.. మనసు పెట్టి చేస్తే అందులో విజయం సాధించడం తేలిక. అందుకు ఉదాహరణ కోసం ఎక్కడో వెతకాల్సిన పనిలేదు. మన మధ్యే ఉంది. ఆమె పేరు లక్ష్మి అనే సామాన్య పారిశుద్ధ్య కార్మికురాలి గురించి ప్రధాని మోదీ అన్న మాటలివి. ఇంతకీ ఆమె గొప్పతనం ఏంటి? ఇంటింటికీ తిరిగి, చెత్త ఏరే పనే. కానీ అందులోనూ అద్భుతాలు చేయొచ్చని నిరూపించింది కంతి లక్ష్మి. తెలంగాణలోని వికారాబాద్ జిల్లాలో ఉన్న హస్నాబాద్ గ్రామం ఈమె స్వస్థలం. మూడేళ్ల నక్రితం వరకూ ఈ పనిని ఆమె భర్త సైదప్ప చేసేవాడు. అతనికి ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆ బాధ్యత లక్ష్మి తీసుకుంది. ఇంటి నుంచి చెత్త సేకరించేటప్పుడే తడి, పొడి చెత్తని వేరు చేసేలా నగ్రామీణుల్లో అవగాహన తీసుకొచ్చింది. మొదట్లో ఎవరూ శ్రద్ధ పెట్టకపోయినా.. ఓపిగ్గా వాళ్లకి నచ్చచెప్పింది. కొన్ని రోజులకి ఆ పనిలో విజయం సాధించింది. ఇలా ఆ ఊరివాళ్లు చెత్తని వేరుచేసి ఇవ్వడం వల్ల ఆ ఊరు బాగుపడింది. అదెలా గంటారా? పంచాయతీ సిబ్బంది పొడి చెత్త నుంచి ఇనుము, గాజు వంటి వాటిని వేరుచేసి అమ్మి ఆదాయం పొందుతున్నారు. లక్ష్మి తడిచెత్తను కుల్లబెట్టి సేంద్రియ ఎరువు తయారు చేసేది. దీని ద్వారానూ పంచాయతీ వాళ్ల ఆదాయం పొందుతున్నారు. వచ్చిన మొత్తాన్ని ఆ ఊరి అభివృద్ధికి ఉపయోగించేవారు. ఈ కృషే ఆమెకి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చి. ప్రధాని మోదీని కలిసే అవకాశం ఇచ్చింది. ఢిల్లీ నుంచి వచ్చిన లక్ష్మిని హస్నాబాద్ గ్రామస్థులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారిప్పుడు. □

# స్ట్రాబెర్రీతో సాగు పాఠాలు !

**ఉద్యోగం కాదు.. వ్యాపారం మా లక్ష్యం అంటున్నారీ తరం అమ్మాయిలు, గుర్లీన్ కూడా అంతే! సొంతంగా ఏదైనా చేయాలని తపించింది. అయితే తను ప్రారంభించింది స్టార్టప్ కాదు.. వ్యవసాయం. సాధారణంగా మొదలుపెట్టి.. ఊరినే నడిపే స్థాయికి ఎలా చేరిందంటే..**

ఉద్యోగం, మంచి జీతం కాదు.. ఏదైనా సాధించాలి. తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలి ఇదీ గుర్లీన్ చావ్లా లక్ష్యం. తనది ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ. 'లా'లో డిగ్రీ చేసింది. పై చదువులా.. స్టార్టప్ ప్రారంభిద్దామా అని ఆలోచిస్తొన్న తన ఆలోచనలకు కొవిడ్ అడ్డుపడింది. పుణెలో చదువుతోన్న ఆమె కాస్తా ఇంటికి చేరింది. అనుకోకుండా దొరికిన ఖాళీ సమయం. ఏదైనా వ్యాపకంపై దృష్టిపెడదాం అనుకుంటున్న తనని మిద్దెతోట ఆకర్షించింది. నాన్న రైతు. మిద్దె మీద సేంద్రియ వ్యవసాయం చేసేవారు. అది నచ్చి తనూ మెలకువలు నేర్చుకుంది. అందరిలా కూరగాయలు, ఆకుకూరలను పండిస్తే తన ప్రత్యేకత ఏముందనుకున్న ఆమె తనకెంతో ఇష్టమైన స్ట్రాబెర్రీల్ని కుండీల్లో పెంచడం మొదలు పెట్టింది. అనుమానంగానే వేశా కానీ.. త్వరలోనే మొలకలొచ్చాయి. ఎంత సంతోషమేసిందో! ఆన్‌లైన్‌లో సంరక్షణ మెలకువలను తెలుసుకొని మరీ పాటించా. మొక్కలు బాగానే పెరిగాయి కానీ పండ్లే చిన్నగా వచ్చాయి. విఫలమయ్యా అనిపించింది. మనసు ఊరుకోక ఓ పండు రుచి చూస్తే. చాలా బాగుంది. మళ్లీ ఏదో ఆశ. ఈసారి పొరపాటెక్కడ జరిగిందో తెలుసుకోవడానికి నిపుణులను సంప్రదించా. అప్పుడు కుండీలో కోకోపీట్ నింపి పెంచడం వల్ల ఇలా జరిగిదని తెలిశాక మా పొలంలో పెంచుదామనుకున్నా. మా దగ్గర నీటి ఎద్దడి ఎక్కువ. ఈ వేడికి స్ట్రాబెర్రీ వేయడం వృథా ప్రయత్నం అన్నారంతా. నేను మాత్రం ప్రయత్నించాలనే అనుకున్నా. కాకపోతే మొత్తం పొలంలో కాకుండా ఒకటిన్నర ఎకరంలో వేశానని పాతికేళ్ల గుర్లీన్ దీనికి పెద్ద కసరత్తే చేసింది. నిపుణుల సలహాతో మట్టిని తీర్చిదిద్దడం దగ్గర్నుంచి డ్రిప్ ఇరిగేషన్ వంటివెన్నో ప్రయత్నించింది. అందరూ పెట్టుబడి కూడా రాదనుకున్నారు.






తర్వాత సమస్య మార్కెటింగ్. దీనికోసం ప్రభుత్వ అనుమతితో మా ప్రాంతంలో మొదట స్ట్రాబెర్రీ ఫెస్ట్ నిర్వహించా. ఈ పండ్లను స్వీట్లు, ఐస్‌క్రీమ్‌లు, జూస్‌లు ఇలా ఎన్ని రకాలుగా ఉపయోగించొచ్చో చూపించా. అమ్మకాలు మొదలయ్యాయి. దీంతో ఝాన్సీ ఆర్గానిక్స్ పేరుతో వెబ్‌సైట్ ఏర్పాటు చేశా. ఇప్పుడు రోజుకి రూ.30 వేల అమ్మకాలు చేస్తున్నానని సంబరంగా చెబుతోంది గుర్లీన్. తన ప్రయత్నానికి ప్రధాని మోదీ ప్రశంసలూ అందుకుందీమె. స్ట్రాబెర్రీ గర్ల్‌గా పేరూ తెచ్చుకుంది. ఒకప్పుడు చదువుకున్న వాళ్లకేం తెలుసు సాగు పాఠాలు అన్నవారే. ఇప్పుడామెను అనుసరిస్తున్నారు. స్ట్రాబెర్రీ సాగులో సలహాలు కోరుతున్నారు. □

# తువ్వాలా? హెయిర్ డ్రయ్యరా?



తలను సహజంగానే ఆరబెట్టుకోవాలి లేదంటే కురులు రాలిపోతా యంటారు కొందరు. లేదు లేదు తువ్వాలుతో తుడిస్తే జుట్టు గడ్డిలా కనిపిస్తుంది. పైగా ఆరడానికి చాలా సమయం తీసుకుంటుంది కాబట్ట డ్రయ్యరే మేలంటారు మరికొందరు. ఇంతకీ రెండట్లో ఏది ఎంచుకవోడం మేలు?

ఈ వాదన నాణేనికి మరోవైపు లాంటిదే. సరిగా వాడటం తెలియకపోతే రెండింటితోనూ సమస్యలొస్తాయి. కాబట్టి.. ఒక్కదానిపైనే ఆధారపడొద్దు. రెండింటి ప్రయోజనాలు అందుకోవడం మేలంటారు నిపుణులు.

✦ తువ్వాలుతో తుడుచుకోవడం మంచిదే! అయితే అది గరుకుగా ఉండేదైతే మూడుతోపాటు కురుల కుదుళ్లపైనా చెడు ప్రభావం చూపుతుంది. కాబట్టి, ఉపయోగించేది మెత్తని కాటన్ టవలేనా అన్నది చూసుకోవాలి. ఇదైతే త్వరగా నీటిని పీల్చుకుంటుంది. అయితే దీంతోనైనా గట్టిగా రుద్దడం, దులుపుతున్నట్లుగా చేయడం లాంటివి వద్దు.

✦. నీరు కారడం పూర్తిగా ఆగిపోయాక డ్రయ్యర్‌తో ఆరబెడితే సరి. జుట్టు కుచ్చులుగా కనిపిస్తుంది. అయితే డ్రయ్యర్‌ని మాడుకి మరీ దగ్గరగా ఉంచొద్దు. హీట్ కాకుండా కూల్ మోడ్‌లో పెట్టి వాడితే ఇంకా మంచిది.

✦. ఆరబెట్టడం సులువు అవుతుందనో, అలల్లా కనిపిస్తుందనో కొందరు దువ్వెనతో దువ్వుతూ డ్రయ్యర్‌తో అరబెడు తుంటారు. ఇదీ ప్రయాదమే. తడిగా ఉన్న కురులు త్వరగా ఊడేప్రమాదం ఉంది. చాలావరకూ ఆరాక మాత్రమే దువ్వెన తలలో పెట్టాలి. ✦ జలుబు వస్తుందనీ కొందరు డ్రయ్యర్లవైపు మొగ్గు చూపుతారు. ఇప్పుడెలాగూ వేసవే! వేగంగానే ఆరుతుంది కాబట్టి, సహజ పద్ధతికే ఓటేయడం మేలు. □

# బ్లౌజు ముడివేసేద్దాం..







ఎప్పటికప్పుడు ట్రెండింగ్ దుస్తుల్ని ఎంచుకోవడంలో మహిళలు ముందుంటారు. వారి అభిరుచులకు తగ్గట్టుగానే కొత్త కొత్త డిజైన్లు మార్కెట్లోకి వస్తున్నాయి. పైగా ఇటీవలి కాలంలో చీర ఏదైనా జాకెట్ మాత్రం ఆధునికంగా కనిపించాలి అన్నది ట్రెండ్‌గా మారింది. అందుకే రోజుకో బ్లౌజు ఫ్యాషన్ మార్కెట్లోకి వస్తోంది. అందులో భాగంగా నిన్నమొన్నటి వరకు హైనెక్, బోట్‌నెక్, డీప్‌నెక్ రకాలతో పాటు ఎంబ్రాయిడరీ, టాసెల్స్ హవా నడిచింది. ప్రస్తుతం ఈ బ్యాక్ నాట్ బ్లవుజులు తెగ నచ్చేస్తున్నాయి. వెనుకభాగం డీప్ వీ ఆకారంలో వచ్చి రిబ్బన్‌తో ముడి వేసిన ఈ బ్లవుజులు వేసుకుని మురిసిపోతున్నారు. పార్టీ, ఫంక్షన్, పెళ్లి వంటి సందర్భాల్లో స్టైలిష్ ట్రెండీ లుక్ కోసం ఈ నాట్ బ్లవుజ్ మంచి ఎంపిక. ఇంకంఎందుకు ఆలస్యం మీరూ ప్రయత్నిం చేయండి మరి. □







# పిల్లల్లో దురలవాట్లు..

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఏదైనా ఒక పనిని మళ్ళీ మళ్లీ చేస్తూ ఉండే అదుపు తప్పిన ప్రవర్తనే అలవాటు. ఇది మంచిగా లేదా చెడుగా ఉండవచ్చు. కొన్ని అలవాట్లు వారికి, ఇతరులకి చెడు చేస్తే, కొన్ని చేయవు. పిల్లల దురాలవాట్లు ఇంట్లో వాళ్ల భరించినా, బైట వాళ్ళు అంగీకరించక చికాకు, కోపాన్ని కల్గిస్తాయి. చెడు అలవాట్లు పెద్దైన తర్వాత ఆందోళన, ఒత్తిడి, ఇన్‌సెక్యూరిటీ, డిప్రెషన్ సమస్యలకి కారణం అవుతాయి. పిల్లల్లో విసుగు, అసంతృప్తి, అలసట, నిరాశ, ఒంటరితనం, తెలియకుండా చేస్తారు. పిల్లలో ఒకటి లేదా అంతకన్న ఎక్కువగా చెడు అలవాట్లు ఉండవచ్చు. కాని పేరెంట్స్‌కి ఆందోళనగా నలుగురిలో ఇబ్బందిగా ఉంటుంది.

పిల్లలు ఎక్కువగా ఇల్లు, పరిసరాలు, స్కూల్‌లోని ఇతర పిల్లల్ని, తల్లిదండ్రుల్ని అనుకరించే అవకాశముంది. పిల్లల్లో ఇది ప్రతికూలంగా భావించే ప్రవర్తన. వాటిని మొదట్లోనే మాన్పించకపోతే పెద్దన తర్వాత అవి దురాలవాట్లుగా మారి అనేక సమస్యల్ని కల్గిస్తాయి. కాబట్టి తల్లిదండ్రులు ఓపికతో వారికి నచ్చచెప్పిచెడు అలవాట్లుని మాన్పించే ప్రయత్నం చేయాలి. లేని పక్షంలో పిల్లల సైకాలజీని బట్టి, లక్షణాల్ని బట్టి చెడు అలవాట్లని బట్టి హోమియో మందుల్ని వైద్య పర్యవేక్షణలో వాడవచ్చు.

**కొన్ని ముఖ్యమైన దురాలవాట్లు : హోమియోచికిత్స :**

**నోట్లో బొటన వ్రేలు లేదా చేతి వ్రేళ్లని చప్పరించడం:** ఇది 6 నెలలనుండి 4 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది. ఆకలి వేసినా, అలిసిపోయినా, నిద్ర వచ్చినా, భయం వేసినా చేస్తారు. పిల్లలకి సున్నితంగా చెప్పి మాన్పించాలి. గోళ్ళు పెరగకుండా కత్తిరించాలి దీని వల్ల వేలు నొప్పి ఇన్ఫెక్షన్స్, దంత సమస్యలు వస్తాయి. మరి కొందరు ఆట వస్తువుల్ని, పాల పీకల్ని, దుసుల్ని, నోట్లో పెట్టుకుంటుంటారు. వ్రేలికి వేపాకు రసం వంటి చేదు రాయడం, బొమ్మలతో ఆడుకోవడం ట్రైనింగ్ ఇవ్వాలి. ఇంట్లో వాతావరణం సంతోషదాయకంగా వుండేటట్లు చూడాలి.

**కాల్కేరియా కార్బ్ :** లావుగా, బొద్దుగా పోషణ లోపం ఉండే పిల్లల్లో ఇవ్వదగ్గ మందు నిద్రపోయేటప్పుడూ నోట్లో వ్రేలు వేసుకోవడం మాన్పించినా ఏదో చప్పరి స్తున్నట్లు దౌడలు ఆడిస్తుంటారు. కాల్కేరియా ఫాస్ 6 ఎక్స్, సైలీషియా 12 ఎక్స్, నేట్రంమూర్ 6 ఎక్స్ (2+2+2) మాత్రల్ని సమపాళ్ళలో కలిపి రోజుకి 3 సార్లు ఇవ్వాలి.

**ఫాస్ఫరస్ :** సన్నగా, పొడవుగా, నాజూకుగా ఉండి వంగి ఉండే పిల్లలు రాత్రిళ్ళు, ఒంటరిగా ఉండలేక నోట్లో వ్రేలు వేసుకొని చప్పరిస్తుండే వారికిది మంచిది.

**పల్సటిల్లా :** పిరికితనం, భయంగా ఉండే పిల్లలు కంగారుతో నోట్లో వ్రేలు వేసుకుంటారు.



**బైరేటాకార్బ్ :** శారీరక, మానసిక ఎదుగుదలలేని పిల్లలు, క్రొత్త వాళ్ళని చూసిన, బైటికెళ్ళి నప్పుడు నోట్లో వ్రేలు వేసుకొని, బొంగ కారు స్తుంటారు.

**గోళ్ళు కొరుక్కోవడం :** ఇది 30-60% మందిలో పిల్లల నుంచి పెద్దవారి వరకుంటుంది. 7-10 సంవత్సరాల పిల్లల్లో ఇన్‌సెక్యూరిటీ ఫీలింగ్న, వంశ పారంపర్యత, నర్వస్‌నెస్, ఆందోళనకు గురైనపుడు కుటుంబ సభ్యుల్ని అనుకరించడం ఏమి చేయలేక రిలీఫ్ పొందుతారు. దీని వల్ల గోళ్ళల్లో ఉండే మురికి నోట్లోకి పోయి ఇన్ఫెక్షన్స్ రావడం, దంతసమస్యలు వస్తాయి. వీరిలో ఒత్తిడి తగ్గించాలి. గోళ్ళకి నెయిల్ పాలిష్ పెట్టాలి. పిల్లల చేతుల్ని డ్రాయింగ్ వేయడం వ్రాయడంలో బిజీగా ఉంచాలి. □

# చర్మం పగలకుండా ఇవి తాగండి !

చలికాలం చర్మం పగలడం, పొడిబారడం సాధారణం కదూ ! ఇలాంటి ఇబ్బంది కలగకుండా.. మీ స్కిన్ మెరుస్తూ ఉండాలంటే.. ఈ డ్రింక్స్ తాగండి..

**నిమ్మకాయ నీళ్లు ...** ఉదయం లేవగానే గ్లాసుడు గోరువెచ్చటి నీళ్లలో నిమ్మరసం కలిపి తాగితే.. జీర్ణప్రక్రియ మెరుగుపడుతుంది. చర్మానికి మెరుపు వస్తుంది.

**ధనియా, అల్లం ..** అలసట పేరుతోనో, హుషారు కోసమో రోజులో అనేకసార్లు టీ, కాఫీలు తాగుతుంటాం. వాటికి బదులు అల్లం, ధనియాల కషాయం తాగితే.. దద్దుర్లు రావు. చర్మం నిగారిస్తుంది.



**కీరదోస ...** కీరదోస జ్యూస్ తాగడం అలవాటు చేసుకుంటే.. ఇక మాయిశ్చరైజర్లతో పనే ఉండదు. చర్మానికి మెరుపు వస్తుంది.


**బంగాళాదుంప, పుదీనా, శొంఠి...** వీటిల్లో దేన్నయినా నీళ్లలో మరిగించి, చల్లారాక తాగితే.. ఉత్తేజం కలగడమే కాదు, చర్మం ఆరోగనయంగా ఉంటుంది.

**గ్రీన్ టీ :...** దీని వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం పొడిబారక, అందంగా ఉంటుంది.

**అలోవెరా జ్యూస్...** విటమిన్లు ఖనిజాలు ఉన్న అలోవెరా చర్మాన్ని నిగనిగలాడేలా చేస్తుంది.

**కొబ్బరి నీళ్లు ...** అన్ని కాలంలో కూడా మంచిది. రసాయనాల కూల్‌డ్రింక్స్‌కు బదులు కొబ్బరినీళ్లు తాగితే పోషకాలు, ఖనిజలూ అంది చర్మం కాంతి మెరుస్తుంది. ఇక నీళ్ల గురించి చెప్పాల్సిందే ముంది. ఎంత ఎకునకవ తాగితే చర్మం అంత ఆరోగ్యంగా ఉంటుంది. □

# పరమ శివుడి అనుమతి ..



ఆధ్యాత్మికం

**సీతాపరహరణం తర్వాత** రామలక్ష్మణులు దండకారణ్యంలో సంచరిస్తుంటే.. వాళ్లకో మనోహరమైన ప్రాంతం కనిపించింది. సీతమ్మ వారి జాడ తెలిసేవరకూ అక్కడే నివసించాలనుకునానడు శ్రీరాముడు. అతడి సంకల్పాన్ని బలపరిచాడు లక్ష్మణుడు. సోదరా! నాతో ఏకీభవించినందుకు సంతోషం. అయితే ఇదెవరిదో తెలుసుకోవాలి. వారి అనుమతి లేకండా ఉండటం భావ్యం కాదు కదా! కనుక చుట్టుపక్కల ఎవరైన ఉన్నారేమో చూడు, వారితో మాట్లాడుదాం అనానడు రాముడు. వెంటనే లక్ష్మణుడు పరిసరాలను పరిశీలిస్తూ కొంత దూరం వెళ్లగా.. ఉసిరి మారేడు చెట్ల మధ్యన శివాలయం కనిపించింది. కాని అక్కడెవరు లేదు. తిరిగొచ్చి సంగతి తెలియజేశాడు. అయితే ఈ ప్రాంతానికి పరమ శివెఉడే అధినతి అయ్యాంటూ. అనుమతి తీసుకో లక్షణా అన్నాడు రాముడు. లక్ష్మణుడు శివాలయం వద్దకు వెళ్లి, శివుడి ఆజ్ఞకై అర్థించాడు. వెంటనే శివలింగం నుంచి ఉజ్వలంగా ఉన్న మూర్తి వెలువడి, అద్భుతంగా నృత్యం చేసి అదృశ్యమైంది. అలా ఎందుకు జరిగిందో దాని భావం ఏమిటో లక్ష్మణుడికి అర్థం కాలేదు. సోదరుడి వద్ద వచ్చి విషయం చెప్పాడు. రాముడు చిన్నగా నవ్వి. సోదరా శివుడి ఆజ్ఞ లభించింది. కుటీరం నిర్మించు అన్నారు. ఆజ్ఞ ఎప్పుడు లభించింది ఆశ్చర్యంగా అడిగాడు లక్ష్మణుడు. లక్ష్మణా మితిమీరిన స్వార్థం, జిహ్వా చాపల్యం, కామ వికారాలే కష్టాలకు మూలం. వీటిని గనుక నియంనరతించుకోగలిగితే.. ఇక్కడే కాదు ఎక్కడైనా సుఖంగా జీవించవచ్చు. ఈ మూడింటినీ మనం నిగ్రహించుకోగలమని పరమశివుడు గ్రహించాడు. కనుకనే నృత్యభంగిమలో దర్శనమిచ్చి తన అంగీకారాన్ని తెలియజేశాడు అంటూ వివరించాడు శ్రీరాముడు.

# ఉల్లి చేసే మేలు..

ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు అంటారు. ఉల్లిలో అన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి మరి. అవేంటో తెలుసుకుందామా..!

**చక్కెర స్థాయి నియంత్రణ..** మధుమేహం ఉన్నవారికి ఇది ఎంతో మంచిది. ఎందుకంటే రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే రసాయనాలు ఇందులో ఉన్నాయి. దీనిలో తక్కువ కొవ్వులు, పీచు పదార్థాలు మెండుగా ఉండి బరువు పెరగకుండా చేస్తాయి.

**చర్మ ఆరోగ్యానికి ..** ఉల్లిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యాన్ని త్వరగా రానివ్వవు. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇందులో ఉండే సల్ఫర్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నలభైల్లో వచ్చే ఎముకలు బోలువారడాన్ని తగ్గిస్తాయి. దీనిలోని ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

**ఒత్తిడిని తగ్గిస్తుంది..** ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు దీర్ఘకాలిక అనారోగ్యాలను అదుపులో ఉంచుతాయి. సల్ఫర్ రక్తపోటునూ, చెడుకొవ్వులనూ తగ్గిస్తుంది. గుండెజబ్బులను రాన్వికుండాకాపాడుతుంది. ఇందులో ఉండే విటమిన్-సి ఇన్‌ఫెక్షన్లతో పోరాడి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.



**క్యాన్సర్ నియంత్రణ :** దీనిలోని సల్ఫర్, యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా సాయపడతాయి. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు అలర్జీలను దూరం చేసి, ఆర్థరైటిస్ దరిచేరకుండా కాపాడతాయి. □

## రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే **'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'** అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టినవిగా ఉండకూడదు. ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు.

**మా చిరునామా:** 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ.
ఈ మెయిల్ : cheli@vaartha.com

# మార్పులు, చేర్పులతో చివరిటెస్ట్‌కు భారత్



**ధర్మశాల:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టుసిరీస్‌ను ఇప్పటికే గెలుచుకున్న భారత్ ధర్మశాల వేదికగా జరిగే చివరి టి20 టెస్ట్‌మ్యాచ్‌కోసం జట్టులో మార్పులుచేసింది. నాలుగో టెస్టులో ఆడకుండా విశ్రాంతి తీసుకున్న పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. పూర్తి ఫిట్‌నెస్‌ను సాధించకపోవడంతో తొలిటెస్టు తర్వాత జట్టుకు దూరం అయిన కెఎల్‌రాహుల్ చివరి టెస్టుకు సైతం దూరం కానున్నాడు. ఈ విషయాలను బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలిమూడు టెస్టుల్లో 13.64 సగటుతో 17 వికెట్లు తీసిన బుమ్రా అద్భుత ప్రదర్శనచేసాడు. రాంచీ టెస్టులో బుమ్రాకు విశ్రాంతినిచ్చిన యాజమాన్యం బెంగాల్‌పేసర్ ఆకాశ్‌దీప్‌ను తుదిజట్టులోకి తీసుకుంది. తొడకండరాల గాయంతో బాధపడుతున్న రాహుల్ పూర్తిఫిట్‌నెస్ సాధించకపోవడంతో ధర్మశాల టెస్టునుంచి అధికారికంగా వైదొలిగాడు. నిపుణుల అభిప్రాయం తెలుసుకోవడంకోసం రాహుల్‌ను బిసిసిఐ లండన్‌పంపించింది. గతంలోకూడా ఇదే సమస్యతో బాధపడిన రాహుల్ గత ఏడాదే సర్జరీచేయించుకున్నాడు. సర్జరీ జరిగినప్పటికీ తొడభాగంలో ఇప్పటికీ కొంత స్టిఫ్‌నెస్ ఉందని తెలుస్తోంది. రాహుల్ జట్టులో కీలక ఆటగాడు కావడంతో ఆతడి విషయంలో రిస్క్ తీసుకోవద్దని బిసిసిఐ భావిస్తోంది. మార్చి2న ముంబయి తమిళనాడు జట్లమధ్య ప్రారంభం అయ్యే రంజీట్రోఫీ సెమీఫైనల్‌లో ఆడేందుకు వీలుగా వాషింగ్టన్ సుందర్‌ను భారతజట్టునుంచి విడుదలచేసారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత సుందర్ తిరిగి భారత జట్టులోచేరతాడు.

రాహుల్‌స్థానంలో గతమూడు మ్యాచ్‌ల్లో రజత్ పటిదార్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్ మినహా ఇతరత్రా తీవ్రనిరాశపరిచాడు. ఇక ఆతని స్థానంలో దేవదత్ పడిక్కల్, ఆకాశ్‌దీప్ స్థానంలో బుమ్రాలు బరిలోకి దిగుతున్నారు. ఈ రెండు మార్పులు మినహా జట్టులో ఇతర ఆటగాళ్లను యధాతథంగా ఆడించే అవకాశం కనిపిస్తోంది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్‌గా జస్‌ప్రీత్ బుమ్రా, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్‌జురేల్, కెఎస్ భరత్, దేవ్‌దత్‌పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేష్‌కుమార్, ఆకాశ్ దీప్‌లుంటారు.



## మహిళలకూ రెడ్‌బాల్ టోర్నీలు!

**న్యూఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌పై ఫోకస్‌పెంచిన బిసిసిఐ మరో కీలకనిర్ణయం ప్రకటించింది. మహిళలకు కూడా రెడ్‌బాల్ క్రికెట్ టోర్నీలునిర్వహించాలని భావిస్తోంది. యపూణె వేదికగా మార్చి 28 నుంచి ఏప్రిల్ 11వరకూ సీనియర్ మహిళల ఇంటర్‌జోనల్‌టోర్నమెంట్‌ప్రారంభం కానుంది. ఒక్కోమ్యాచ్ మూడు రోజులపాటు జరుగుతుంది. చివరిసారిగా 2018లో రెండురోజుల మ్యాచ్‌ను బిసిసిఐ నిర్వహిం చింది. టీమిండియా ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌జట్లతో ఏకైక టెస్టుమ్యాచ్ ఆడింది. అంతకుముందు 201లోనూ ఆదేశాల పర్యటనకు వెళ్లినపుడు సుదీర్ఘఫార్మాట్‌లో తలపడింది. రాబోయే కాలంలోనూ మరిన్న టెస్టులు నిర్వహించాలని బిసిసిఐ భావిస్తోంది. అందువల్లనే డొమిస్టిక్‌క్రికెట్‌లో ప్రాక్టీసకోసం రెడ్‌బాల్ మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. ప్రస్తుతం మహిళా క్రికెటర్లు డబ్ల్యుపిఎల్‌లో బిజీగా ఉన్నారు. చ మార్చి 17తో ఈటోర్నీ ముగుస్తుంది. మరో పది రోజులతర్వాత ఇంటర్‌జోనల్‌టోర్నమెంట్ ప్రారంభం అవుతుంది. ఈ టోర్నీకిమహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈస్ట్‌జోఎన్ వర్సెస్ నార్త్‌జోన్, వెస్ట్‌జోన్ వెర్సెస్ సెంట్రల్‌జోన్‌లమధ్య లీగ్ స్టేజ్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 14 రోజులపాటు నిర్వహించే ఈ టోర్నీలో నార్త్‌జోన్, సౌత్‌జోన్‌లు నేరుగా సెమీస్‌లోనే ఆడతాయి. లీగ్‌స్టేజ్‌లో గెలిచిన రెండు జట్లతో అవి సెమీఫైనల్‌లో తలపడతాయి. సెమీస్ మ్యాచ్‌లు ఏప్రిల్3న జరుగుతాయి. ఏప్రిల్ 9న ఫైనల్ జరుగుతుంది.

## కోహ్లి, గవాస్కర్ రికార్డులపై
# కన్నేసిన జైస్వాల్



**ధర్మశాల:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య మార్చి ఏడునుంచి జరిగే ఐదు టెస్టులో యశస్విజైస్వాల్ కొత్తరికార్డులపై కన్నేశాడు. భారత్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాడు యశస్విజైస్వాలే. నాలుగు టెస్టుల్లో 655 పరుగులుచేసాడు. అందులో రెండు డబుల్‌సెంచరీలున్నాయి. ధర్మశాల టెస్టులో మరో 45 పరుగులుచేస్తే ఆతడు అరుదైన రికార్డుసాధిస్తాడు. భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య టెస్టుసిరీస్‌లో 700 పరుగులుచేసిన తొలి బ్యాటర్‌గా నిలవనున్నాడు. ఒక టెస్టుసిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన భారత బ్యాటర్ల జాబితాలో జైస్వాల్ ఐదోస్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తొలిస్థానంలో ఉన్నాడు. 1970 వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 774 పరుగులుచేసాడు. మళ్లీ 1978లో అదేజట్టుపై గవాస్కర్ 732 పరుగులుచేసాడు. టీమిండియా స్టార్‌బ్యాటర్ కోహ్లీకూడా 2014లో ఇంగ్లండ్‌పై 692 పరుగులుచేసాడు. 2016లో ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌లో 655 పరుగులుచేసాడు. ఇంగ్లండ్‌తో నాలుగు టెస్టుల్లో 655 పరుగులుచేసిన జైస్వాల్ మరో 119 పరుగులుచేస్తే సునీల్ గవాస్కర్ రికార్డునుబ్రేక్‌చేయనున్నాడు. ఇప్పటివరకూ ఎనిమిది టెస్టు మ్యాచ్‌లు ఆడిన జైస్వాల్ 971 పరుగులుచేసాడు. ఐదో టెస్టులో మరో 29 పరుగులుచేస్తే టెస్టుల్లో వెయ్యిపరుగులుపూర్తి చేసిన భారత బ్యాటర్‌గా రికార్డుసాధిస్తాడు. ఈరికార్డుప్రస్తుతం ఛతేశ్వర్‌పుజారా 11 టెస్టుల్లో సాధించాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈ జాబితాలో డాన్‌బ్రాడ్‌మన్ తొలిస్థానంలో ఉన్నాడు. ఆతడు ఏడు టెస్టుల్లోనే వెయ్యిపరుగులుపూర్తి చేసాడు. బ్రాడ్‌మన్ తర్వాత హర్బర్ట్ సట్‌క్లిఫే, ఎవర్టన్ వీక్స్, జార్జి హెడ్లీలు తొమ్మిది టెస్టుల్లో ఈఫీట్‌సాధించారు.

## ఎయిర్‌పోర్టు సెక్యూరిటీతో
# గిల్ ముచ్చట్లు!



**రాంచి:** జార్ఖండ్‌లోని రాంచి మైదానంలో ఓపిగ్గా బ్యాటింగ్‌చేసి భారత్‌కు విజయం తెచ్చిన శుభ్‌మన్‌గిల్‌పై ఫ్యాన్స్ ప్రశంసలు గుప్పిస్తున్నారు. ఆటతోనే కాకుండామైదానం బయట కూడా గిల్ తన ప్రవర్తనతో అందరినీ ఆకర్షిస్తున్నాడు. రాంచీ టెస్టుముగిసాక భారత క్రికెటర్లు అక్కడినుంచి బిర్సా ముండా ఎయిర్ పోర్టుకు వచ్చారు. ఈ క్రమంలో శుభ్‌మన్‌గిల్ ఎయిర్‌పోర్టులోని ఒక సెక్యూరిటీ గార్డు గుర్తించి పలకరించాడు. గిల్ ఆయనతో చాలాసేపు ఆప్యాయంగా మాట్లాడాడు. స్టార్‌క్రికెటర్ ఒక సెక్యూరిటీ గార్డ్‌తో ఇంతచనువుగా మాట్లాడడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆసెక్యూరిటీ గార్డుపేరు ఫ్రాన్సిస్ జేవియర్ మింజ్. జార్ఖండ్‌లోని గిరిజన తెగ యువ క్రికెటర్ రాబిన్ మింజ్ తండ్రే ఈ జేవియర్‌మింజ్. ఐపిఎల్ 2024కు ముందు జరిగిన మినీ వేలంలో మింజ్‌కొనుగోలుకు ఫ్రాంఛైజీలు పోటీపడ్డాయి. 20 లక్షల కనీసధరతో వేలంకు వచ్చిన భారత ధరతో చివరకు 3.6 కోట్లు వెచ్చించి గుజరాత్ టైటాన్ సొంతంచేసుకుంది. తండ్రి జేవియర్‌మింజ్ గతంలో ఆర్మీలో పనిచేసాడు. బిర్సా ముండా ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీ విభాగంలోపనిచేస్తున్నారు. తమ జట్టులోని ఆటగాడి తండ్రిని గుర్తించిన గిల్‌ఫ్రాన్సిస్ జేవియర్‌మింజ్‌ను పలకరించాడు.

## తొలిరికార్డు సాధించిన ఐర్లాండ్!



**దుబాయి:** ఐర్లాండ్‌క్రికెట్‌జట్టు కొత్తచరిత్ర లిఖించింది. రెండ్‌బాల్ క్రికెట్‌లో తమ తొలివిజయం నమోదుచేసింది. దుబాయ్‌వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. దీనితో తమ ఆరేళ్ల నిరీక్షణకు తెరదించింది. 2018లో టెస్టుహోదా పొందిన ఐర్లాండ్ అప్పటినుంచి తొలి గెలుపు కోసం ఆరేళ్లుగా ఎదురుచూస్తోంది. ఇక ఈ మ్యాచ్‌లో 111 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఐర్లాండ్ బ్యాటర్లలో కెప్టెన్ ఆండి బల్బిర్నీ 58 పరుగులతో నాటౌట్‌గా నిలిచి తమ జట్టుకు చారిత్రక విజయాన్ని అందించాడు. ఆతడితోపాటు లారెన్ టక్కర్27 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఫ్ఘన్ బౌలర్లలో నవీద్‌జద్రాన్ రెండు వికెట్లు మసూద్ రెహ్మాన్ తలా వికెట్‌సాధించారు. కాగా ఈమ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఐర్లాండ్ బౌలర్ల ధాటికి 155 పరుగులకే కుప్పకూలింది. తర్వాత ఐర్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో ఐర్లాండ్‌కు 108 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో 218 పరుగులకే ఆలౌట్ అయిన ఆఫ్ఘనిస్థాన్ ఐర్లాండ్‌ముందు 111 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఇక ఈ మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లతో సత్తాచాటిన ఐరిష్ పేసర్ మార్క్ అడైర్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది.

## సెంట్రల్ కాంట్రాక్టు లిస్టులో చాహల్ ఏడీ?
### మాజీ ఓపెనర్ ఆకాశ్‌చోప్రా ఆశ్చర్యం

**ముంబయి:** బిసిసిఐ తాజాగా 2024-25 యేడాదికి గాను వార్షిక ఆటగాళ్లకాంట్రాక్టులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈలిస్టులో స్టార్ లెగ్‌స్పిన్నర్ యుజువేంద్రచాహల్ పేరు లేదు. ఈక్రమంలోనే మాజీ ఓపెనర్ ఆకాష్‌చోప్రా ఆసక్తికరంగా మాట్లాడాడు. సెంట్రల్ కాంట్రాక్టు నుంచి చాహల్‌ను తప్పించడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నాడు. సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో యూజీ చాహల్‌పేరులేకపోవడంచూసి ఆశ్చర్యపోయా. ఛతేశ్వర్‌పుజారా, అజింక్యా, రహానె, శిఖర్‌ధావన్, దీపక్ హుడాలను తప్పించడంలో ఒక అర్ధంఉంది. కానీ చాహల్ కు కాంట్రాక్టు దక్కకకపోవడం దురదృష్టకరం అన్నాడు.

# ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, మార్చి 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలు నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి పాజిటివ్ సంకేతాలు, దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో సానుకూల వాతావరణం సూచీల పరుగుకు కారణమయ్యాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ రెండు సూచీలు సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి. చివరికి సెన్సెక్స్ 1245 పాయింట్లు పెరిగి 73,745.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 355.95 పాయింట్లు పెరిగి 22,338.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.90గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్‌అండ్‌టి, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 83.03 వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు ధర 2055.60 వద్ద ట్రేడవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకుమించి రాణించింది. వ్యవసాయరంగం నెమ్మదించినా, తయారీ రంగంలో రెండంకెలవృద్ధి నమోదవడం, గనుల తవ్వకం, నిర్మాణరంగాలు మెరుగైన పనితీరును ప్రదర్శించడంతో మూడో త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 8.4శాతం వృద్ధి చెందింది. మరోవైపు 2023-24 మొత్తం మీద వృద్ధి రేటు 7.3శాతంగా నమోదు కావొచ్చని ఎన్ఎస్ఒ అంచనా వేసింది. ఈగణాంకాలు సూచీల్లో ఉత్సాహం నింపాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలూ దేశీయ సూచీలకు అండగా నిలుస్తున్నాయి. త్వరలో అమెరికాలోవడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ స్పష్టత నిచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. అలాగే ద్రవ్యోల్బణం సైతం దిగొచ్చే సూచనలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలైన బిఎస్ఇ, ఎన్ఎస్ఇ శనివారం ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించనున్నాయి. ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ జరగనుంది. ప్రైమరీ సైట్‌లో ఏదైనా అవరోధం లేదా వైఫల్యం ఎదురైనప్పుడు సన్నద్ధతను తెలుసుకోవడానికిగానూ ఈ సెషన్ నిర్వహించనున్నట్లు రెండు స్టాక్ ఎక్స్ఛేంజీలు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నాయి. ఉదయం 9.15 గంటలనుంచి 10గంటల వరకు ప్రైమరీ సైట్‌లో, 11.30 గంటల నుంచి 12.30 గంటల మధ్య డిజాస్టర్ రికవరీ సైట్‌లో ఇంట్రాడే ట్రేడింగ్ నిర్వహించనున్నారు. స్పెషల్ సెషన్‌లో అన్ని సెక్యూరిటీ, డెరివేటివ్ ప్రొడక్ట్‌లు అందుబాటులో ఉంటాయని ఎక్స్ఛేంజీలు తెలిపాయి.



## 10 భారత్ కంపెనీలకు గూగుల్ వార్నింగ్

**న్యూఢిల్లీ, మార్చి 1:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్, భారత్‌లోని యాప్ డెవలపర్ల మధ్య కొంతకాలంగా ప్లే స్టోర్ ఛార్జీల వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే గూగుల్ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. కొన్ని కంపెనీలు సర్వీసు ఛార్జీలు చెల్లించకుండా తమ బిల్లింగ్ నిబంధనలను పదే పదే ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. అలాంటి వాటిపై విధానపరమైన చర్యలు తీసుకుంటాయని, అవసరమైతే తమ ప్లేస్టోర్ నుంచి వాటిని తొలగిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు తమ బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. 'భారత్‌లో 2 లక్షలకుపైగా డెవలపర్లు మా 'గూగుల్ ప్లే'ను వినియోగిస్తున్నారు. వీరంతా మా పాలసీలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. 10 కంపెనీలు మాత్రం కొంతకాలంగా గూగుల్ ప్లేలో మేం అందిస్తున్న సర్వీసులకు ఛార్జీలు చెల్లించడం లేదు. ఇందులో ప్రముఖ స్టార్టప్‌లు కూడా ఉన్నాయి. కోర్టు నుంచి మధ్యంతర రక్షణ పొందుతూ ఈ కంపెనీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి' అని గూగుల్ ఆరోపించింది. 'స్థానిక చట్టాలను మేం గౌరవిస్తాం. గూగుల్ ప్లేలో మేం అందించే సేవలకు ఛార్జీలు వసూలు చేయడం మా హక్కు. దాన్ని ఇన్నేళ్లలో ఏ కోర్టూ, రెగ్యులేటర్ తిరస్కరించలేదు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఇందులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఈ 10 కంపెనీలు మాత్రం సర్వీసు ఛార్జీలను చెల్లించడం లేదు. మిగతా ప్లే స్టోర్లకు మాత్రం యథావిధిగా ఛార్జీలు కడుతున్నాయి. మా పాలసీ నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై చర్యలు తీసుకుంటాం. అవసరమైతే వాటి యాప్‌లను స్టోర్ నుంచి తొలగిస్తాం' అని గూగుల్ హెచ్చరించింది. దేశంలో గూగుల్‌కు పోటీగా 'ఇండస్ యాప్‌స్టోర్'ను ఇటీవల ప్రారంభించిన విషయం విదితమే. వాల్‌మార్ట్‌కు చెందిన డిజిటల్ పేమెంట్ సంస్థ ఫోన్‌పే దీన్ని రూపొందించింది.




## ఖనిజవనరుల రెండోవిడత వేలంతో రూ.30లక్షల కోట్ల రాబడి

**న్యూఢిల్లీ, మార్చి 1:** ప్రభుత్వం రెండో విడత ఖనిజవనరుల వేలం ప్రకటించింది. ఈసారి వేలం ద్వారా 30 లక్షలకోట్లు రాగలవని మంత్రి ప్రహ్లాద్ జోషీ పేర్కొంటున్నారు. మొత్తం 18 బ్లాకులు ఈ వేలంలోకి వస్తున్నాయి. వాటిలో గ్రాఫైట్, టంగ్‌స్టెన్, కోబాల్ట్, నికెల్ వంటి ఇతర విలువైన ఖనిజాల గనులు కూడా ఉన్నాయి. మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో ఈ గనులు విస్తరించి ఉన్నాయి. గనులు, ఖణిజవనరుల అభివృద్ధి క్రమబద్ధీకరణ చట్టం 1957కి ప్రభుత్వం సవరణలు ఆమోదించింది. దీనివల్ల మొత్తం 12 కీలకమైన ఖణిజ వనరులు కూడా ఈసారి వేలంలోకి వస్తున్నాయి. కాడ్మియం, కోబాల్ట్, గాల్లియం, బెరిల్లియమ్, టైటానియమ్, టంగ్‌స్టేన్, వనడియం వంటి మొత్తం 24 కీలక ఖనిజ వనరుల గనులు వేలం పరిధిలోకి వచ్చి చేరాయి. ఇపుడు వీటి వేలం ద్వారా ప్రభుత్వానికి 30లక్షల కోట్లు నిధులు రాగలవని కూడా కేంద్రం భావిస్తోంది. వీటికి 2022, 2023 సంవత్సరాల్లోనే ధరలను నిర్ణయించారు. ఈ గనులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడురాష్ట్రాల్లో ఉన్నాయి.



# వాణిజ్యం

## వన్ 97తో పేటిఎం ఒప్పందం రద్దు

**న్యూఢిల్లీ, మార్చి 1:** సమస్యాత్మకమైన ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ మాతృ సంస్థ అయిన వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ అధికారిక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ తన అనుబంధ సంస్థ అయిన పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ (పిపిబిఎల్)తో వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను నిలిపివేసింది. వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ బోర్డు మార్చి 1న ఒప్పందాల రద్దును ఆమోదించింది. పేటిఎం ఇతర బ్యాంకులతో కొత్త భాగస్వామ్యలను ఏర్పరచుకుంటుందని బోర్డు పేర్కొంది. స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో ఈ విషయాన్ని పేర్కొంది. 'మార్చి 1, 2024న కంపెనీ డైరెక్టర్ల బోర్డు, సర్క్యులేషన్ ద్వారా, దాని అనుబంధ సంస్థ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌తో వివిధ ఇంటర్- కంపెనీ ఒప్పందాలను నిలిపివేయడాన్ని ఆమోదించింది' అని వన్ 97కమ్యూనికేషన్ వివరించింది. డిపెండెన్సీలను తగ్గించడానికి పేటిఎం, పిపిబిఎల్ వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను ముగించాలని నిర్ణయించుకున్నాయి. పేటిఎం యాప్, పేటిఎం క్యూఆర్, పేటిఎం సౌండ్‌బాక్స్, పేటిఎం కార్డ్ మెషీన్‌లతో సహా వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్, దాని సేవలు నిరంతరాయంగా పని చేస్తూనే ఉంటాయని పేటిఎం స్పష్టం చేసింది. పేటిఎం తన కస్టమర్ల కోసం మార్కెట్ లీడింగ్ ఇన్నోవేషన్, టెక్నాలజీ-ఎనేబుల్డ్ సొల్యూషన్స్, అత్యున్నత ప్రమాణాలను నిలబెట్టడానికి కట్టుబడి ఉందని పేర్కొంది. అంతకుముందు ఫిబ్రవరి 26న వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ తన అసోసియేట్ బ్యాంకు, పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్, దాని డైరెక్టర్ల బోర్డును పునర్నిర్మించినట్లు ప్రకటించింది. కొత్త నియామకాల్లో మాజీ సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసన్ శ్రీధర్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేవేంద్రనాథ్ సారంగి, బ్యాంకు ఆఫ్ బరోడా మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశోక్ కుమార్ గార్గ్, రిటైర్డ్ ఉన్నారు. శుక్రవారం పేటిఎం స్టాక్ 4 శాతం పెరిగింది.





## ఐదురెట్లు బిడ్లు దాఖలైన ముక్కా ఐపిఒ!

**ముంబై, మార్చి1:** ముక్కా ప్రొటీన్స్ ఐపిఒ ఐదురెట్లు కొనుగోళ్లు నమోదుచేసింది. ముందురోజు ప్రారంభించిన ఈ షేర్లు మొత్తం 2.47 రెట్లు అధికంగా ఒక్కరోజులోనే అమ్ముడుపోయాయి. మంగలూరు కేంద్రంగా ఉన్న ముక్కా ప్రొటీన్స్ ఒక్కొక్క షేరు 26 నుంచి 28 వరకూ షేర్లధరలను నమోదుచేసింది. కనీసం 535 షేర్లు ఆ తర్వాత గుణికాల్లో కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఐపిఒ ద్వారా 224 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా ఎనిమిదికోట్ల ఈక్విటీషేర్లను కూడా విడుదల చేసింది. మార్కెట్ల నుంచి లభిస్తున్న గణాంకాలను అనుసరించి ఇన్వెస్టర్లు 28,89,95,765 షేర్లకు బిడ్లు దాఖలుచేసారు. అంటే 5.16 రెట్లు అధికంగా కోట్‌చేసారు. వాస్తవానికి ఐపిఒకు 5,60,00,435 ఈక్విటీ వాటాలను మాత్రమే స్థిరీకరించింది. మూడురోజుల బిడ్డింగ్ ప్రకారంచూస్తే సోమవారం అంటే మార్చి 4వ తేదీతో ఈ బిడ్డింగ్ ముగుస్తుంది. ఈ నిధులతో కంపెనీ విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తుంది. కంపెనీకి దేశవ్యాప్తంగా 25 నుంచి 30శాతం మార్కెట్ వాటా ఉంది. అంతేకాకుండా కోస్తాలో మూడొంతుల భూములున్నాయి. కంపెనీ మార్కెట్ విలువలు 840 కోట్లుగా ఉన్నట్లు తేలింది. అందువల్ల ఐపిఒలో షేర్లు కొనుగోలు చేసుకోవచ్చని రేటింగ్ సంస్థలు అంచనా వేసాయి. ముక్కా ప్రొటీన్స్ 67.2 కోట్ల నిధులు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సేకరించింది. 2.39 కోట్ల వాటాలను 28 రూపాయలు చొప్పున కేటాయించింది. సంస్థాగతం కాని ఇన్వెస్టర్లు 15శాతం బిడ్లు దాఖలు చేస్తే మిగిలిన 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించింది.




## ఐపిఒకు గోపాల్ స్నాక్స్..

**ముంబై, మార్చి 1:** గోపాల్ స్నాక్స్ లిమిటెడ్ ఐపిఒ మార్చి 6నుంచి 11 మధ్య జరగనుంది. షేరు ధరల శ్రేణిని రూ.381-401గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.650 కోట్లు సమీకరించనున్నారు. ఈ పబ్లిక్ ఇష్యూలో ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ప్రాతిపదికన జరగనుంది. దీంతో ఈ ఐపిఒలో సమకూరిన నిధులు కంపెనీకి చెందబోవు. 1999లో రాజ్‌కోట్ కేంద్రంగా గోపాల్ స్నాక్స్‌ను స్థాపించారు. భారత్ సహా అంతర్జాతీయంగా నమ్‌కీన్, వెస్టర్న్ స్నాక్స్ వంటి ఉత్పత్తులను తయారుచేస్తోంది. 2023 సెప్టెంబర్ నాటికి 10 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడు డిపోలు, 617పంపిణీ కేంద్రాలున్నాయి. గుజరాత్‌లోని రాజ్‌కోట్, మోడాసాలో, మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తయారీ కేంద్రాలున్నాయి. అను బంధంగా మరో మూడు కేంద్రాలు పని చేస్తున్నాయి. 2021 ఆర్థికసంవత్సరంలో రూ.1,128.86కోట్లుగా ఉన్న కంపెనీ కార్యకలాపాల ఆదాయం 2023 నాటికి రూ.1,394.65 కోట్లకు చేరింది. లాభం రూ.21.12 కోట్ల నుంచి రూ.112.37 కోట్లకు పెరిగింది. ఐపిఒలో అందుబాటులో ఉన్న మొత్తం షేర్లలో దాదాపు సగం అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు. కనీసం రూ.14,837 తో 37 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా యాక్సిస్ కేపిటల్, జెంఎ ఫైనాన్షియల్ వ్యవహరిస్తున్నాయి. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో షేర్లు లిస్ట్ కానున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.